నమస్తే తెలంగాణ
సూర్యాపేట

వాతావరణం
గరిష్ఠం 28°
కనిష్ఠం 14°

శుక్రవారం 5, జనవరి 2018 ntnews.com ntsuryapet.com పేజీలు 16

- అంగన్‌వాడీల్లో బయోమెట్రిక్
- వేలిముద్ర పడితేనే లబ్ధిదారులకు సరుకులు, పౌష్టికాహారం
- ఇక అంగన్‌వాడీ కేంద్రాలకు జియోట్యాగింగ్
- ఈ నెల నుంచి అమలుకు సన్నాహాలు



ఇక ప్రతీ
లెక్క పక్కాగా..

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్రమాలకు తావులేకుండా ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నది. ఇందులో భాగంగా ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో బయోమెట్రిక్ ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నది. లబ్ధిదారులకే సరుకులు అందేలా రోజూ హాజరయ్యే వారి వేలిముద్రలు తీసుకోనుంది. ఇక కేంద్రాల్లో ఎన్ని సరుకులున్నాయో ఉన్నతాధికారుల వరకూ తెలుసుకునే వీలుంటుంది. అంతేకాకుండా అంగన్‌వాడీ కేంద్రాలను జియోట్యాగింగ్ చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నది. దీనిద్వారా పట్టణాల్లో తనిఖీలకు వచ్చే అధికారులకు కేంద్రాలను సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుంది. బయోమెట్రిక్, జియోట్యాగింగ్ విధానాలను ఈ నెలలో అమలుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది.

– హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ

14లో..



మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి
ప్రభుత్వం చేయూత

- జీవనోపాధికి వృత్తి నైపుణ్య శిక్షణ
- కలెక్టర్ సురేంద్రమోహన్

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తున్నదని, వాటిని వినియోగించుకోవాలని కలెక్టర్ సురేంద్రమోహన్ అన్నారు. గురువారం టేకుమట్ల ఊర చెరువు, పిల్లలమర్రి శివ సముద్రం చెరువులను ఆయన సందర్శించి మత్స్యకారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మత్స్యకారుల పనిముట్ల కోసం రూ.4కోట్ల 55లక్షలు ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మత్స్యకార సొసైటీ సభ్యులకు గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్రం, కోదాడ మండలం వాయిల సింగారం, పాలేరులో ప్రత్యేక శిక్షణనిస్తున్నట్లు చెప్పారు.

– సూర్యాపేటరూరల్

16లో..



పిల్లలమర్రిలో మత్స్యకారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సురేంద్రమోహన్



నేరేడుచర్లలో సాగర్ ఎడమ కాల్వను పరిశీలిస్తున్న అధికారులు

నీటి లెక్కల కోసం..

- సాగర్ ఎడమ కాల్వను పరిశీలించిన కృష్ణాబోర్డు కమిటీ సభ్యులు

నాగార్జున సాగర్ ఎడమ ప్రధాన కాల్వకు విడుదలవుతున్న నీటి శాతం లెక్కింపు కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఏర్పాటు చేసిన కృష్ణా యాజమాన్య బోర్డు ఉపకమిటీ సభ్యులు గురువారం నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి 1,2లతోపాటు, జాన్‌పహాడ్ మేజర్ తూములను పరిశీలించారు. కాల్వకు విడుదలవుతున్న నీటి శాతాన్ని ఎకోస్టిక్ డాప్లర్ కరెంట్ ప్రొపెల్లర్ పరికరం ద్వారా పరిశీలించారు.

– నేరేడుచర్ల 3లో...

స్కూళ్లు, హాస్టళ్లకు..
నేరుగా సన్నబియ్యం

14లో..

- గోదాముల నుంచి పంపనున్న అధికారులు
- అక్రమాలకు అడ్డుకట్ట.. మెరుగుపడనున్న భోజనం
- ఇప్పటికే జిల్లాలో అమలు

ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లకు సన్నబియ్యం పంపిణీలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి.. రేషన్ దుకాణాల నుంచి వెళ్లిన బియ్యం మార్పిడికి గురవుతోంది. దీన్ని అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇక గోదాముల నుంచే సన్నబియ్యం పాఠశాలలు, హాస్టళ్లకు చేరే విధంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక వాహనాల ద్వారా వాటిని తరలిస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో ఈ విధానం అమలవుతున్నది. దీంతో నాణ్యమైన భోజనం అందుతుండడంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– కోదాడ, నమస్తేతెలంగాణ



ఉత్తీర్ణత పెంపే లక్ష్యం

- పదిలో ఉత్తమ ఫలితాలకు ప్రత్యేక కార్యాచరణ
- ఇప్పటికే పూర్తయిన సిలబస్..సబ్జెక్టుల వారీగా కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు
- జిల్లా విద్యాధికారి వెంకటనర్సమ్మ

16లో...



సాగర్ ఎడమకాల్వకు 7 వరకు నీటి విడుదల పొడిగింపు 16లో...

- కొన్ని మేజర్ల చివరి భూములకు నీరందకపోవడంతోనే : ప్రాజెక్టు సీఈ సునీల్ ఆదేశాలు

ట్రాక్టర్ పైనుంచి పడి వ్యక్తి మృతి

నల్లగొండక్రైం : భూమి దున్నుతుండగా ట్రాక్టర్‌పై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన దోమలపల్లి పరిధిలోని పారేపల్లిగూడెంలో గురువారం చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సిరిపంగ మల్లయ్య(45) పొలం దున్నుతుండగా ఒకేసారి ముందుచక్రాలు పైకి లేచి ట్రాక్టర్ డ్రైవర్ మల్లయ్యపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి ముత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ రాములు తెలిపారు.

విద్యుదాఘాతంతో యువకుడు..

నల్లగొండక్రైం : విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన అనంతారం పరిధిలోని దుబ్బాకగూడెంలో గురువారం జరిగింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుబ్బాకగూడెనికి చెందిన దుబ్బాక సంతోష్(20) పొలం వద్ద మోటార్ పోయకపోవడంతో కాల్వలోకి దిగి చూస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర దవాఖానకు తరలించినట్లు రూరల్ ఎస్ఐ రాములు తెలిపారు.

చౌటపల్లిలో...


నరేష్ మృతదేహం

మఠంపల్లి : విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని చౌటపల్లిలో గురువారం చోటు చేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌటపల్లికి చెందిన పుట్టపాక నరేష్(27) తన వ్యవసాయ పొలంలో మోటార్‌కు విద్యుత్ సప్లై కావడం లేదని గురువారం సాయంత్రం చెక్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు.

మతిస్థిమితం లేని వ్యక్తి..


యాచకుడి మృతదేహం

అనంతగిరి(కోదాడరూరల్) : మతిస్థిమితం లేని వ్యక్తి మృతి చెందిన సంఘటన కోదాడ మండల పరిధిలోని తొగర్రాయిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మతిస్థిమితంలేని వ్యక్తి గత రెండు నెలల క్రితం గ్రామానికి చేరుకొని భిక్షాటన చేస్తు బస్టాండ్ పరిసరాల్లో నిద్రించేవాడు. గురువారం రాత్రి ఎంతసేపటికి కదలకపోయేసరికి మృతి చెందినట్లు భావించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారాన్ని చేరవేశారు. గురువారం మృతదేహనికి పోస్టుమార్టం నిర్వహించి ప్రభుత్వ దవఖానాలోని ఉంచారు. మృతుడు 5.6 అడుగుల ఎత్తు, తెలుపుచొక్కా, నలుపురంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, అచూకి తెలిసిన వారు మృతదేహన్ని తీసుకొని వెళ్లాలని పోలీసులు తెలిపారు.

సాగర్‌కాల్వలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం


రామలింగయ్య మృతదేహం

గరిడేపల్లి : సాగర్ ఎడమకాల్వలో మంగళవారం గల్లంతైన పొనుగోడు గ్రామానికి చెందిన యల్లావుల రామలింగయ్య మృతదేహం గురువారం గ్రామ సమీపంలో లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రామలింగయ్య అదే గ్రామానికి చెందిన ఇద్దరితో కలిసి మంగళవారం కాల్వకు అవతలి వైపున ఉన్న పొలంలోకి వెళ్తుండగా ప్రమాదశాత్తు గల్లంతయ్యాడు. అతని కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా గ్రామ సమీపంలోని రిజర్వాయర్‌లో మృతదేహం లభ్యమైంది. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ప్రభుత్వ దవఖానకి తరలించినట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతి చెందిన రామలింగయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు, బంధువులు గరిడేపల్లిలోని మిర్యాలగూడ, కోదాడ రహదారిపై కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపజేశారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం

• 12 మందికి గాయాలు

నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో గురువారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందగా, 12 మందికి గాయాలయ్యాయి.

మునగాల : గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందాడు. ఈ దుర్ఘటన గురువారం మండల కేంద్రంలోని శ్రీ చందన పార్ బాయిల్డ్ రైస్ మిల్లు సమీపంలో జాతీయ రహదారిపై జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చివ్వెంల మండలకేంద్రానికి చెందిన మేరిగ సందీప్(19) మునగాల నుంచి సూర్యాపేట వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

గుర్తుతెలియని కారు ఢీకొని వృద్ధుడు...

కేతేపల్లి : గుర్తుతెలియని కారు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగింది. ఎస్ఐ కె.రజనీకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన జటంగి చౌడయ్య(70) బుధవారం రాత్రి స్థానిక ఎస్సీ కాలనీ వద్ద రోడ్డును దాటుతున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని కారు చౌడయ్యను ఢీకొట్టింది. ఈ ఘటనలో చౌడయ్యకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా దవాఖానకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


మునగాల : సందీప్ మృతదేహం

అదుపుతప్పిన లారీ.. డ్రైవర్‌కు తీవ్రగాయాలు

హాలియా, నమస్తే తెలంగాణ : ఇనుపకమ్మీల లోడ్‌తో వెళ్తున్న లారీ ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి అదుపుతప్పడంతో లారీ డ్రైవర్‌కు తీవ్రగాలయ్యాయి. పెద్దవూర మండల కేంద్రంలో గురువారం ఈ సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా మాడ్గులకు చెందిన అన్నెపాక రవికుమార్ లారీలో ఇనుపకమ్మీల లోడ్‌తో హైదరాబాద్ నుంచి నాగార్జునసాగర్ వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో పెద్దవూర కూడలిలో లారీకి ఆకస్మాతుగా ఆటో అడ్డు రావడంతో దానిని తప్పించబోయి లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయగా అదుపు తప్పి రోడ్డు వెంట నిలిపి ఉన్న ఆటో, రెండు ద్విచక్ర వాహనాన్ని, జ్యూస్ బండిని ఢీకొట్టింది. ఈ క్రమంలో లారీలో ఉన్న ఇనుపకమ్మీలు డ్రైవర్ క్యాబిన్ నుంచి బయటకు వచ్చాయి. దీంతో లారీ డ్రైవర్ రవికుమార్ కమ్మీల మధ్య ఇరుక్కొని కాలు విరిగి తీవ్రంగాగాయపడ్డాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని డ్రైవర్‌ను ప్రాణాలతో బయటకు తీశారు. అనంతరం చికిత్స నిమిత్తం నాగార్జునసాగర్ కమలానెహ్రు దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


హాలియా : లారీ క్యాబిన్ నుంచి డ్రైవర్‌ను బయటకు తీస్తున్న స్థానికులు

రెండు ఇన్నోవాలు ఢీ.. 10 మందికి గాయాలు

నకిరేకల్ : ఆగి ఉన్న ఇన్నోవా కారును మరో ఇన్నోవా కారు ఢీకొట్టడంతో 10 మందికి గాయాలైన సంఘటన నకిరేకల్ శివారులో గురువారం జరిగింది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇన్నోవా కారులో ప్రయాణికులు హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్నారు. పట్టణ శివారులోని నగేష్ హోటల్ ఎదురుగా ఉన్న టీ స్టాల్‌లో టీ తాగేందుకు డ్రైవర్ కారును పక్కకు ఆపి వెళ్లాడు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న మరో ఇన్నోవా కారు ఆగి ఉన్న కారును వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో ముందు ఇన్నోవాలో ఉన్న సికింద్రాబాద్‌కు చెందిన గట్టుపల్లి మహేష్, భార్య కిరణ్మయి, నందిగామకు చెందిన సుంకరి మధు, వనస్థలిపురానికి చెందిన ఉషారాణి, సాయి సహస్ర, మహేష్, ఢీకొట్టిన ఇన్నోవాలో ఉన్న పులిపోగు రాంబాబు, కళమ్మ, శ్యాంసన్, నగేష్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ దవాఖానకు తరలించి అక్కడి నుంచి నార్కట్‌పల్లి కామినేని దవాఖానకి తరలించారు.

ఆటో, టీవీఎస్ ఢీ.. వృద్ధుడికి గాయాలు

కొండమల్లేపల్లి : టీవీఎస్ ద్విచక్రవాహనాన్ని ఆటో ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాంపల్లి మండలం ముష్టిపల్లికి చెందిన జినుకుల ఇద్దయ్య టీవీఎస్ వాహనంపై గుమ్మడవెళ్లి వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో టీవీఎస్‌ను వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దయ్య తలకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్‌రెడ్డి తెలిపారు.

భర్త ఇంటి ఎదుట భార్య నిరసన

కొండమల్లేపల్లి : తనను పట్టించుకోవడం లేదంటూ భర్త ఇంటి ఎదుట భార్య నిరసనకు దిగింది. ఈ ఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. బాధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన షమీనా తన తల్లిదండ్రులు పట్టించుకోకపోవడంతో ఖరిముల్లా అనే వ్యక్తితో సహ జీవనం చేస్తూ 8 సంవత్సరాల క్రితం మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో తన ఇద్దరు పిల్లలతో పాటు ఓ పాపను దత్తత తీసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఖరిముల్లాకు ఆరోగ్యం బాగాలేక పోవడంతో వైద్యం చేయడానికి తన ఇంటికి వచ్చిన ఆర్ఎంపీ వైద్యుడు షుకూర్‌తో పరిచయం ఏర్పడింది. సుకుర్ తన మొదటి భార్య ఇంటి వద్ద లేని సమయంలో షుకూర్ తమ దగ్గరి బంధువులు, మిత్రుల సహకారంతో గత సంవత్సరం ముస్లిం సాంప్రదాయ పద్ధతుల్లో షమీనాను వివాహం చేసుకున్నాడు. దీంతో విషయం తెలుసుకున్న ఖరిముల్లా కొండమల్లేపల్లి నుంచి వెళ్లి పోవడంతో తన ముగ్గురు పిల్లలతో వేరే కాపురం పెట్టి జీవనం సాగిస్తుంది. కాగా కొద్దికాలం కలిసి మెలిసి ఉన్న వీరి మధ్య గోడవలు చోటు చేసుకోవడంతో సుకూర్ తన రెండవ భార్య షమీనాను పట్టించుకోలేదు. దీంతో ఆమె పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో గురువారం సంఘ బంధం సభ్యుల సహకారంతో న్యాయం చేయాలంటూ తన పిల్లలతో కలిసి భర్త షుకూర్ ఇంటి ఎదుట నిరసనకు దిగింది. కాగా ఈ విషయమై ఎస్ఐ శంకర్‌రెడ్డిని వివరణ కోరగా తమకు ఎలాంటి సమాచారం అందలేదని తెలిపారు.



షుకూర్ ఇంటి ఎదుట నిరసనకు దిగిన షమీనా

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

మాడ్గులపల్లి : ఆర్థిక ఇబ్బందులతో పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం మండలంలోని గడ్డలదోరిగూడెంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గులపల్లి ఆవాసం గడ్డలదోరిగూడేనికి చెందిన కోడూరు గురువయ్య(64) కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో గురువారం తన వ్యవసాయ భూమి వద్ద పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు 108లో నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి కుమారుడు చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్ఐ సురేష్‌గౌడ్ తెలిపారు.

పాస్‌పోర్టు లేని మయన్మార్ దేశస్తుడికి జైలు

నల్లగొండక్రైం : పాస్‌పోర్టు లేకుండా భారత దేశానికి వచ్చిన మయన్మార్ దేశస్తుడికి రెండు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ జుడీషియల్ ఫస్టుక్లాస్ మెజిస్ట్రేట్ రోజారమణి గురువారం తీర్పునిచ్చారు. మయన్మార్ దేశానికి చెందిన సైపుల్లా 8 నెలల క్రితం నల్లగొండ రైల్వేస్టేషన్‌లో రైలు దిగగా విశ్వసనీయ సమాచారం మేరకు టూటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పాస్‌పోర్టు లేకుండా భారతదేశానికి వచ్చినందుకు గాను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగాంజనేయులు వాదించగా మెజిస్ట్రేట్ రోజా రమణి అతనికి 2 సంవత్సరాల జైలు శిక్ష, రూ.500 జరిమానా విధించారు.

కంపౌండర్‌పై దాడి ఘటనలో వ్యక్తిపై కేసు

దేవరకొండ, నమస్తేతెలంగాణ : ఓ ప్రైవేటు దవాఖానలో పనిచేస్తున్న కంపౌండర్‌పై దాడి చేసిన ఘటనలో ఒకరిపై గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. దేవరకొండ పట్టణంలోని బొడ్రాయి బజార్‌కు చెందిన నాగరాజు పట్టణంలోని జ్యోతి పిల్లల దవాఖానకు గురువారం మద్యం సేవించి వచ్చి కంపౌండర్ పాలెం రమేష్‌పై దాడి చేసి గాయపర్చాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామకృష్ణ తెలిపారు.

ఎడమకాల్వలో నీటిని లెక్కించిన కృష్ణాబోర్డు బృందం

నేరేడుచర్ల : నాగగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాల్వకు విడుదలవుతున్న నీటి శాతం లెక్కింపు కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఏర్పాటు చేసిన కృష్ణా యాజమాన్య బోర్డు ఉపకమిటీ సభ్యులు గురువారం మండలంలోని చిల్లేపల్లి 1,2లతో పాటు, జాన్‌పహాడ్ మేజర్ తూములను పరిశీలించారు. కాల్వకు విడుదలవుతున్న నీటి శాతాన్ని ఎకోస్టిక్ డాప్లర్ కరెంట్ ప్రొపెల్లర్ అనే పరికరం ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాల్వలో నీటి హెచ్చుతగ్గులు, ఏయే ప్రాంతాల్లో ఎంత మేర నీరు విడుదలవుతుందన్న విషయాలపై నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ప్రారంభం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీరు సరఫరా చేసే తెలంగాణ రాష్ట్ర పరిధి వరకు సుమారు 180 కిలోమీటర్ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయనున్నట్లు తెలిపారు. ప్రతి 20 నుంచి 30కిలోమీటర్ల పరిధిలో నీటి లెక్కింపు చేపడుతున్నట్లు తెలిపారు. నీటి లెక్కింపు పూర్తిస్థాయిలో పూర్తైన తరువాత తెలంగాణ రాష్ట్రం గుండా అందించే నీటి సరఫరాలో ఎంతనష్టం వాటిల్లుతుంది అనే విషయంపై ఇరు ప్రభుత్వాలకు నివేదికను అందిస్తామన్నారు. ఈ పరిశీలనలో కృష్ణానది యాజమాన్య కమిటీ సభ్యులు ఆనంద్‌కుమార్, రమేష్‌బాబు, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. వెంకటేశ్వర్లు, హెచ్.వీ రాంప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సభ్యులు శ్రీనివాస్, పరమేశ్, ఎడమ కాల్వ మానటరింగ్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ కేవీవీ నాగేశ్వర్‌రావు, ఏఈఈ రఘు, ఎన్‌ఎస్పీ జేఈ భిక్షం, వర్క్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య, రాము ఉన్నారు.



నేరేడుచర్ల మండలంలోని సాగర్ ఎడమ కాల్వవద్ద నీటి లెక్కింపు చేపడుతున్న కృష్ణాబోర్డు కమిటీ సభ్యులు



రికార్డులు పరిశీలిస్తున్న 3ఆర్స్ బృందం

గుంజలూరు పాఠశాలను పరిశీలించిన 3ఆర్స్ బృందం

చివ్వెంల : మండల పరిధిలోని గుంజలూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను రాష్ట్రస్థాయి 3ఆర్స్ బృందం సభ్యులు గురువారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులు తెలుగులో ఇంగ్లిష్ రాయడం చదవడం, గణితంలో చతుర్విద ప్రక్రియలు, కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారాలపై కనీస సామర్థ్యాలు ప్రతి విద్యార్థికి అవగాహన కల్పించేలా 45రోజుల కార్యక్రమంలో భాగంగా రికార్డులను పరిశీలించారు. పాఠశాల వాతావరణం మొక్కలు పెంచడం, మధ్యాహ్న భోజనం విషయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర పరిశీలకులు శేషు, శివకుమారి, దేవరాజు, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎకో టూరిజంగా సాగర్‌ను అభివృద్ధి చేస్తాం

- సీసీఎఫ్ వినోద్‌కుమార్

నాగార్జునసాగర్ : నాగార్జునకొండనే కాకుండా నాగార్జునసాగర్ అటవీ ప్రాంతాన్ని ఎకో టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని (చీఫ్ కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్టు) సీసీఎఫ్ వినోద్‌కుమార్ అన్నారు. గురువారం నాగార్జునసాగర్‌ను ఆయన సందర్శించి అటవీశాఖ లాంచీలో అమ్రాబాద్ పులుల అభయారణ్య ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 22నుంచి 28వరకు ఆరో ఆలిండియా పులుల గణనలో భాగంగా అన్నీ బీట్లలో 5కిలోమీటర్ల పరిధిలో 3 వరుసలు ఏర్పాటు చేసి నిత్యం ఉదయం 6గంటల నుంచి రాత్రి 8గంటల వరకు పులుల లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు. నాగార్జునసాగర్ పరిధిలో జింకలు ఇతర వన్యప్రాణులు సంచరిస్తున్నందున పర్యాటకంగా అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఆయన వెంట డీఎఫ్ఓ శాంతరాం, ఎఫ్‌డీఓ గోపిరవి, ఫారెస్టు రెంజర్ భవాణీశంకర్, సెక్షన్‌ఆఫీసర్ మంగ్తా ఉన్నారు.



సాగర్‌లో పర్యటిస్తున్న సీసీఎఫ్ వినోద్‌కుమార్

గడ్డిపల్లిలో వానరం మృతి

- ఘనంగా అంత్యక్రియలు
- మృతదేహాన్ని హత్తుకుని వదలని పిల్ల వానరం
- రెండు గంటల పాటు కంటతడి పెట్టించిన వైనం

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లిలో గల అయ్యప్ప ఆలయ ఆవరణలో ఓ వానరం గురువారం ఉదయం ప్రమాదవశాత్తు మృతి చెందింది. అయితే దాని మృతదేహాన్ని దాని పిల్ల వానరం సుమారు రెండు గంటల పాటు హత్తుకుని వదలక పోవడంతో దాన్ని తీసేందుకు గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడాల్సి వచ్చింది. మూగజీవుల్లో కూడా తల్లిపై ఇంత ప్రేమ ఉంటుందా అని పలువురు కంటతడి పెట్టారు. చివరికి పిల్ల వానరాన్ని ఒక గంప కింద కమ్మి మృతి చెందిన తల్లి వానరానికి మేళతాళాల మధ్య ఘనంగా ఊరేగింపు నిర్వహించిన అనంతరం అంత్యక్రియలు పూర్తిచేశారు.



మృతి చెందిన తల్లి వానరానికి హత్తుకుని ఉన్న పిల్ల వానరం



అర్వపల్లి ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో విచారణ చేస్తున్న రీజినల్ కోఆర్డినేటర్ సక్రునాయక్

అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం

- మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందించాలి
- ఎస్సీ గురుకుల పాఠశాలల రీజినల్ కోఆర్డినేటర్ సక్రునాయక్

అర్వపల్లి : గురుకుల పాఠశాల నిర్వహణలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్సీ గురుకుల పాఠశాలల ఉమ్మడి నల్లగొండ రీజినల్ కోఆర్డినేటర్ సక్రునాయక్ హెచ్చరించారు. మండలకేంద్రంలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై వచ్చిన ఫిర్యాదులపై ఆయన గురువారం పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలో జరిగిన అక్రమాలపై విచారణ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందిని ఒక్కొక్కరిని విచారించారు. విచారణ అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాఠశాల విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులతో ఎలాంటి పనులు చేయించరాదని హెచ్చరించారు. విద్యార్థులతో వంట పనులు చేయించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విచారణలో అర్వపల్లి ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ శమంతకమణి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అంధుల పాలిట అక్షర ప్రదాత బ్రెయిలీ

- కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ శ్రీనివాస్‌రావు

నల్లగొండ విద్యావిభాగం : అంధుల కోసం లిపిని రూపొందించిన లూయిస్ బ్రెయిలీ వారి పాలిట అక్షర ప్రదాతగా నిలిచాడని జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ శ్రీనివాస్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని అంధుల పాఠశాలలో గురువారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన కలెక్టర్, బ్రెయిలీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంధుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ చేయుతనందించాలన్నారు. పోలీసు శాఖ తరుపున నెలకు రూ. 15వేలు అంధుల పాఠశాలకు అందజేస్తున్నామన్నారు. అనంతరం అంధుల పాఠశాల నిర్వహణ కోసం సహాయం చేసిన పలువురు దాతలను శాలువ, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దాతలు దోసపాటి శ్రీనివాస్, రాందస్ వెంకటాచారి, లింగారెడ్డి, డ్వాబ్ సంస్థ ప్రధాన కార్యదర్శి పి.చొక్కారావు, ఏఓ చంద్రశేఖర్, సంగీత మొబైల్స్ ఉద్యోగులు, పాఠశాల పూర్వ విద్యార్థులు నరేష్, సైదులు, వెంకన్న పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బ్రెయిలీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

సాగర్ బుద్ధవనాన్ని సందర్శించిన బౌద్ధులు, విదేశీయులు

నాగార్జునసాగర్ : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని గురువారం బెంగుళూర్ మహాబోధి సొసైటీ బౌద్ధులతో పాటు స్విట్జర్లాండ్‌కు చెందిన బౌద్ధులు సందర్శించారు. శ్రీపర్వతారామంలోని గోపురంపైన, మ్యూజియంలో ఉన్న శిల్పాలను, స్తూపపార్కు, ధ్యానవనం, బుద్ధచరితవనం, మహాస్తూప పార్కుతో పాటు పలు ప్రాంతాలను వారు పరిశీలించారు. బుద్ధవనంలో గల అంతర్జాతీయ బౌద్ధమత అధ్యయన కేంద్రాల వద్ద ఏర్పాటు చేయనున్న ఆధ్యాత్మిక కేంద్రం స్థలాన్ని పరిశీలించారు. అనంతరం లాంచీలో నాగార్జునకొండకు వెళ్లి మ్యూజియాన్ని పరిశీలించారు. సాగర్‌ను సందర్శించిన వారిలో మహాబోధి సొసైటీ సభ్యులు ఆనంద్ బంతే, బోధిపాల, బుద్ధిపాల, సత్యపాల, స్విట్జర్లాండ్‌కు చెందిన గేబీస్విజర్, రూడి నుల్లర్, మెక్ టిల్ట్ జెక్కర్, మోనికా తడ్డి, అలెక్స్ తదితరులు ఉన్నారు. వీరితోపాటు టూరిజం డిప్యూటీ మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్, ఏఈ ఆంజనేయులు, బుద్ధవనం సహాయక శిల్పి శ్యాం సుందర్, గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



సాగర్‌లోని బుద్ధవనంలో బౌద్ధులు, విదేశీయులు

విద్యార్థులను పరిశోధకులుగా తయారు చేయాలి : ఎంజీయూ రిజిస్ట్రార్

నల్లగొండ విద్యావిభాగం : విద్యార్థులను భావి పరిశోధకులుగా తయారు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంజీయూ రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఎన్జీ కాలేజీలో నల్లగొండ డీఆర్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రయోగ, అధ్యయనాల ప్రదర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డిగ్రీస్థాయిలో విద్యార్థుల్లో అధ్యయన ఆసక్తిని పెంపొందిస్తే భవిష్యత్‌లో మంచి ఫలితాలు వస్తాయన్నారు. జిజ్ఞాస కార్యక్రమానికి కళాశాల విద్యాశాఖ కమిషనర్ హాజరుకావడం అభినందనీయమన్నారు. పోటీల్లో జిల్లాలోని 5ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పాల్గొన్నాయి. మొత్తం 16సబ్జెక్టుల్లో పరిశోధన పోటీలు నిర్వహించగా 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 14అంశాలపై పోటీలు నిర్వహించారు. రాష్ట్రస్థాయికి ఎన్జీ కళాశాల ఎంపిక కాగా, రెండో విభాగంలో దేవరకొండ ఎంకేఆర్ కాలేజీ ఎంపికైంది. కళాశాల ప్రిన్సిపాల్ రావుల నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. రహత్‌ఖానమ్, రామయ్య, రవీందర్, అలివేలు మంగమ్మ, అర్వపల్లి రవి, రమేష్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఏడుకొండలు, జిజ్ఞాస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉపేందర్, బెల్లి యాదయ్య, అధ్యాపకులు ప్రదీప్‌రెడ్డి, భిక్షమయ్య, సాలయ్య, మల్లేశం, విజయలక్ష్మి, శ్రీహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధికి నిధుల మంజూరు హర్షణీయం


మాట్లాడుతున్న లలితాదేవి

మునగాల : మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం హర్షణీయమని గ్రంథాలయ అధికారి లలితాదేవి హర్షణీమన్నారు. గురువారం మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రంథాలయంలో కలెక్టర్ సురేంద్రమోహన్ సహకారంతో ప్రేరణ కోచింగ్ ద్వారా నిరుద్యోగులకు ఉచితంగా కోచింగ్ కలెక్టర్ సురేంద్రమోహన్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధికి రూ.3లక్షల 30వేలు మంజూరు చేసిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ నల్లపాటి నాగేశ్వర్‌రావు, రీడర్సు ఫోరం అధ్యక్షుడు గండు అంజయ్యగౌడ్, అటెండర్ శ్రీను పాల్గొన్నారు.

సీపీఐ క్యాలెండర్ ఆవిష్కరణ

చిలుకూరు మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయం దొడ్డా నర్సయ్య భవన్‌లో క్యాలెండరును జడ్పీటీసీ భట్టు శివాజీనాయక్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు దొడ్డా నారాయణరావు, సర్పంచ్ సుల్తాని వెంకటేవ్వర్లు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పుట్టపాక శ్రీనివాస్, కొండా కోటయ్య, బెజవాడ వెంకటేశ్వర్లు, తాళ్లూరి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, చేపూరి కొండలు తదితరులు పాల్గొన్నారు.


భారీ వాహనాలతో రహదారి ధ్వంసం

- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు


ప్రమాదకరంగా మారిన ఉలకవాగు

కోదాడ రూరల్ : భారీ వాహనాల రాకపోకలతో లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మిస్తున్న రహదారులు ధ్వంసమవుతున్నాయి. మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామశివారులోని జాతీయ రహదారి నుంచి అనంతగిరి మండలం కొత్తగూడెం వరకు గ్రామీణ రహదారుల మరమ్మతుల పథకంలో భాగంగా రూ.46.80లక్షలతో రెండు సంవత్సరాల క్రితం నిర్మించిన రహదారులు నేడు గ్రానేట్స్ క్వారీకి చెందిన భారీ వాహనాలు టన్నుల కొద్ది బరువున్న రాళ్లను తరలిస్తుండటంతో రహదారి ధ్వంసమవుతున్నాయి. కోదాడ పెద్దచెరువు అలుగు నీరు ప్రవహించు ఉలకవాగు ఈ రహదారిలోనే ఉంది. భారీ వాహనాల రాకపోకలతో వాగుకు ప్రమాదం పొంచి ఉంది. నల్లబండగూడెం రైతుల పంట పొలాలకు ట్రాక్టర్లు ప్రయాణించేందుకు సామర్థ్యంతో నిర్మించిన వాగుపై నుంచి టన్నుల బరువుతో భారీ వాహనాలు తీరడంతో వంతెన పగుళ్లబారి ప్రమాదకంగామారింది. ఈ రహదారి గుండా నిత్యం మంగలితండా, కొత్తగూడెం తండా, గొండ్రియాల గ్రామాలకు ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. అంతేకాకుండ నల్లబండగూడెం రైతులు తమ పంటపొలాలకు ఈ దారిగుండానే రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రహదారికి ప్రమాదం జరిగితే సుమారు 5కిలోమీటర్లు చుట్టుతిరిగి రావాలిసి ఉంటుందని ప్రజలు ఆందోళ వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు బారీ వాహనాల రాకపోకలను నిలిపివేయాలని కోరుతున్నారు.

వాహనాలపై కేసు నమోదు చేస్తాం



ఉల్కావాగు వంతెనపై నుంచి బారీ వాహనాల రాకపోకలు సాగించ వద్దని సదరు క్వారీ యాజమాన్యంకు నోటీసుల ద్వారా తెలియజేయమని గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్‌కు చెప్పం. సామర్థ్యనికి మించి వాహనాలను తిరగవద్దని హెచ్చరించాం. అయిన తీరు మారకుంటే వాహనాలపై కేసు నమోదు చేస్తాం.

– లక్ష్మారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ

ఆటోమెటిక్ స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించాలి

- సర్పంచ్ రాధా లక్ష్మణ్, టీఆర్ఎస్ నాయకుడు సైదిరెడ్డి

మునగాల : రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించాలని సర్పంచ్ దాసరాజు రాధాలక్ష్మణ్, టీఆర్ఎస్ నాయకుడు సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముకుందాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో వారు పాల్గొని మాట్లాడారు. ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించడం వలన విద్యుత్‌వృథా కాకుండా ఉండడంతోపాటు భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు సైదిరెడ్డి తన వ్యవసాయమోటర్లకు చెందిన స్టార్టర్లను స్వచ్ఛంగా తొలగించి సమావేశంలో రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ గ్రామకార్యదర్శి వెంకటేశ్వరులు, విద్యుత్ సిబ్బంది, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.


టీఆర్ఎస్ నాయకులు సైదిరెడ్డి తొలిగించిన ఆటోమెటిక్ స్టార్టర్ల


సమావేశంలో మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి రజిని

ప్రభుత్వ సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి


మోతె : ప్రభుత్వ సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పి. రజిని అన్నారు. గురువారం మండల పరిధిలోని బుర్కచర్ల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై పాడిపశువులు, కూరగాయల పంటకు ప్రోత్సహిస్తుందన్నారు. వర్షాదార ఆదారిత అభివృద్ధి పథకం క్రింద బుర్కచర్ల గ్రామాని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ పథకంలో పశువుల పెంపకం, కూరగాయల సాగుచేయడం, ఉద్యాన వన పంటలపై ప్రభుత్వం 50శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో కూరగాయలు, ఉద్యాన పంటలు సాగు చేసే రైతుల పేర్ల ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జ్యోత్స్న, రైతులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : అజయ్‌కుమార్

మునగాల : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రైతు కమిటీ మండల కన్వీనర్ సుంకరి అజయ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని తాడువాయి గ్రామానికి చెందిన సిర్రా నాగయ్యకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.50వేల చెక్కును పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఉప్పుల యూగంధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చెవుల లక్ష్మయ్య, లాక్యానాయక్ , ఎల్పీరామయ్య, రాయి రవి, పొనుగోటి రంగా, మారం సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నాగయ్యకు సీఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న అజయ్‌కుమార్

పోలీస్ స్టేషన్ తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న సీఐ శివశంకర్

మోతె : మండల కేంద్రంలో మోతె పోలీస్ స్టేషన్‌ను సీఐ శివశంకర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచప మాట్లాడుతూ చట్టానికి విరుదంగా ఎవరైన వ్యవహరిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులపై ప్రజలకు పూర్తి రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామలల్లో నాటు సారా, గుట్కా విక్రయాదారులపై ఉక్కుపాదం మోపి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ శ్రీకాంత్‌గౌడ్, పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్‌రెడ్డి, గోవర్ధన్, రవి, నారాయణరెడ్డి, వీరయ్య, మహేష్, నాగేశ్వర్‌రావు, లక్ష్మణ్, ఉమామహేశ్వర్, జేయి, నర్సిరెడ్డి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామజ్యోతి కమిటీలకు అవగాహన సదస్సు

చింతలపాలెం : మండల పరిధిలోని తమ్మావరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆదిలక్ష్మీ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో జీపీటీసీ ఫంక్షనల్ కమిటీ సభ్యులకు ఎంటీలు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంటీలైన హనుమంతరావు, నర్సింహారావు ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఏడు కమిటీలపై మౌలిక సదుపాయాలు వంటి పలు అంశాలపై జీపీటీసీ కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సైదులు, గ్రామపంచాయతీ కార్యదర్శి సైదులు, గ్రామపెద్దలు, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



చింతలపాలెం : అవగాహన కల్పిస్తున్న ఎంటీ నర్సింహారావు

పాలకవీడు : గ్రామంలో ప్రతి ఒక్కరూ ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలని మూసీ ఒడ్డుసింగారం సర్పంచ్ సురభి సైదమ్మ గ్రామస్తులను కోరారు. గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామజ్యోతి ప్రత్యేక అంశాలపై అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటి ఎద్దడి పరిస్థితులు తప్పించుకోవాలంటే ఇంకుడుగుంతలే శరణ్యమని అన్నారు. గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వం సహాయం అందిస్తుందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహిళలు ఇంట్లో వచ్చే వ్యర్థాలలో పొడి చెత్తను, తడి చెత్తను వేరుచేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగపద్మజ, ట్రైనింగ్ అధికారులు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ సుజాత, నాగలక్ష్మి, రమ, జానయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



పాలకవీడు : అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ సైదమ్మ



దుప్పట్లు, పండ్లతో బంజార వసతిగృహ విద్యార్థులు

బంజార వసతి గృహంలో దుప్పట్లు, పండ్లు అందజేత

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : పట్టణంలోని బంజార చిన్న పిల్లల వసతి గృహంలోని విద్యార్థులకు గురువారం దాత అనూషదేవి దుప్పట్లు, పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల్లో ఉన్న పిల్లలకు చేయూత నివ్వాలన్నారు. కుత్తికొండ కుటుంబరావు, జానకి దంపతులు పండ్లను, స్వీట్లను పంచిపెట్టారు. కార్యక్రమంలో కుత్తికొండ కవిత, శరత్‌చంద్ర, వూరె వెంకయ్య, నరేష్, విజయ పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు పాలబిందెల పంపిణీ

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెంలో గల కీత సోమయ్య పాలకేంద్రంలో పాల ఉత్పత్తిదారులకు వీటీ డైరీ సహకారంతో మేనేజర్ గుండు రామాంజీ ఆధ్వర్యంలో ఉచితంగా పాల బిందెలను గురువారం సర్పంచ్ సంకబుడ్డి నర్సయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులకు బిందెలు ఎంత ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ధనమ్మ, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్‌పై అదనంగా వసూలు చేస్తే ఏజెన్సీలపై చర్యలు

మఠంపల్లి : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌కు ప్రకటించిన ధర కన్నా ఎక్కువ వసూలు చేస్తే ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పి. యాదగిరి అన్నారు. గురువారం బాధితుల ఫిర్యాదు మేరకు మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద హుజూర్‌నగర్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ డెలివరీ దగ్గరకు వెళ్లి తనిఖీ చేసి ప్రభుత్వం నిర్ణయించిన రేటు రూ.809లు 30కిలోమీటర్ల వరకు 20రూపాయలు అదనంగా తీసుకోవాలి. కానీ కస్టమర్ల దగ్గర నుంచి 840వరకు ఏజెన్సీ వారు తీసుకుంటున్నారని అన్నారు. అదనంగా 15రూపాయలు వసూలు చేస్తున్నారని శనివారం నుంచి నిర్ణయించిన ప్రకారం తీసుకోవాలని హెచ్చరించారు. వీరి వెంట డిప్యూటీ తహసీల్దార్ సూరయ్య, సీనియర్ అసిస్టెంట్ భవాని ఉన్నారు.



గ్యాస్ ఏజెన్సీ వారికి సూచనలిస్తున్న తహసీల్దార్ యాదగిరి

శ్రీవేణుగోపాల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : పట్టణంలోని శ్రీవేణుగోపాల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని వెన్నతో అలంకరించడంతో స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం స్వామి వారి మూలవిరాట్‌కు భాగవత మండలి వారు 54 సాలగ్రామాలతో హారం చేయించారు. కార్యక్రమంలో అర్చకులు నృసింహ, భాస్కర, మురళి, ఆలయచైర్మన్ రంగాచార్యులు, ఈఓ కొండారెడ్డి, స్థానాచార్యులు శ్రీనివాసాచార్యులు, భక్తులు భారతమ్మ, పిచ్చమ్మ, పద్మమ్మ, కళావతి, సూర్యప్రకాశ్‌రావు, రమేష్, నందయ్య, వెంకయ్య పాల్గొన్నారు.



వెన్నతో అలంకరించబడిన శ్రీవేణుగోపాలస్వామి

ఎన్‌సీఎల్ పరిశ్రమ వద్ద మృతుడి బంధువుల ఆందోళన

మఠంపల్లి : విద్యుదాఘాతంతో బుధవారం మృతి చెందిన మురుగుపుడి సాగర్ మృతదేహంతో బంధువులు నాగార్జున సిమెంట్ పరిశ్రమ గేట్ వద్ద గురువారం ఆందోళన చేశారు. మృతిచెందిన సాగర్‌కు న్యాయం చేయాలని, భార్య పిల్లలు అనాథలుగా మిగిలారని ఆందోళన చేశారు. టిప్పర్ యాజమాన్యం వెంటనే స్పందించి వాహన ఇన్సూరెన్స్ వస్తుందని, తన వంతు ఆర్థిక సహాయం అందజేస్తానని తెలిపారు. పరిశ్రమకు సంబంధించిన ప్రతినిధులు కూడా పిల్లల చదువుతో పాటు భార్యకు పరిశ్రమలో పనికల్పిస్తామని హామీ ఇచ్చారని చెప్పడంతో ఆందోళన విరమించారని తెలిపారు.



మృతదేహంతో పరిశ్రమ వద్ద ఆందోళన చేస్తున్న మృతుడి బంధువులు

గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలి : ధనుంజయనాయుడు

గరిడేపల్లి : మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలని బీసీ కళామండలి జిల్లా అధ్యక్షుడు ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆధ్యాత్మికతతో కూడిన కార్యక్రమాలు చేపట్టే సేవ్ టెంపుల్ వంటి సంస్థలో పని చేస్తూ ఇటువంటి వెకిలి చేష్టలకు పాల్పడడం దారుణం అన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలన్నారు. సమావేశంలో కళాకారులు మల్లాచారి, శ్రీనివాస్, సత్యనారాయణ, రామయ్య, వెంకటేశ్వర్లు, బాబు, కృష్ణ పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

పిడుగుపాటుకు ఇల్లు దగ్ధమైన కుటుంబానికి చెక్కు అందజేత

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : నగరపంచాయతీలోని 1వ వార్డులో పిడుగు పాటుకు ఇల్లు దగ్ధమైన కుటుంబానికి గురువారం నగరపంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ రూ.8వేలు విలువైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని పోవాలన్నారు. కార్యక్రమంలో నాగరాజు, శ్రీనివాస్, రవినాయక్ పాల్గొన్నారు.



రైతులకు సూచనలిస్తున్న ఉద్యానవనశాఖాధికారి జగన్

చలి తీవ్రతతో మామిడిలో పూత ఆలస్యం

మేళ్లచెర్వు : ప్రస్తుతం చలి తీవ్రత అధికంగా ఉండడంతో మామిడిలో పూత సాధారణం కంటే పదిహేను రోజులు ఆలస్యంగా పూస్తుందని హుజూర్‌నగర్ ఉద్యానవనశాఖాధికారి కన్న జగన్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని కందిబండలో మామిడి తోటలను ఆయన సందర్శించి రైతులకు పలు సూచనలిచ్చారు. మామిడిలో పూత భాగా ఉన్నప్పుడు పురుగుమందులను పిచికారి చేయకుండా పూత మొదలయ్యే ముందు గానీ లేదా పిందె కట్టిన తరువాత గానీ పై మందులను పిచికారీ చేయాలని సూచించారు. ఆయన వెంట ఉద్యాన విస్తరణాధికారి సతీష్‌కుమార్, రైతులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నాగరాజు ఉన్నారు.

చింతలపాలెం సీపీఐ మండల ప్రథమ మహాసభలు



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మల్లెపల్లి ఆదిరెడ్డి

చింతలపాలెం : సీపీఐ మండల ప్రథమ మహాసభను మండల కేంద్రంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్తేల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మల్లెపల్లి ఆదిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ మహాసభను నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలన్నారు. ఇప్పటి నుంచే సభ నిర్వహణ కమిటీలను ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో గన్నా చంద్రశేఖర్, సృజన, సర్పంచ్ గోనె లక్ష్మీ అంకయ్య, భద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, బాబు, ఉస్తేల నారాయణరెడ్డి, రాములు, శివాజీ, ధనుంజయ్య, కోటయ్య, పద్మ, భూకర్ణ, వెంకట్‌రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లిలో గల 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు మరమ్మతులు నిర్వహిస్తున్న కారణంగా శుక్రవారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు గరిడేపల్లి విద్యుత్ శాఖ ఏఈ పందిరి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున సబ్‌స్టేషన్ పరిధిలోని గడ్డిపల్లి, మర్రికుంట, ఎర్రకుంట, కుతుబ్‌షాపురం, చినగారకుంటతండా వాసులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలన్నారు.

నియోజకవర్గ కళాకారుల నూతన కమిటీ

మఠంపల్లి : నియోజకవర్గ రంగస్థల కళాకారుల నూతన కమిటీని గురువారం జ్యోతిప్రకాష్ యువజన నాట్య కళామండలి కార్యాలయంలో కళాకారుల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భువనగిరి ప్రకాష్‌బాబు, గౌరవ అధ్యక్షుడిగా వీరంరెడ్డి వెంకట్‌రెడ్డి, గౌరవ సలహాదారులుగా ఎస్‌కె సైదులు, బత్తిని ధర్మయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శిగా కొత్త భద్రయ్యచారి, ఉపాధ్యక్షులుగా షేక్ మౌలాలి, కట్టా రాంరెడ్డి, సహాయ కార్యదర్శిగా పి. రాజ్యలక్ష్మి, షేక్ బాలసైదా, పుల్లయ్య, కోశాధికారిగా పుట్ట సత్యనారాయణ, ప్రచార కార్యదర్శులుగా సాముల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా 13మందిని ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొమ్ము సరవయ్య, కృష్ణారెడ్డి, చిలకల సత్యావతి, వేములూరి రామగోవిందాచారి, అంకిరెడ్డి, వీరస్వామి, గొట్టం పెదకాశ్య, వెంకయ్య, పుల్లయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



కమిటీ ఎన్నికలో పాల్గొన్న నియోజకవర్గ కళాకారులు

టీఆర్ఎస్ హయాంలోనే అన్ని రంగాల అభివృద్ధి

- మున్సిపల్ చైర్ పర్సన్ అనిత, మార్కెట్ కమిటీ చైర్మన్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి
- 22 వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

కోదాడటౌన్ : తెలంగాణ ప్రభుత్వం హయాంలోనే అన్ని రంగాల అభివృద్ధి సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ అనిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 22 వార్డు కట్ట కొమ్ముగూడెం రోడ్డులో జనరల్ 13 , 14 ఆర్థిక సంఘం నిధులు రూ. 16 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూత ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలన్నారు. పట్టంలో దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు . కార్యక్రమంలో కేఎల్ ఎన్ ప్రసాద్, పారసీతయ్య, వీరారెడ్డి, వే లాద్రి, గురుమూర్తి, శ్రీనివాస్, ద్రయ్య, కమాలకర్, శంకర్‌రావు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న అనిత, శశిధర్‌రెడ్డి తదితరులు

ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ అమరేందరరెడ్డి



ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభిస్తున కమిషనర్ అమరేందర్‌రెడ్డి

కోదాడటౌన్ : ఆంధ్రా బ్యాంక్ వినియోగదారులు ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి కోరారు. స్థానిక ఆంధ్రా బ్యాంకు లో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధార్ కార్డు, బ్యాంక్ పాసుపుస్తకాలల్లో పేరు, ఇంటి పేరు, ఇతర ఏమైనా తప్పులు సరిదిద్దుకునే అవకాశం ఇక్కడ ఉందన్నారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ వై శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే అవార్డు అందుకున్న ‘ కొల్లు ’



కొల్లు లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న నిర్వాహకులు

చిలుకూరు : ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు, జ్ఞానజ్యోతి వేదిక కన్వీనర్ కొల్లు లక్ష్మీనారాయణ సావిత్రి పూలే అవార్డుకు ఎంపికైయ్యారు. జనవరి 3 వతేదీన హన్మకొండలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డు అందించినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ విభాగంలో రాష్ట్రస్థాయి అవార్డు అందజేశారని ఆయన పేర్కొన్నారు. సావిత్రీబాయి ప్రజా సంక్షేమసంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జంపాల కృష్ణమూర్తి, ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ దైదా వెంకన్నలు ఈ సందర్భంగా ఆయనను అభినందించారు.

ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్

సూర్యాపేటరూరల్ : స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని శిక్షణలో భాగంగా ట్రైనీ కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ఏవిధంగా అమలు చేస్తున్నారో, అదే విధంగా స్వచ్ఛభారత్ మిషన్ కింద మరుగుదొడ్ల నిర్మాణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగిరెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.



రికార్డులుర పరిశీలస్తున్న ట్రైనీ కలెక్టర్ ఉదయ్‌కుమార్

బాలల విద్యాహక్కు చట్టం

అమలులో ప్రజలు భాగస్వామ్యం కావాలి: ఎంఈఓ

నడిగూడెం : బాలల విద్యా హక్కుచట్టం సక్రమంగా అమలుకు ప్రజల భాగస్వామ్యం తప్పని సరిగా అవసరమని ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. స్థానిక ఎమ్మార్సీ భవనంలో గురువారం నిర్వహించిన ఎస్ ఎంసీ సభ్యుల శిక్షణలో ఆయన మా ట్లాడారు. ఎంఎంసీ సభ్యులు పాఠశాల పనితీరును ఆజమాయిషీ చేయాలన్నారు. 3 ఆర్ ఎస్, సీసీ ఈ ని పరిశీలించి మధ్యాహ్న భోజన పథకం అమలును పాఠశాల పారిశుధ్యం, పరిశుభ్రతలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో అన్ని పాఠశాలల ఎస్ఎంసీ చైర్మన్‌లు, ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు

గ్రామజ్యోతిపై కమిటీ సభ్యులకు శిక్షణ



అనంతగిరి : త్రిపురవరంలో శిక్షణనిస్తున్న టీఓటీ అధికారి రామారావు



కోదాడ రూరల్ : కాపుగల్లులో సభ్యులకు శిక్షణ ఇస్తున్న అధికారులు

అనంతగిరి: మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామజ్యోతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించవలసిన వివిధ అంశాలపై టీఓటీ అధికారి రామారావు గ్రామ ప్రజలకు శిక్షణ ఇచ్చారు. గ్రామ ప్రజలు పారిశుధ్యం పాటించాలని, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండలన్నారు. ఎల్ఈడీ బల్బులను వాడటం వలన విద్యుత్ ఆదా అవుతుందని తెలిపారు. ఇంటిలో ఇంకుడు గుంత నిర్మించుకోవడం వల్ల ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. ప్రతి గ్రామస్తుడు గ్రామ స్వచ్ఛతకు పాటుపడితే అంటువ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు. అనంతరం సర్పంచ్ పందిరి పాపిరెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు శిక్షణలో నేర్చుకున్న వాటిని పాటించి గ్రామాభివృద్దికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి అహ్మదాబేగం, ఫీల్డ్ అసిస్టెంట్ రాంబాబు, సాక్షర్‌భారత్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

కాపుగల్లులో...

కోదాడ మండల పరిధిలోని కాపుగల్లులో గురువారం గ్రామజ్యోతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టవలసిన కార్యక్రమాల గురించి అధికారులు రాజేష్, భగత్‌లు గ్రామజ్యోతి కమిటీలకు అవగాహన కల్పించారు. పారిశుద్యం, ఆరోగ్యం, పౌష్టికాహారం, మౌలిక వసతులు, నగదు రహిత లావాదేవిలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సతీష్, కార్యదర్శి యర్రయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలను సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు



మునగాల : కస్తూర్బా గాంధీ పాఠశాలలో సిబ్బంది నుంచి వివరాలు సేకరిస్తున్న రాష్ట్ర పరిశీలకులు

మునగాల : మండల పరిధిలోని బరాఖత్ గూడెం లోని ప్రాథమిక పాఠశాల ,మండల కేంద్రలోని కసూర్బా గాంధీ పాఠశాలలను పాఠశాలల రాష్ట్ర పరిశీలకలు మల్లికార్జున్ శర్మ, పీ శ్రీనివాస్‌లు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తరగతి సామర్థ్యాలు చదవడం, రాయడం , గణితంలో చతుర్వీద ప్రక్రి యలను పరిశీలించారు. పాఠశాలలో సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్ర్యమంలో ఎంఈఓ రామారావు, కస్తూరిభా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రకృతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

‘తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి రూ.125కే విద్యుత్ మీటరు’

మునగాల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్‌కార్డు కల్గిన వారికి, దారిద్ర్య రేఖకు దిగువ గల వారికి రూ.125 లకే విద్యుత్ మీటర్ అందిస్తుందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్సీ బాలరాజు కోరారు. మండల పరిధిలోని తాడువాయి గ్రామంలో గురువారం విద్యుత్ శాఖ అధికారులు నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటికి తప్పని సరి మీటరు అవసరమని దానిని గుర్తించి ప్రజలు తప్పకుండా మీటరు పొందాలన్నారు. 125 రూపాయలు చెల్లించిన వారికి సర్వీస్ వైరు, మీటరు బోర్డు, ఎంసీ బాక్సును, ఎల్ఈడీ బల్బు లను ఉచితంగా అందజేస్తుందన్నారు. గ్రామస్తులకు ఏవిధంగా దరఖాస్తు చేసుకోవలో తెలియజేశారు. రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను స్వచ్ఛదంగా తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కోల ఉపేందర్ రావు, ఏడీఈ యాదవరెడ్డి, ఏఈ నరసింహ్మానాయక్, విద్యత్ సిబ్బంది మస్తాన్, గ్రామస్తులు పాల్గొన్నారు.



దరఖాస్తు ఫారాన్ని చూపిస్తున్న అధికారులు

బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కృష్ణప్రసాద్



మునగాల : బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మ ండ లం లోని తాడువాయి గ్రామానికి చెందిన భద్రంరాజు కృష్ణప్రసాద్‌ని నియమించినట్లు గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం కోదాడలో నిర్వహించిన సంఘం సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు బండారు రాంప్రసాద్ పాల్గొనగా ఆయన సమక్షంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

విదేశీ విద్యపై నేడు ‘అనురాగ్’లో అవగాహన సదస్సు

అనంతగిరి: విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకుంటున్న విద్యార్థుల కోసం ఒక్కరోజు అవగాహన కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎంవీ శివప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. ‘ది హోప్’ సంస్థ ‘ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ ఫెయిర్’ పేరుతో అవగాహన సదస్సు నిర్వహిస్తుందని, ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు చెందిన డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ పూర్తి చేసుకున్న విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. విదేశాలలో ఉచిత విద్యా సౌకర్యాలు, అడ్మిషన్ వివరాలు, వీసా లభించే విదానం వంటి అంశాల గురించి సంస్థ ప్రతినిధులు కూలంకుషంగా వివరిస్తారన్నారు. విద్యార్థులు ఈ సదస్సుకు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు.

సాయి ఆలయంలో అన్నదానం

అనంతగిరి: మండల పరిధిలోని చనుపల్లి సాయి ఆలయంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సాయినాధుని గీతాలను ఆలపించి హారతి దర్శనం చేసుకున్నారు. అనంతరం సాయి పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ బాణాల కరుణాకరరెడ్డి, వైస్ చైర్మన్ యేలేటీ వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శి రాంబాబు, కోశాధికారి కొండారెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నల్లబండగూడెంలో...

కోదాడ మండలం నల్లబండగూడెంలో సాయి మందిరంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లపాటి నరసింహారావు, జానకి శర్మ, గురవయ్య, ఆదినారాయణ, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉదా: A = {1, 2, 3, 4}, n = 3

A ఉపసమితుల సంఖ్య ={Ø, {1}, {2}, {3}, {1, 2}, {2, 3}, {1, 3}, {1, 2, 3}}

A శూన్యేతర ఉపసమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1 = 7$

A క్రమోప సమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1= 7$

A శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = $2^n-2 = 2^3-2 = 6$

8. ఘాత సమితి

A అనే సమితి ఉపసమితులు మూలకాలుగా కలిగిన సమితిని A ఘాత సమితి అంటారు. దీనిని P(A)తో సూచిస్తారు.

ఉదా:

A = {1, 2}

ఉపసమితుల సంఖ్య ={Ø , {1}, {2},{1, 2}}

P(A) = {Ø, {1}, {2}, {1, 2},

గమనిక: n(A) = x అయితే $[n(P(A))] = 2^x$

ఉదా:

n(A) = 2 అయితే $[n(P(A))] = 2^2 = 4$

ఉపసమితుల సంఖ్య అన్నా, ఘాత సమితుల సంఖ్య అన్నా ఒకటే.

For Feedback... vijetha.nt@gmail.com

విజేత

తుల్యసమితులు అన్నిసమ సమితులేనా?

సమితులు-సంబంధాలు

- ✔ సమితులు అనే భావనను అభివృద్ధిపరిచిన జర్మన్ శాస్త్రవేత్త 'జార్జ్ కాంటర్'.
- ✔ జార్జ్‌కాంటర్‌ను 'సమితి శాస్త్ర పితామహుడు' అంటారు.

సమితి

సునిర్వచిత వస్తువుల సముదాయాన్ని సమితి అంటారు. ఇక్కడ వస్తువులు అంటే అంకెలు, అక్షరాలు, వ్యక్తులు కావచ్చు.

- ✔ సమితిలోని వస్తువులను 'కామా'లతో వేరుపరుస్తూ { } అనే కుండలీకరణం మధ్యలో ఉంచాలి.
- ✔ సమితులను సూచించడానికి సాధారణంగా A, B, C మొదలైన గుర్తులను ఉపయోగించాలి.

గమనిక: ఒక సమితిలో ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ సార్లు పునరావృతమైతే అట్టి వస్తువులను ఒకేసారి గుణించాలి.

ఉదా:

A= {2, 4, 6, 8}

K= {a, e, i, o, u}

R= {O.Uలో పనిచేసే గణితశాస్త్ర అధ్యాపకులు}

1. **కింది వాటిలో ఏది సమితి?**

ఎ. ఒక తరగతిగదిలోని తెలివైన విద్యార్థులు

బి. కొన్ని వాస్తవ సంఖ్యలు

సి. ఇండియాలోని అందమైన యువకులు

డి. తెలంగాణ గుండా ప్రవహిస్తున్న నదులు

సమాధానం: డి

సమితులలో రకాలు (రూపాన్ని బట్టి)

1. **జాబితా రూపం/రోస్టర్ రూపం**

- ✔ సమితులలోని మూలకాలను ',' లతో వేరుపరుస్తూ { , } అనే కుండలీకరణం మధ్యలో ఉంచుతారు.

ఉదా:

ఆంగ్ల భాషలోని అచ్చుల సమితిని జాబితా రూపంలో కింది విధంగా రాయవచ్చు.

A= {a, e, i, o, u} – జాబితా రూపం/ రోస్టర్ రూపం

N = {1, 2, 3, 4, ...} – జాబితా రూపం

2. **లాక్షణిక రూపం/ నిర్మాణ రూపం**

- ✔ సమితిలోని మూలకాల మధ్యగల సామాన్య ధర్మం ఆధారంగా రాయడం జరుగుతుంది.

ఉదా:

A= {a, e, i, o, u} – జాబితా రూపం

A= {x/x అనేది ఆంగ్ల భాషలోని అచ్చు} – లాక్షణికరూపం

N = {1, 2, 3, 4, ...}

N= {x/xఅనేది ఒక సహజ సంఖ్య}

సంకేతాలు:

- ✔ ε అనే గుర్తును 'చెందును' (belongs to) అనే అర్థాన్ని సూచించుటకు వాడుతారు.
- ✔ ∉ అనే గుర్తును 'చెందదు' అనే అర్థాన్ని సూచించడానికి వాడుతారు.

ఉదా: X ={1,2,3,4,5}

3 అనే మూలకం X అనే సమితిలో ఉంది. దీనిని గుర్తుపరంగా 3εX గా రాస్తాం.

3 అనే మూలకం X అనే సమితిలో లేదు. కాబట్టి దీనిని గుర్తు పరంగా 6∉X గా రాస్తాం.

సమితులలో రకాలు – (మూలకాలను బట్టి)

1. **పరిమిత సమితి**

- ✔ ఒక సమితిలోని మూలకాల సంఖ్య పరిమితమైతే దానిని పరిమిత సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది పరిమిత సమితి?

ఎ. A= $\{x/x\varepsilon Z, x^2 < 30\}$



ఎస్‌జీటీ ప్రత్యేకం

బి. K= $\{x/x\varepsilon R, x^2 =1\}$

సి. R= {x/xεN, x+1=2}

డి. పైవన్నీ

సమాధానం: డి

2. **అపరిమిత సమితి**

- ✔ ఒక సమితిలోని మూలకాల సంఖ్య అపరిమితమైతే ఆ సమితిని అపరిమిత సమితి అంటారు.

ఉదా:

N ={1,2,3,4, ...}

Z = {.......–3, –2, –1, 0, 1, 2, 3, ...}

W = {0, 1, 2, 3, ...}

3. **శూన్య సమితి**

- ✔ మూలకాలు లేని సమితిని శూన్య సమితి అంటారు. దీనిని Ø, { } లతో సూచిస్తారు.

ఉదా:

1. **కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?**

ఎ. {Ø} బి. {0} సి. Ø డి. పైవన్నీ

2. **కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?**

ఎ. A = {పదవ తరగతి ఫెయిలై ఇంటర్ చదివే విద్యార్థులు}

బి. K = {బాలికల కళాశాలలో చదివే బాలురుల సముదాయం}

సి. R= {x/x εN, x+2=2}

డి. పైవన్నీ

సమాధానాలు: 1-డి, 2-డి

కొన్ని ప్రత్యేక సమితులు

1. **ఏక మూలక సమితి**

- ✔ ఒక సమితిలో ఒకే ఒక మూలకం ఉన్న అట్టి సమితిని ఏక మూలక సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది ఏక మూలక సమితి.

ఎ. A = {భారతదేశ మహిళా రాష్ట్రపతుల సముదాయం} లేదా {ప్రతిభాపాటిల్}

బి. K = {సరి ప్రధాన సంఖ్యల సముదాయం} లేదా {0}

సి. R= $\{x/x \varepsilon N, x^2=4\}$

డి. పైవన్నీ

సమాధానం:డి

2. **విశ్వసమితి**

- ✔ ఒక ప్రత్యేక సందర్భంలో మూలకాలన్నింటిని కలిగిన సమితిని విశ్వసమితి అంటారు. దీనిని Ω లేదా μ లతో సూచిస్తారు.

ఉదా: μ= {10లోపు ప్రధాన సంఖ్యలను కలిగిన సమితి}

A = {2} = {సరిప్రధాన సంఖ్యల సమితి}

3. **సమ సమితులు**

- ✔ A సమితిలోని మూలకాలన్నీ B సమితిలో ఉంటూ, B సమితిలోని మూలకాలన్నీ A సమితిలో ఉంటే A, Bలను సమ సమితులు అంటారు.

A, Bలు సమ సమితులైతే A=B అని రాస్తారు.

ఉదా–1:

A= {x/x అనేది follow అనే మాటలోని అక్షరం}

B= {x/x అనేది wolf అనే మాటలోని అక్షరం}

C= {f,o,w,l} లలో సమసమితులు [c]

వివరణ

- ✔ జాబితారూపం A = {f, o, l, w}
- ✔ జాబితారూపం B = {w, o, l, f}
- ✔ జాబితారూపం C = {f,o,w,l}

A = B = C లు సమ సమితులు అవుతాయి.

ఉదా–2:

E = {a, e, i, o, u}

F = {ఆంగ్లభాషలోని అచ్చులు}

వివరణ

E = {a, e, i, o, u}, F = {a, e, i, o, u}

E=F లు సమ సమితులు.

సమితుల కార్డినల్ సంఖ్య

- ✔ ఒక సమితిలోని మూలకాల సంఖ్యను ఆ సమితి కార్డినల్ సంఖ్య అంటారు.
- ✔ A సమితిలోని మూలకాల సంఖ్యను n(A)తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4} అయితే n(A) =4

1. K = {1, 2, 2, 3, 3, 4} అయితే n(A) =?

సమాధానం: K = {1, 2, 3, 4} = n(A) =4

2. R= {x/x ε mathematics} అయితే n(A) =8

ప్రశ్నలు

1. n(Ø) =

ఎ. 0 బి. 1 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

2. V= {X/X εQ, 0<X<2} అయితే n(V) =?

సమాధానం: n(V) = ∞

Reason: రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలు ఉంటాయి.

ప్రశ్నలు

1. B = {X/X εN, X+4 = 2} అయితే n(B) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: బి

వివరణ

x+4 = 4 N = {1, 2, 3, ...}

0+4 = 4 but 0 ∉N

n(B) = 0

2. C = {X/X εW, X+4 = 4} అయితే n(C) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

వివరణ

x+4 = 4

0+4 = 4 so that 0εN

w = {0, 1, 2, 3 ....}

n(c) = 1

3. F = {X/X εIR, X2 = 1} అయితే n(F) =

ఎ. 1 బి. 2 సి. 0 డి. ∞

సమాధానం: బి

వివరణ

F = {x/x εIR, x2 = 1} – లాక్షణిక రూపం

1εIR , 12 = 1 ; –1εIR, (–1)2 = 1

F = {1, –1}

n(F) = 2

4. **తుల్య సమితులు**

- ✔ A, B అనే రెండు పరిమిత సమితులలో మూలకాల సంఖ్య సమానమైతే వాటిని తుల్య సమితులు అంటారు.

బీవీ రమణ
డైరెక్టర్
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571



- ✔ అంటే A, B ల మధ్య అన్వేక సాదృశ్యం ఉండాలి.
- ✔ A, B లు తుల్య సమితులైతే గుర్తు పరంగా A<——–>B లేదా (A~B) తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4}, B = {a,b,c,d} అయితే n(A)=4, n(B) = 4

- ✔ n(A)= n(B)
- ✔ కావున A, Bలు తుల్య సమితులు.

A<——–>B

గమనిక:

- ✔ సమ సమితులన్నీ తుల్య సమితులు. కానీ తుల్యసమితులు సమ సమితులు కానవసరం లేదు.

5. **ఉప సమితి**

- ✔ B సమితిలో ఉన్న ప్రతి మూలకం A సమితిలో ఉంటే B అనేది Aకు ఉపసమితి అవుతుంది.
- ✔ దీనిని గుర్తు పరంగా B⊂A

ఉదా:

1. A = {1, 2, 3, 4,5, 6}, B = {2, 4, 6}

B⊂A అవుతుంది.

2. B = {2, 4, 6}, B = {2, 4, 6}

B⊂A

గమనిక:

1. ప్రతి సమితి దానికదే ఉప సమితి.

A⊂A (పరావర్తన ధర్మం)

2. శూన్య సమితి ప్రతి సమితికి ఉపసమితి.

6. **క్రమోప సమితి**

- ✔ B⊂A, B≠A అయితే Bను Aకు క్రమోప సమితి అంటారు.

ఉదా:

A = {1, 2, 3, 4,5, 6}, B = {1, 3, 5}

B⊂A, B≠A

7. **ఉన్నత సమితి**

- ✔ B సమితి Aకు క్రమోపసమితి అయితే A సమితిని Bకి ఉన్నత సమితి అంటారు. దీనిని గుర్తుపరంగా A⊃B అని రాస్తారు.

ఉదా:

1. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3}

B⊃A, B≠A

B, Aకు క్రమోప సమితి.

A, Bకు ఉన్నత సమితి. A⊃B

2. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3, 4}

B⊂A, B=A

B, Aకు క్రమోప సమితి కాదు, ఉన్నత సమితి కాదు.

గమనిక:

1. A⊂B, B⊂A అయితే A=B అవుతుంది. దీనినే ప్రతిసాష్టవ ధర్మం అంటారు.

2. A⊂B, B⊂C అయితే A⊂C అవుతుంది. దీనిని సంక్రమణ ధర్మం అంటారు.

3. A సమితిలోని మూలకాల సంఖ్య n అయితే.

i. ఉపసమితుల సంఖ్య $=2^n$

ii. శూన్యేతర ఉపసమితుల సంఖ్య = 2^n-1

iii. క్రమోప సమితుల సంఖ్య = 2^n-1

iv. శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = 2^n-2

- పాతికేళ్ల వయసు దాటినా పసిపిల్లల మనసే..
- ఒకే ఊళ్లో 23మంది బుద్ధిమాంద్యులు
- భారమైనా సాకుతున్న తల్లిదండ్రులు

ఆకలైతుందని అడగలేరు.. ఆ అన్నమే తినలేరు.. స్నానపానాదులు చేయలేరు.. ఎప్పుడేమి చేస్తారో తెలియదు.. ఇలా వారంతా మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా ఒకే ఊరిలో 23 మంది బుద్ధిమాంధ్యులు తల్లి దండ్రుల పర్యవేక్షణలో కాలం వెళ్లదీస్తున్నారు.

– నూతనకల్

విధి వంచితులు..



సూర్యాపేట జిల్లాలోని నూతనకల్ మండలం మాచనపల్లి గ్రామంలో 23 మంది బుద్ధిమాంధ్యంతో బాధపడుతున్నారు. గ్రామానికి చెందిన నిమ్మనగోటి వెంకన్న, గుండెబోయిన అవిలయ్య, ముల్కలపల్లి రమేష్, నిమ్మనగోటి శేఖర్, బ్రహ్మండ్లపల్లి శ్రీనివాస్, కాటి భద్రాజీ, మద్దెల యాదమ్మ, బొమ్మగాని సూరంభ, బోల్క అంజితో పాటు ఆ గ్రామంలో ఇంకా 14 మంది వరకు ఇలాంటి వారు ఉన్నారు. విధి వంచితమో ఏమో తెలియదు కానీ ఒకే గ్రామంలో సుమారు 23 మంది యుక్త వయస్సు వచ్చినప్పటికీ మానసిక వైకల్యంతో బాధ పడుతున్నారు.

ఇంత వయసు వచ్చినా తల్లిదండ్రులు చిన్న పిల్లల్లా వారిని సాకుతున్నారు. వృద్ధులమైన తాము చనిపోతే పిల్లల పరిస్థితి ఏమిటని వారి తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.



కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు..

పొంతన లేని మాటలు.. మెళ్లె కన్నులు.. వారు ఎక్కడికి వెళ్తున్నారో.. ఎందుకు వెళ్తున్నారో తెలియదు. ఇలా ఉన్న వారిని ఎప్పుడూ కాపాడు కుంటూ తల్లిదండ్రులు వారి చుట్టే ఉంటారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు తమ తదనంతరం వారి పరిస్థితి ఏమిటని దిగులు చెందుతున్నారు.

వీరిలో ఏ ఒక్కరికీ పెళ్లి కాలేదు. హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం కాకుండా ఉండకూడదు కాబట్టి జిల్లేడు చెట్టుతో వారికి వివాహం జరిపించాలని పలువురు తల్లిదండ్రులు అంటున్నారు. దాతలు ముందుకొచ్చి ఆర్థికసాయం చేసి చికిత్స అందిస్తే మామూలు జీవితం గడిపే అవకాశాలు ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

32 ఏళ్లొచ్చినా..

నా కొడుక్కి 32 ఏళ్ల వయసు.. అయినా ఇంటికాన్నే ఉంటడు. ఏమి చేస్తడో వాడికే తెలియదు. వాడిని చూసుకుంటెందుకు ఎప్పుడూ ఎవరో ఒకరు ఉండాలి. నేనే ఉండి చంటిపిల్లాడిలా చూసుకుంటున్న.

– నాగరత్తమ్మ, బ్రహ్మండ్లపల్లి శ్రీనివాస్ తల్లి

పడరాని కష్టాలు

నా బిడ్డ బుద్ధిమాంధ్యం వల్ల పడరాని కష్టాలు పడుతున్నాం. ఏం పనీ చేసుకోలేడు. మేమెక్కడికి వెళ్లినా మాతో పాటే తీసుకెళ్తాం. కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాం.

– బోర శ్రావణి తల్లి

పెళ్లి చేసుకునే వారు లేరు



నా కొడుక్కి పెళ్లి చేద్దామన్నా చేసుకునే వారు లేరు. ఇలాంటి వారికి ప్రభుత్వం ప్రత్యేక ఆశ్రమం ఏర్పాటు చేయాలి.

– లింగయ్య, గుండబోయిన అవిలయ్య తండ్రి

యువతా మేలుకో..
ఓటు నమోదు చేసుకో..!



- ఓటు.. నవశకానికి నాంది
- 18 ఏళ్లు నిండితే అర్హులు
- నమోదుకు మరో అవకాశం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు, ప్రజాస్వామ్యంలో ప్రజలు నిజాయితీ సమర్థత గల నాయకుడ్ని ఎన్నుకోవడానికి ఓటే వజ్రాయుధం. ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటేనే ప్రజాస్వామ్యం పదికాలాల పాటు పరిఢవిల్లుతుంది. అర్హులందరికీ ఓటుహక్కు కల్పించేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పిస్తుంది. జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదయ్యేందుకు వీలు కల్పించింది. ఇందుకు పదో తరగతి సర్టిఫికెట్ ఇచ్చి దరఖాస్తు చేసుకోవచ్చు.

– నేరేడుచర్ల

ఈ నేపథ్యంలో గతంలో ఓటుహక్కు పొందిన వారంతా సమీప బూత్ లెవెల్ కేంద్రాల్లోని ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో, లేదో, తప్పులున్నాయో అన్న విషయం పరిశీలించుకోవాలి. జాబితాలో తమ పేర్లు లేకుంటే వెంటనే అక్కడ ఓటు నమోదు చేసుకొనే అవకాశం వచ్చింది. 01-01-2017 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటు నమోదు చేసుకునేందుకు ఇదే మంచి అవకాశం. ఓటరు ముసాయిదా జాబితా సవరణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవలే ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆయా గ్రామాల్లో ప్రత్యేక ఓటు నమోదు కార్యాక్రమాలను చేపడుతున్నారు. 2017



జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యవకులు ఫారం-8లో దరఖాస్తు చేసుకోవచ్చు. దీంతో పాటు రెండు పాస్ పోర్టు సైజు ఫొటోలు, రేషన్, ఆధార్ కార్డులతో పాటు వయస్సు ధ్రువీకరణ పత్రం జతచేయాలి.

ఏ ఫారం ఎందుకంటే :

- ఫారం-6 : కొత్తగా ఓటరు నమోదుకు ఫారం-6ను ఉపయోగించాలి. రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఆధార్ కార్డు. (లేకుంటే నివాస చిరునామ ధ్రువీకరణ పత్రం జతపరచాలి)
- ఫారం-7 : ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుల కోసం ఫారం-7ను ఉపయోగించాలి. విచారించిన తర్వాత పేర్లు తొలగిస్తారు.
- ఫారం -8 : పేరు, పుట్టిన తేదీల్లో తప్పులను సవరించేందుకు ఫారం -8ను పూరించి ఇవ్వాలి. ఈ ఫారానికి సరిచేయాల్సిన పేరుకు సంబంధించిన డిక్లరేషన్, 10వ తరగతి మార్కుల జాబితా, డ్రైవింగ్ లైసెన్స్, లేదా ఏదో ఒక దానిని జతపరచాలి.
- ఫారం -8ఏ : చిరునామా మార్చేందుకు ఫారం-8ఏను ఉపయోగించాలి. ఒక ప్రాంత నుంచి మరో ప్రాంతానికి బదిలీ అయిన వారు పూర్వ చిరునామాతో ఉన్న గుర్తింపు కార్డు జీరాక్సును, ప్రస్తుత చిరునామా ధ్రువీకరణ పత్రాన్ని జతపరిస్తే సరిపోతుంది.
- ఫారం- 6ఏ : ఎన్నారైలు ఫారం-6ఏను ఉపయోగించాలి. ఇందుకు తాము నివాసముంటున్న దేశాలలో సిటిజన్ మెంబర్‌షిప్ లేదని, అక్కడి అంబాసిడర్‌తో డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది.

ఓటరుగా దరఖాస్తు చేసుకోండి



ప్రభుత్వ ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. ఫారం-6 పూర్తి చేసి దృవీకరణ పత్రాలను తప్పక జతపర్చాల్సి ఉంటుంది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– కృష్ణానాయక్, తహసీల్దారు, నేరేడుచర్ల మండలం, సూర్యాపేట జిల్లా

రంగవల్లులు

• సంస్కృతి ప్రతిబింబాలు

నూతన సంవత్సర ఆరంభంలో సంక్రాంతి పండుగ వచ్చేదాకా మహిళల రంగవల్లులతో ఇళ్ల వాకిళ్లు కళ కళ లాడుతాయి. ఈ రంగవల్లులు మహిళల సృజనాత్మక నైపుణ్యానికి ప్రతీకలని చెప్పకోవచ్చు. పురాణ గాథలు, రుగ్వేదాల్లో ముగ్గుల ప్రాముఖ్యతను గురించి ఉన్నాయి. రంగవల్లులు లను కొత్తదనానికి, స్వాగతానికి సూచికలుగానే కాకుండా సందర్భాన్ని బట్టి పలు అర్థాలు చెప్పకుంటారు. రంగవల్లులు తీరు తెన్నులు పలు సందర్భాలలో పలు కోణాల్లో అర్థాని స్తాయి. ఆ అర్థానికి తగ్గట్టుగానే అవి చూడముచ్చటైన ఆకారాన్ని సంతరించుకుంటాయి. ఏ శుభకార్యాలు లేక పోయినా ఈ నెలలో ప్రతి ఇంటి ముందు తీరొక్క ముగ్గులు దర్శనమిస్తాయి. పూర్వకాలంలో నైతే పెద్దలు పొయ్యి మీద ముగ్గు వేసిన తరువాతే వంట చేయడం ప్రారంభించేవారట! జనవరి నెలను రంగవల్లుల లేదా సంక్రాంతి ప్రత్యేక నెలగా చెప్పకుంటారు. ఈ సందర్భంగా రంగవల్లులు తీరు తెన్నులపై అందిస్తున్న ప్రత్యేక కథనం.

– భానుపురి





ముగ్గులు వేయడం కూడా ఓ కళగా చెప్పుకోవచ్చు. ముగ్గులు సప్తవర్ణాలతో చూడ ముచ్చటగా కొలువు దీరుతాయి. ఈ రంగ వల్లులను పవిత్ర రేఖలుగా భావించి దృష్టశక్తులు ఇంటి గుమ్మాన్ని కూడా తొక్కలేవు అని పూర్వకాలంలో ప్రజలు నమ్మేవారు. రంగవల్లులను తీర్చిదిద్దడానికి బియ్యపు పిండిని, రాతిపిండిని, శుద్ధపిండిని వాడుతారు. ఇక పొద్దున్నే వ్యాయామం చేయలేని మహిళలకు ముగ్గులు వేయడం మంచి వ్యాయామమవుతుంది. సమయ సందర్భాలకు తగట్టుగా ముగ్గులు తమ రుపాలను స్వభావాలను పూర్తిగా మార్చుకుంటాయి. రంగవల్లుల అల్లికలో రహస్య భాష దాగి ఉంది అని అంటారు పురోహితులు. వాత్సాయనుడు తన కామ సూత్ర మహాకావ్యంలో ప్రేమ ముగ్గుల గురించి కూడా ప్రస్తావించాడు. అవి ప్రేయసి, ప్రియులకు మాత్రమే ఆ ముగ్గుల్లో ఉండే రహస్య భాష అర్థమయితుందని రాశాడు.

యజ్ఞ యాగాదుల్లో ప్రత్యేక స్థానం

యజ్ఞ యాగాదుల్లో రంగవల్లులకు ప్రత్యేకస్థానం ఉంది. పురాణాల్లో, పూర్వకాల సంప్రదాయాల్లో పురోహితులు రంగవల్లి వ్రతాన్ని కూడా జరిగించేవారట. దీన్లో నెల రోజులపాటు ఒక కుటుబంలోని వారంతా భవిష్యత్తులో వారు కోరుకుంటున్న భవిష్యత్ తీరును నెల రోజుల వరకు ప్రతిరోజు నిర్దిష్ట సమయంలో ఆ సంబంధిత కలల ముగ్గులు వేసేవారట. ఆ విధంగా వేయడం వల్ల రానున్న కాలంలో అవి నిజమవుతాయని వారి నమ్మకం. తంత్రశాస్త్రానికి ఉన్న అనేక ఆధారాల్లో అష్టదిగ్బంధన ముగ్గులు కూడా ఒకరకమట. తంత్ర శక్తి ముగ్గుల్లో కూడా దాగి ఉంటుందని తంత్ర శాస్త్ర నిపుణులకు నమ్మకం. పరిసరాల ప్రభావం మనిషి జీవితంపై పలు రకాలుగా ప్రభావితం చూపుతుంది. ఏదైనా ఇంటిముందు చూడముచ్చటైన రంగవల్లులు ఉంటే ఆ ఇంట్లో వారందరూ సంప్రదాయబద్ధమై జీవితం గడుపుతారని నిదర్శనం. అదే విధంగా ఆ ఇంట్లో అడుగు పెడితే ప్రశాంతమైన మనస్సు చేకూరుతుందట. ఇవేకాక ముగ్గుల్లో గృహవాస్తు, ఆలయవాస్తు, ఖగోల విజ్ఞాన రహస్యాలు కూడా దాగి ఉంటాయని నమ్మకాలు ఉన్నాయి.

రంగవల్లులు రకాలు..

రంగవల్లులు స్త్రీ సమాజానికి వారి సృజనాత్మక శక్తికి నిరూపణలుగా, నిదర్శనంగా చెప్పుకుంటారు. వారు ముని వేళ్లపై కూర్చొని చుక్కలను కలుపుతూ దిక్కులను ఒక్క దగ్గరికి తీసుకు వస్తున్నప్పుడు రంగవల్లులకు వచ్చే రూపును చూసి తమను తాము మరచిపోతారు. సంక్రాంతి అంటేనే మహిళలు రంగవల్లుల పండుగగా చెప్పుకుంటారు. సంక్రాంతి పండుగ రోజుల్లో వేసే ముగ్గుల్లో ఏ ఇతర ముగ్గుల్లో లేని విషిష్టతలుంటాయి. వాటిల్లో గొబ్బెంమ్మలు, రంగులు, బంతిపూలు, రేగిపండ్లు, నవ ధాన్యాలు, సూర్య చంద్రుల ఆకృతులు, గోవు మహాలక్ష్మి ఆ ముగ్గుల్లో చూడముచ్చటగా ఆకర్షణీయంగా కొలువుదీరుతాయి. కొత్త సంవత్సరం ముగ్గుల్లో కనిపించే సంవత్సర సంఖ్యను తెలిపే అక్షరాల ఆకృతి అందమైన రంగులతో అందరిని ముగ్దుల్ని చేస్తుంది. ముగ్గులో కనిపించే వివిధ డిజైన్లన్నీ ప్రకృతి నుంచి వచ్చినవే. దీన్లో పూలు, పక్షులు, జంతువులు ఇవే గాక వారికొచ్చిన తలంపులన్నీ చుక్కల్లో పెట్టగల సమర్థులు స్త్రీలు. సంక్రాంతి రథం ముగ్గును పూర్వకాలంలో అధికంగా వేసేవారు. పెళ్లి ముగ్గులు వధూవరుల ఐక్యతకు సూచికగా ఉంటాయి. వధూవరులకు పెళ్లి సమయంలో వారి పీటల కింద వేసే ముగ్గులను పీట పట్టి అంటారు. దీన్లో ఇంద్ర ధనుస్సు, మయూరాలు, మన్మథుడి ఆయుధం, చెరుకు విల్లు కొలువు దీరుతాయి. ద్రావిడులు చుక్కలతో, ఆర్యులు గీతలతో ముగ్గులు వేసేవారు. ప్రస్తుతం మహిళలు శంఖం, చక్రం ముగ్గులు ఎక్కువగా వేస్తున్నారు. పద్మం, సంపెంగ ముగ్గులు తక్కువగా వేస్తున్నారు.



ఎక్కడ వేయాలి..

ముగ్గులను సంప్రదాయబద్ధంగా ఇంటి గుమ్మం ముందు నేలను శుభ్రం చేసి కళ్లాపి చల్లి సుద్ద పిండితో వేస్తారు. పురాణాల్లో అయితే వధూ వరులు కూర్చునే ప్రతి చోటా ఓ చిన్న ముగ్గయినా వేయాలని ఉండేదని పురోహితులు చెప్తున్నారు. ఇంటి ముందు కొలువుదీరిన రంగవల్లులు, వివిధ ఆకృతులు చుక్కలతో ఆకాశంలో ఉన్న నక్షత్ర మండలిని తలపిస్తాయి. ముగ్గున్న ఇంట్లోకి వెళితే ప్రశాంతత అనిపిస్తదని భావిస్తారట. ముగ్గులు వికాస జీవితానికి ప్రతీకలుగా చెప్పుకుంటారు. ముగ్గులు వేయాలంటే బుర్రను వాడాల్సిందేనని చెప్తారు. శభకార్యం జరిగే ఆవరణం ముందు, ధాన్య రాశులన్న గాదె ముందు, పొయ్యి వేలిగించే చోట, విసుర్రాయి ముందు, విస్తళ్ల ముందు, దేవుడి గదిలోనూ చిన్న చిన్న ఆకృతుల్లోనైనా ముగ్గ వేసుకోవాలని పురణాలు చెప్తున్నాయి.

బహుళ ప్రయోజనాలు

ముగ్గ నమ్మకాలపై పురణాల్లో పలు గాథలు ఉన్నాయని పురోహితులు చెప్తున్నారు. మనం ఆచరించే ఏ ఆచారమూ మూఢనమ్మకం కాదు. మన ఆచార, సంప్రదాయాలన్నీ అనేకానేక అర్థాలు, పరమార్థాలు ఉన్నాయి. ముగ్గ వెనుక పలు పరమార్థాలే కాదు బహుళ ప్రయోజనాలున్నాయి. ఇళ్ల ముంగిళ్లలో కల్లాపి చల్లి, గుల్ల సున్నంతో ముగ్గులేయడం క్రిమికీటకాల సంహారానికి తోడ్పడుతుంది. ఆవుపేడతో కల్లాపి రోగనిరోధకశక్తి పెంపొందించడానికి తోడ్పడుతుంది. వంగి ముగ్గులు వేయడం వల్ల శరీరానికి వ్యాయామం అవుతుంది. తామెప్పుడో విన్న లేదా చూసిన ముగ్గులు గుర్తుకు తెచ్చుకుంటూ వేయడం వలన ధారణశక్తి పెరుగుతుంది. ముగ్గుల గురించి ఇరుగు పొరుగు ఒకరితో ఒకరు చర్చించుకోవడం వల్ల వారి మధ్య స్నేహం పెంపొందుతుంది.



ముగ్గులు.. మహలక్ష్మితో సమానం



నాకు ఖాళీ సమయం దొరికితే ముగ్గులపై ఓ పట్టు పడుతా. కొత్తకొత్తగా వేయడానికి ప్రయత్నిస్తా. ముగ్గులు మహాలక్ష్మీతో సమానం. ఇవి దైవ భక్తికి ప్రతీకలు. ఇంటిల్లి పాదికి క్షేమం, శుభకరం ముగ్గులు, ఆధునిక యుగంలో అపార్ట్‌మెంట్ గదుల్లో నివాసాలు ఉండాల్సి వస్తుంది. కనీసం కొత్త సంవత్సరం, సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకొని మహిళలు ముగ్గులు వేయాలి. ఇది మన సంప్రదాయ ఆచారాల్లో ఓ ప్రధాన భాగం.

– వనమా ద్రాక్షాయిని, అధ్యాపకురాలు, సూర్యాపేట

సందర్భానికో ముగ్గు....
ముగ్గ శాస్త్రం ప్రకారం ముగ్గుల తీరు సందర్భానికో రకంగా ఉంటుంది.

ముగ్గ రకం.. అది వేసే సందర్భాలు

1. పీటముగ్గు....నూతన వధూవరులు భోజనం చేసే ప్రాంతం
2. గొబ్బెమ్మ ముగ్గు..... సంక్రాంతి పండుగ రోజు
3. అష్టలింగ ముగ్గు....... ఆలయ ముంగిళ్లలో..
4. రథంతో కూడిన ముగ్గులు...... అన్ని పండుగ రోజుల్లో
5. శ్రీ చక్ర ముగ్గులు.. అమ్మ వారి ఆలయాల్లో
6. సర్ప ముగ్గులు.. నాగుల చవితి, నాగుల పంచమి రోజు
7. నక్షత్రాల లాంటి ముగ్గులు.. గృహప్రవేశ సమయంలో గోడలకు వేసే ముగ్గు.

రాష్ట్రం - ముగ్గును పిలిచే పేరు

కేరళ	– పువిదల్ లేదా కోలం
తమిళనాడు	– కోలం
కర్ణాటక	– రంగోలి
మహారాష్ట్ర	– సంస్కార్ భారతి
రాజస్థాన్	– మందన
ఉత్తర ప్రదేశ్	– చౌక్ పూర్ణ
బెంగాల్	– అల్పన
ఛత్తీస్‌ఘడ్	– చోక్ పూర్ణం
బీహార్	– అరిపాన్
గుజరాత్	– సాధియా
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్	– ముగ్గులు, రంగవల్లులు

ముగ్గు చూడు.. మగువ మనసు చూడు..

నువ్వెంటో తెలుసుకోవాలంటే నీ దోస్తులను చూస్తే తెలస్తుది అని అన్నాడు ఓ మహానుభావుడు. ముగ్గు శాస్త్రం ఏమి చెబుతుందంటే ముగ్గ శైలి చూసి మగువ మనసు తెలుసుకోవచ్చని ఘంటాపథంగా చెబుతుంది. ముగ్గు వేసే తీరులోనే మగువ మనసు అంచనా వేయవచ్చనేదే దీని సారాంశం. ముగ్గుల్లో గీసే గీతలు మన మనసు తాలుకూ ప్రతిబింబాలట!

ముగ్గు వేసే తీరు – అతివల మనస్థత్వం

- ముగ్గులో సన్న గీతలు గీస్తే... పొదుపురులని, అందానికి ప్రాధాన్యం ఇచ్చేవారని అర్థం
- లావు గీతలు గీస్తే – నిష్కల్మషంగా వ్యవహరిస్తారు
- లతలు, పద్మాలు, జంతువులు వేస్తే – ప్రకృతి ప్రేమికులని, హాస్యచరితులు
- చంద్రుడు, సూర్యుడు తామర పువ్వులు వేస్తే – సంప్రదామ బద్దులని, ఖగోళ శాస్త్ర ప్రేమికులు
- లతలు, తీగలు వేస్తే – సున్నిత స్వభావం ఉన్నవారు
- ముగ్గులో ధాన్యాలు వేస్తే – పంటల విలువ, ఆరోగ్య విలువలు తెలిసిన వారు
- ముగ్గులో అంకెలు వేస్తే – మార్పును ఆహ్వానించేవారని, డబ్బును ఖర్చు చేయడంలో జాగ్రత్తగా వ్యవహరిస్తారని అర్థం

ముగ్గులు.. మన సంస్కృతి.. విధిగా పాటిద్దాం




ముగ్గులేయడం మన సంస్కృతి. దీన్ని మనం విధిగా పాటిద్దాం. మన ప్రకృతిని, దాని విశిష్టతలను, మన సంప్రదాయాలను ముగ్గులు తెలుపుతాయి. ముగ్గులేయడం మహిళలకు ఇష్టమైన వ్యాపకం. దీన్లో బోలెడన్ని రకాలుంటాయి. చూస్తే వచ్చేవి కొన్ని ఉంటే, చెప్తే వచ్చేవి కొన్ని ఉంటాయి. అంతేగాక సొంత ఆలోచనలతో కూడా కొత్తవి సృష్టిచవచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే రంగవల్లుల్ని తీర్చిదిద్దడంలో మహిళల సృజనాత్మకత బయటపడుతుంది. జీషాపింగ్ మహల్ సహకారంతో ప్రతి యేటా పట్టణంలోని పలు సంస్థలు నిర్వహిస్తున్న పోటీలకు చక్కటి బహుమతులు అందజేస్తారు.

– గండూరి పావని, కౌన్సిలర్, సూర్యాపేట









చిలుకా క్షేమమా..!

చిలుకమ్మా చిటికేయంగా.. రామ్మా చిలుకమ్మ.. పచ్చని చిలుకలు తోడుంటే.. పాటల చరణాలు గుర్తుకొస్తున్నాయి కదూ.. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గాంధీపార్కులోని ఓ చెట్టుపై రామ చిలుకలు సాయంకాలం వేళ ఇలా సందడి చేస్తూ చూపరులను ఆకట్టుకున్నాయి.

– ఫొటోలు : పి.సైదిరెడ్డి, ఫొటోగ్రాఫర్, నమస్తే తెలంగాణ

- పాతికేళ్ల వయసు దాటినా పసిపిల్లల మనసే..
- ఒకే ఊళ్లో 23మంది బుద్ధిమాంధ్యులు
- భారమైనా సాకుతున్న తల్లిదండ్రులు

ఆకలైతుందని అడగలేరు.. ఆ అన్నమే తినలేరు.. స్నానపానాదులు చేయలేరు.. ఎప్పడేమి చేస్తారో తెలియదు.. ఇలా వారంతా మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా ఒకే ఊరిలో 23 మంది బుద్ధిమాంధ్యులు తల్లి దండ్రుల పర్యవేక్షణలో కాలం వెళ్లదీస్తున్నారు.

– నూతనకల్



విధి వంచితులు..

సూర్యాపేట జిల్లాలోని నూతనకల్ మండలం మాచనపల్లి గ్రామంలో 23 మంది బుద్ధిమాంధ్యంతో బాధపడుతున్నారు. గ్రామానికి చెందిన నిమ్మనగోటి వెంకన్న, గుండెబోయిన అవిలయ్య, ముల్కలపల్లి రమేష్, నిమ్మనగోటి శేఖర్, బ్రహ్మండ్లపల్లి శ్రీనివాస్, కాటి భద్రాజీ, మద్దెల యాదమ్మ, బొమ్మగాని సూరంభ, బోల్క అంజితో పాటు ఆ గ్రామంలో ఇంకా 14 మంది వరకు ఇలాంటి వారు ఉన్నారు. విధి వంచితమో ఏమో తెలియదు కానీ ఒకే గ్రామంలో సుమారు 23 మంది యుక్త వయస్సు వచ్చినప్పటికీ మానసిక వైకల్యంతో బాధ పడుతున్నారు.

ఇంత వయసు వచ్చినా తల్లిదండ్రులు చిన్న పిల్లల్లా వారిని సాకుతున్నారు. వృద్ధులమైన తాము చనిపోతే పిల్లల పరిస్థితి ఏమిటని వారి తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.



కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు..

పొంతన లేని మాటలు.. మెళ్లె కన్నులు.. వారు ఎక్కడికి వెళ్తున్నారో.. ఎందుకు వెళ్తున్నారో తెలియదు. ఇలా ఉన్న వారిని ఎప్పుడూ కాపాడుకుంటూ తల్లిదండ్రులు వారి చుట్టే ఉంటారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు తమ తదనంతరం వారి పరిస్థితి ఏమిటని దిగులు చెందుతున్నారు.

వీరిలో ఏ ఒక్కరికీ పెళ్లి కాలేదు. హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం కాకుండా ఉండకూడదు కాబట్టి జిల్లేడు చెట్టుతో వారికి వివాహం జరిపించాలని పలువురు తల్లిదండ్రులు అంటున్నారు. దాతలు ముందుకొచ్చి ఆర్థికసాయం చేసి చికిత్స అందిస్తే మామూలు జీవితం గడిపే అవకాశాలు ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

32 ఏళ్లొచ్చినా..

నా కొడుక్కి 32 ఏళ్ల వయసు.. అయినా ఇంటికాన్నే ఉంటడు. ఏమి చేస్తడో వాడికే తెలియదు. వాడిని చూసుకుంటెందుకు ఎప్పుడూ ఎవరో ఒకరు ఉండాలి. నేనే ఉండి చంటిపిల్లాడిలా చూసుకుంటున్న.

– నాగరత్తమ్మ, బ్రహ్మండ్లపల్లి శ్రీనివాస్ తల్లి

పడరాని కష్టాలు

నా బిడ్డ బుద్ధిమాంధ్యం వల్ల పడరాని కష్టాలు పడుతున్నాం. ఏం పనీ చేసుకోలేడు. మేమెక్కడికి వెళ్లినా మాతో పాటే తీసుకెళ్తాం. కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాం.

– బోర శ్రావణి తల్లి



పెళ్లి చేసుకునే వారు లేరు

నా కొడుక్కి పెళ్లి చేద్దామన్నా చేసుకునే వారు లేరు. ఇలాంటి వారికి ప్రభుత్వం ప్రత్యేక ఆశ్రమం ఏర్పాటు చేయాలి.

– లింగయ్య, గుండబోయిన అవిలయ్య తండ్రి

యువతా మేలుకో..

ఓటు నమోదు చేసుకో..!

- ఓటు.. నవశకానికి నాంది
- 18 ఏళ్లు నిండితే అర్హులు
- నమోదుకు మరో అవకాశం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు, ప్రజాస్వామ్యంలో ప్రజలు నిజాయితీ సమర్థత గల నాయకుడ్ని ఎన్నుకోవడానికి ఓటే వజ్రాయుధం. ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటేనే ప్రజాస్వామ్యం పదికాలాల పాటు పరిఢవిల్లుతుంది. అర్హులందరికీ ఓటుహక్కు కల్పించేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పిస్తుంది. జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదయ్యేందుకు వీలు కల్పించింది. ఇందుకు పదో తరగతి సర్టిఫికెట్ ఇచ్చి దరఖాస్తు చేసుకోవచ్చు.

– నేరేడుచర్ల



ఈ నేపథ్యంలో గతంలో ఓటుహక్కు పొందిన వారంతా సమీప బూత్ లెవెల్ కేంద్రాల్లోని ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో, లేదో, తప్పులు న్నాయో అన్న విషయం పరిశీలించుకోవాలి. జాబితాలో తమ పేర్లు లేకుంటే వెంటనే అక్కడ ఓటు నమోదు చేసుకొనే అవకాశం వచ్చింది. 01-01-2017 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటు నమోదు చేసుకునేందుకు ఇదే మంచి అవకాశం. ఓటరు ముసాయిదా జాబితా సవరణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవలే ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆయా గ్రామాల్లో ప్రత్యేక ఓటు నమోదు కార్యాక్రమాలను చేపడుతున్నారు. 2017 జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యవకులు ఫారం-8లో దరఖాస్తు చేసుకోవచ్చు. దీంతో పాటు రెండు పాస్ పోర్టు సైజు ఫొటోలు, రేషన్, ఆధార్ కార్డులతో పాటు వయస్సు ధ్రువీకరణ పత్రం జతచేయాలి.

ఏ ఫారం ఎందుకంటే :

- ఫారం-6 : కొత్తగా ఓటరు నమోదుకు ఫారం-6ను ఉపయోగించాలి. రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఆధార్ కార్డు. (లేకుంటే నివాస చిరునామ ధ్రువీకరణ పత్రం జతపరచాలి)
- ఫారం-7 : ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుల కోసం ఫారం-7ను ఉపయోగించాలి. విచారించిన తర్వాత పేర్లు తొలగిస్తారు.
- ఫారం -8 : పేరు, పుట్టిన తేదీల్లో తప్పులను సవరించేందుకు ఫారం -8ను పూరించి ఇవ్వాలి. ఈ ఫారానికి సరిచేయాల్సిన పేరుకు సంబంధించిన డిక్లరేషన్, 10వ తరగతి మార్కుల జాబితా, డ్రైవింగ్ లైసెన్స్, లేదా ఏదో ఒక దానిని జతపరచాలి.
- ఫారం -8ఏ : చిరునామా మార్చేందుకు ఫారం-8ఏను ఉపయోగించాలి. ఒక ప్రాంత నుంచి మరో ప్రాంతానికి బదిలీ అయిన వారు పూర్వ చిరునామాతో ఉన్న గుర్తింపు కార్డు జీరాక్సును, ప్రస్తుత చిరునామా ధ్రువీకరణ పత్రాన్ని జతపరిస్తే సరిపోతుంది.
- ఫారం- 6ఏ : ఎన్నారైలు ఫారం-6ఏను ఉపయోగించాలి. ఇందుకు తాము నివాసముంటున్న దేశాలలో సిటిజన్ మెంబర్‌షిప్ లేదని, అక్కడి అంబాసిడర్‌తో డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది.

ఓటరుగా దరఖాస్తు చేసుకోండి



ప్రభుత్వ ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. ఫారం-6 పూర్తి చేసి దృవీకరణ పత్రాలను తప్పక జతపర్చాల్సి ఉంటుంది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– కృష్ణానాయక్, తహసీల్దారు, నేరేడుచర్ల మండలం, సూర్యాపేట జిల్లా

రంగవల్లులు

- సంస్కృతి ప్రతిబింబాలు

నూతన సంవత్సర ఆరంభంలో సంక్రాంతి పండుగ వచ్చేదాకా మహిళల రంగవల్లులతో ఇళ్ల వాకిళ్లు కళ కళలాడుతాయి. ఈ రంగవల్లులు మహిళల సృజనాత్మక నైపుణ్యానికి ప్రతీకలని చెప్పకోవచ్చు. పురాణ గాథలు, రుగ్వేదాల్లో ముగ్గుల ప్రాముఖ్యతను గురించి ఉన్నాయి. రంగవల్లులలను కొత్తదనానికి, స్వాగతానికి సూచికలుగానే కాకుండా సందర్భాన్ని బట్టి పలు అర్థాలు చెప్పకుంటారు. రంగవల్లులు తీరు తెన్నులు పలు సందర్భాలలో పలు కోణాల్లో అర్థానిస్తాయి. ఆ అర్థానికి తగ్గట్టుగానే అవి చూడముచ్చటైన ఆకారాన్ని సంతరించుకుంటాయి. ఏ శుభకార్యాలు లేకపోయినా ఈ నెలలో ప్రతి ఇంటి ముందు తీరొక్క ముగ్గులు దర్శనమిస్తాయి. పూర్వకాలంలో నైతే పెద్దలు పొయ్యి మీద ముగ్గు వేసిన తరువాతే వంట చేయడం ప్రారంభించేవారట! జనవరి నెలను రంగవల్లుల లేదా సంక్రాంతి ప్రత్యేక నెలగా చెప్పకుంటారు. ఈ సందర్భంగా రంగవల్లులు తీరు తెన్నులపై అందిస్తున్న ప్రత్యేక కథనం.

– భానుపురి



ముగ్గులు వేయడం కూడా ఓ కళగా చెప్పుకోవచ్చు. ముగ్గులు సప్తవర్ణాలతో చూడ ముచ్చటగా కొలువు దీరుతాయి. ఈ రంగ వల్లులను పవిత్ర రేఖలుగా భావించి దృష్టశక్తులు ఇంటి గుమ్మాన్ని కూడా తొక్కలేవు అని పూర్వకాలంలో ప్రజలు నమ్మేవారు. రంగవల్లులను తీర్చిదిద్దడానికి బియ్యపు పిండిని, రాతిపిండిని, శుద్ధపిండిని వాడుతారు. ఇక పొద్దున్నే వ్యాయామం చేయలేని మహిళలకు ముగ్గులు వేయడం మంచి వ్యాయామమవుతుంది. సమయ సందర్భాలకు తగట్టుగా ముగ్గులు తమ రుపాలను స్వభావాలను పూర్తిగా మార్చుకుంటాయి. రంగవల్లుల అల్లికలో రహస్య భాష దాగి ఉంది అని అంటారు పురోహితులు. వాత్స్యాయనుడు తన కామ సూత్ర మహాకావ్యంలో ప్రేమ ముగ్గుల గురించి కూడా ప్రస్తావించాడు. అవి ప్రేయసి, ప్రియులకు మాత్రమే ఆ ముగ్గుల్లో ఉండే రహస్య భాష అర్థమయితుందని రాశాడు.

యజ్ఞ యాగాదుల్లో ప్రత్యేక స్థానం

యజ్ఞ యాగాదుల్లో రంగవల్లులకు ప్రత్యేకస్థానం ఉంది. పురాణాల్లో, పూర్వకాల సంప్రదాయాల్లో పురోహితులు రంగవల్లి వ్రతాన్ని కూడా జరిగించేవారట. దీన్లో నెల రోజులపాటు ఒక కుటుబంలోని వారంతా భవిష్యత్తులో వారు కోరుకుంటున్న భవిష్యత్ తీరును నెల రోజుల వరకు ప్రతిరోజు నిర్దిష్ట సమయంలో ఆ సంబంధిత కలల ముగ్గులు వేసేవారట. ఆ విధంగా వేయడం వల్ల రానున్న కాలంలో అవి నిజమవుతాయని వారి నమ్మకం. తంత్రశాస్త్రానికి ఉన్న అనేక ఆధారాల్లో అష్టదిగ్బంధన ముగ్గులు కూడా ఒకరకమట. తంత్ర శక్తి ముగ్గుల్లో కూడా దాగి ఉంటుందని తంత్ర శాస్త్ర నిపుణులకు నమ్మకం. పరిసరాల ప్రభావం మనిషి జీవితంపై పలు రకాలుగా ప్రభావితం చూపుతుంది. ఏదైనా ఇంటిముందు చూడముచ్చటైన రంగవల్లులు ఉంటే ఆ ఇంట్లో వారందరూ సంప్రదాయబద్ధమై జీవితం గడుపుతారని నిదర్శనం. అదే విధంగా ఆ ఇంట్లో అడుగు పెడితే ప్రశాంతమైన మనస్సు చేకూరుతుందట. ఇవేకాక ముగ్గుల్లో గృహవాస్తు, ఆలయవాస్తు, ఖగోల విజ్ఞాన రహస్యాలు కూడా దాగి ఉంటాయని నమ్మకాలు ఉన్నాయి.

రంగవల్లులు రకాలు..

రంగవల్లులు స్త్రీ సమాజానికి వారి సృజనాత్మక శక్తికి నిరూపణలుగా, నిదర్శనంగా చెప్పుకుంటారు. వారు ముని వేళ్లపై కూర్చొని చుక్కలను కలుపుతూ దిక్కులను ఒక్క దగ్గరికి తీసుకు వస్తున్నప్పుడు రంగవల్లులకు వచ్చే రూపును చూసి తమను తాము మరచిపోతారు. సంక్రాంతి అంటేనే మహిళలు రంగవల్లుల పండుగగా చెప్పుకుంటారు. సంక్రాంతి పండుగ రోజుల్లో వేసే ముగ్గుల్లో ఏ ఇతర ముగ్గుల్లో లేని విషిష్టతలుంటాయి. వాటిల్లో గొబ్బెంమ్మలు, రంగులు, బంతిపూలు, రేగిపండ్లు, నవ ధాన్యాలు, సూర్య చంద్రుల ఆకృతులు, గోవు మహాలక్ష్మి ఆ ముగ్గుల్లో చూడముచ్చటగా ఆకర్షణీయంగా కొలువుదీరుతాయి. కొత్త సంవత్సరం ముగ్గుల్లో కనిపించే సంవత్సర సంఖ్యను తెలిపే అక్షరాల ఆకృతి అందమైన రంగులతో అందరిని ముగ్ధుల్ని చేస్తుంది. ముగ్గులో కనిపించే వివిధ డిజైన్లన్నీ ప్రకృతి నుంచి వచ్చినవే. దీన్లో పూలు, పక్షులు, జంతువులు ఇవే గాక వారికొచ్చిన తలంపులన్నీ చుక్కల్లో పెట్టగల సమర్థులు స్త్రీలు. సంక్రాంతి రథం ముగ్గును పూర్వకాలంలో అధికంగా వేసేవారు. పెళ్లి ముగ్గులు వధూవరుల ఐక్యతకు సూచికగా ఉంటాయి. వధూవరులకు పెళ్లి సమయంలో వారి పీటల కింద వేసే ముగ్గులను పీట పట్టి అంటారు. దీన్లో ఇంద్ర ధనుస్సు, మయూరాలు, మన్మథుడి ఆయుధం, చెరుకు విల్లు కొలువు దీరుతాయి. ద్రావిడులు చుక్కలతో, ఆర్యులు గీతలతో ముగ్గులు వేసేవారు. ప్రస్తుతం మహిళలు శంఖం, చక్రం ముగ్గులు ఎక్కువగా వేస్తున్నారు. పద్మం, సంపెంగ ముగ్గులు తక్కువగా వేస్తున్నారు.



ఎక్కడ వేయాలి..

ముగ్గులను సంప్రదాయబద్ధంగా ఇంటి గుమ్మం ముందు నేలను శుభ్రం చేసి కళ్లాపి చల్లి సుద్ద పిండితో వేస్తారు. పురాణాల్లో అయితే వధూ వరులు కూర్చునే ప్రతి చోటా ఓ చిన్న ముగ్గయినా వేయాలని ఉండేదని పురోహితులు చెప్పున్నారు. ఇంటి ముందు కొలువుదీరిన రంగవల్లులు, వివిధ ఆకృతులు చుక్కలతో ఆకాశంలో ఉన్న నక్షత్ర మండలిని తలపిస్తాయి. ముగ్గున్న ఇంట్లోకి వెళితే ప్రశాంతత అని పిస్తదని భావిస్తారట. ముగ్గులు వికాస జీవితానికి ప్రతీకలుగా చెప్పుకుంటారు. ముగ్గులు వేయాలంటే బుర్రను వాడాల్సిందేనని చెప్తారు. శభకార్యం జరిగే ఆవరణం ముందు, ధాన్య రాశులన్న గాదె ముందు, పొయ్యి వెలిగించే చోట, విసుర్రాయి ముందు, విస్తళ్ల ముందు, దేవుడి గదిలోనూ చిన్న చిన్న ఆకృతుల్లోనైనా ముగ్గు వేసుకోవాలని పురణాలు చెప్తున్నాయి.

బహుళ ప్రయోజనాలు

ముగ్గు నమ్మకాలపై పురణాల్లో పలు గాథలు ఉన్నాయని పురోహితులు చెప్తున్నారు. మనం ఆచరించే ఏ ఆచారమూ మూఢనమ్మకం కాదు. మన ఆచార, సంప్రదాయాలన్నీ అనేకానేక అర్థాలు, పరమార్థాలు ఉన్నాయి. ముగ్గు వెనుక పలు పరమార్థాలే కాదు బహుళ ప్రయోజనాలున్నాయి. ఇళ్ల ముంగిళ్లలో కల్లాపి చల్లి, గుల్ల సున్నంతో ముగ్గులేయడం క్రిమికీటకాల సంహారానికి తోడ్పడుతుంది. ఆవుపేడతో కల్లాపి రోగనిరోధకశక్తి పెంపొందించడానికి తోడ్పడుతుంది. వంగి ముగ్గులు వేయడం వల్ల శరీరానికి వ్యాయామం అవుతుంది. తామెప్పుడో విన్న లేదా చూసిన ముగ్గులు గుర్తుకు తెచ్చుకుంటూ వేయడం వలన ధారణశక్తి పెరుగుతుంది. ముగ్గుల గురించి ఇరుగు పొరుగు ఒకరితో ఒకరు చర్చించుకోవడం వల్ల వారి మధ్య స్నేహం పెంపొందుతుంది.





సందర్భానికో ముగ్గు....
ముగ్గు శాస్త్రం ప్రకారం ముగ్గుల తీరు సందర్భానికో రకంగా ఉంటుంది.

ముగ్గు రకం.. అది వేసే సందర్భాలు

1. పీటముగ్గు....నూతన వధూవరులు భోజనం చేసే ప్రాంతం
2. గొబ్బెమ్మ ముగ్గు..... సంక్రాంతి పండుగ రోజు
3. అష్టలింగ ముగ్గు....... ఆలయ ముంగిళ్లలో..
4. రథంతో కూడిన ముగ్గులు...... అన్ని పండుగ రోజుల్లో
5. శ్రీ చక్ర ముగ్గులు.. అమ్మ వారి ఆలయాల్లో
6. సర్ప ముగ్గులు.. నాగుల చవితి, నాగుల పంచమి రోజు
7. నక్షత్రాల లాంటి ముగ్గులు.. గృహప్రవేశ సమయంలో గోడలకు వేసే ముగ్గు.

రాష్ట్రం - ముగ్గును పిలిచే పేరు

కేరళ	– పువిదల్ లేదా కోలం
తమిళనాడు	– కోలం
కర్ణాటక	– రంగోలి
మహారాష్ట్ర	– సంస్కార్ భారతి
రాజస్థాన్	– మందన
ఉత్తర ప్రదేశ్	– చౌక్ పూర్ణ
బెంగాల్	– అల్పన
ఛత్తీస్‌ఘడ్	– చోక్ పూర్ణం
బీహార్	– అరిపాన్
గుజరాత్	– సాధియా
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్	– ముగ్గులు, రంగవల్లులు

ముగ్గు చూడు.. మగువ మనసు చూడు..

నువ్వెంటో తెలుసుకోవాలంటే నీ దోస్తులను చూస్తే తెలుస్తుది అని అన్నాడు ఓ మహానుభావుడు. ముగ్గు శాస్త్రం ఏమి చెబుతుందంటే ముగ్గు శైలి చూసి మగువ మనసు తెలుసుకోవచ్చని ఘంటాపథంగా చెబుతుంది. ముగ్గు వేసే తీరులోనే మగువ మనసు అంచనా వేయవచ్చనేదే దీని సారాంశం. ముగ్గుల్లో గీసే గీతలు మన మనసు తాలుకూ ప్రతిబింబాలట!

ముగ్గు వేసే తీరు – అతివల మనస్థత్వం

- ముగ్గులో సన్న గీతలు గీస్తే... పొదుపురులని, అందానికి ప్రాధాన్యం ఇచ్చేవారని అర్థం
- లావు గీతలు గీస్తే – నిష్కల్మషంగా వ్యవహరిస్తారు
- లతలు, పద్మాలు, జంతువులు వేస్తే – ప్రకృతి ప్రేమికులని, హాస్యచరితులు
- చంద్రుడు, సూర్యుడు తామర పువ్వులు వేస్తే – సంప్రదామ బద్దులని, ఖగోళ శాస్త్ర ప్రేమికులు
- లతలు, తీగలు వేస్తే – సున్నిత స్వభావం ఉన్నవారు
- ముగ్గులో ధాన్యాలు వేస్తే – పంటల విలువ, ఆరోగ్య విలువలు తెలిసిన వారు
- ముగ్గులో అంకెలు వేస్తే – మార్పును ఆహ్వానించేవారని, డబ్బును ఖర్చు చేయడంలో జాగ్రత్తగా వ్యవహరిస్తారని అర్థం

ముగ్గులు.. మహలక్ష్మితో సమానం



నాకు ఖాళీ సమయం దొరికితే ముగ్గులపై ఓ పట్టు పడుతా. కొత్తకొత్తగా వేయడానికి ప్రయత్నిస్తా. ముగ్గులు మహాలక్ష్మితో సమానం. ఇవి దైవ భక్తికి ప్రతీకలు. ఇంటిల్లి పాదికి క్షేమం, శుభకరం ముగ్గులు, ఆధునిక యుగంలో అపార్ట్‌మెంట్ గదుల్లో నివాసాలు ఉండాల్సి వస్తుంది. కనీసం కొత్త సంవత్సరం, సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకొని మహిళలు ముగ్గులు వేయాలి. ఇది మన సంప్రదాయ ఆచారాల్లో ఓ ప్రధాన భాగం.

– వనమా ద్రాక్షాయిని, అధ్యాపకురాలు, సూర్యాపేట

ముగ్గులు.. మన సంస్కృతి.. విధిగా పాటిద్దాం



ముగ్గులేయడం మన సంస్కృతి. దీన్ని మనం విధిగా పాటిద్దాం. మన ప్రకృతిని, దాని విశిష్టతలను, మన సంప్రదాయాలను ముగ్గులు తెలుపుతాయి. ముగ్గులేయడం మహిళలకు ఇష్టమైన వ్యాపకం. దీన్లో బోలెడన్ని రకాలుంటాయి. చూస్తే వచ్చేవి కొన్ని ఉంటే, చెప్తే వచ్చేవి కొన్ని ఉంటాయి. అంతేగాక సొంత ఆలోచనలతో కూడా కొత్తవి సృష్టిచవచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే రంగవల్లుల్ని తీర్చిదిద్దడంలో మహిళల సృజనాత్మకత బయటపడుతుంది. జీషాపింగ్ మహల్ సహకారంతో ప్రతి యేటా పట్టణంలోని పలు సంస్థలు నిర్వహిస్తున్న పోటీలకు చక్కటి బహుమతులు అందజేస్తారు.

– గండూరి పావని, కౌన్సిలర్, సూర్యాపేట
















చిలుకా క్షేమమా..!

చిలుకమ్మా చిటికేయంగా.. రామ్మా చిలుకమ్మ.. పచ్చని చిలుకలు తోడుంటే.. పాటల చరణాలు గుర్తుకొస్తున్నాయి కదూ.. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గాంధీపార్కులోని ఓ చెట్టుపై రామ చిలుకలు సాయంకాలం వేళ ఇలా సందడి చేస్తూ చూపరులను ఆకట్టుకున్నాయి.

– ఫొటోలు : పి.సైదిరెడ్డి, ఫొటోగ్రాఫర్, నమస్తే తెలంగాణ

NEET MODEL PAPER

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

Continue From Dec 30th (2017)

24) **(A):** Chloroplast, mitochondria and peroxisomes are not considered as a part of the endomembrane system
(R): Function of chloroplast , mitochondria and peroxisomes are not coordinated with ER, golgi complex , lysosomes and vacuoles
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true , but R is false
4) If both A & R are false

25) Read the following statements and find out the incorrect statement
1) Palmitic acid is saturated while arachidonic acid is unsaturated fatty acid
2) Monoglycerides, diglycerides and triglycerides are lipids having both glycerol and fatty acids
3) Saturated fatty acids have one or more C=C double bonds while unsaturated fatty acids are with-out double bonds
4) Fat and oils are differentiated on the basis of melting point

26) Find the incorrect matching
1) Essential oils- Lemon grass oil
2) Terpenoids-Monoterpenes , diterpenes
3) Polymeric substances- Rubber, gums, nucleotides
4) Pigments- Carotenoids, anthocyanins

27) Glycosidic bond is formed between
1) Carbon and oxygen atoms of two adjacent monosaccharides
2) Carbon and hydrogen atoms of two adjacent monosaccharides
3) Hydrogen and oxygen atoms of two adjacent monosaccharides
4) Two carbon atoms of two adjacent monosaccharides

28) The key features of metaphase are
1) Spindle fibers attach to kinetochores of chromosomes
2) Chromosomes are moved to spindle equator and get aligned along metaphase plate
3) Splitting of centromere
4) Both 1 &2

29) Select the correct option

	II
a) Synapsis	1) Anaphase-II
b) Synthesis of RNA and protein	2) Zygotene
c) Action of enzyme recombinase	3) G2 – phase
d) Centromeres do not separate but chromatids move towards opposite poles	4) Anaphase -I
	5) Pachyte

1) a-1,b-2,c-5,d-4
2) a-2,b-3,c-4,d-5
3) a-2,b-1,c-3,d-4
4) a-2,b-3,c-5,d-4

30) Meiosis is evolutionary significant because it result in
1) Genetically similar daughters
2) Four daughter cells
3) Eggs and sperms 4) Recombinations

31) Once water is absorbed by the root hairs, it can move deeper into root layers by two distinct pathways
1) One is xylem & second in phloem
2) One is active & second is passive
3) One is apoplast & second is symplast
4) One is tracheid & second is vessel

32) Nitrification is done in two steps. In first step NH3 is converted into nitrite and in second step nitrite is converted into nitrate by
1) Nitrosomonas & Nitrococcus respectively
2) Nitrosomonas & Nitrobacter respectively
3) Nitrococcus & Nitrobacter respectively
4) Both 2 & 3

33) The evidence that during photosynthesis oxygen comes from water
1) Photosynthetic bacteria employ H2S & CO2 to form carbohydrates , water and sulphur
2) Isolated illuminated chloroplasts release oxygen if provided with potassium ferrocyanide
3) Isotopic 180 provided as H2 180 appears as 1802 liberated in photosynthesis
4) All the above

34) CAM plants do not show photorespiration due to
1) Keeping stomata closed during day time
2) Using PEP carboxylase
3) Fixing CO2 into organic acid in night and releasing Co2 during day
4) Performing Calvin cycle at night

35) How many molecules of NADH are produced when four molecules of phosphoglyceraldehyde are converted into four molecules of pyruvate ?
1) 2 2) 6 3) 8 4) 4

36) Interfascicular cambium and cork cambium are able to divide and produce cells that once again lose the capacity to divide but mature to perform specific function. This phenomenon is called
1) Differentiation
2) Dedifferentiation
3) Redifferentiation
4) Heterophylly

37) Vermiform appendix is part of
1) Reproductive system
2) Alimentary canal
3) Vascular system
4) Nervous system

38) Which group of three of following statements (1-5) contains all the three statements regarding beriberi ?
1) A crippling disease prevalent among the native population of Africa
2) A deficiency disease caused by lack of thiamine
3) A nutritional disorder in infants and young children
4) Occurs in those countries where the staple diet is polished rice
5) The symptoms are pain from neuritis, paralysis muscle wasting, progressive oedema, mental deterioration and finally heart failure
A) 2,4,5 B) 1,2,4 c) 1,3,5 D) 2,3,5

39) Gaseous (O2 & CO2) exchange between alveoli and blood, and blood and tissues takes place by
A) Simple diffusion
B) Facilitated diffusion
C) active transport
D) All of the above

40) Match the columns I & II and choose the correct combination from the options given

Column I	Column II
a) Eosinophils	1) Involved ininflamma tory reaction
b) Basophils	
c) Neutrophils	2) Allergic reactions
d) Lymphocytes	3) Responsible for immune response
e) Monocytes	
	4) Phagocytic cells
	5) Gas transport

A) a-4,b-5,c-1,d-2,e-3
B)a-2,b-1,c-4,d-3,e-5
C) a-1,b-2,c-3,d-4,e-3
D) a-2,b-1,c-4,d-3,e-4

41) Match the columns I & II , and choose the correct combination from the options given

Column I	Column II
a) Superior Vena Cava	p) Carries deoxygenated blood to lungs
	q) Carries oxygenated blood from lungs
b) Inferior Vena Cava	r) Brings deoxygenated blood from lower parts of body to right atrium
c) Pulmonary Artery	
	t) Brings deoxygenated blood from upper parts of body into right atrium
d) Pulmonary Vein	

1) a-q,b-t,c-r,d-p 2) a-t,b-p,c-q,d-r
3) a-t,b-r,c-p,d-q 4) a-t,b-p,c-r,d-q

42) Match the columns

Column I	Column II
a) Uremia	1) Excess of protein level in urine
b) Haematuria	2) Presence of high ketone bodies in urine
c) Ketonuria	3) Presence of blood cells of urine
d) Glycosurria	4) Presence of glucose in urine
e) Proteinuria	5) Presence of excess urea in blood


A) a-2, b-1,c-3, d-4, e-5
B) a-3, b-5, c-2, d-1, e-4
c) a-5, b-3, c-4, d-2, e-1
D) a-5, b-3, c-2, d-4, e-1

43) The entire process of response to peripheral nervous stimulation , that occurs involuntarily, i.e without conscious effort or thought and requires the involvement of a part of CNS is called a
1) Limbic system
2) Sensory reception
3) Reflex arc 4) Reflex action

44) During transmission of nerve impulse through a nerve fiber , the potential on the inner side of plasma membrane would change
1) First negative , then positive & continue to be positive
2) First positive, then negative & continue to be negative
3) First positive, then negative & again back to positive
4) First negative , then positive & again back to negative

45) A pregnant female delivers a baby who suffer from stunted growth, mental retardation low intelligence quotient & abnormal skin.

Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad



This is the result of
1) Cancer of the thyroid gland
2) Over secretion of pars distalis
3) Deficiency of iodine in diet
4) Low secretion of growth hormone

46) The two cells at which pollen grains are discharged are
1) Larger generative cell & smaller vegetative cell
2) Larger vegetative cell & smaller body cell
3) Smaller vegetative cell & larger body cell
4) Smaller generative cell & larger vegetative cell

47) Minerals required for the germination of pollen grains on stigma are
1) Ca, B 2) Mn, Ca
3) N, S 4) Fe, Ca

48) The chemical complex which controls the chemotropic movement of Pollen tube in style is
1) K+, salts, amino acids
2) Organic acids , K+
3) Ca,B inositol sugar complex
4) Phenols & lignins

49) When pollen grains of a flower fall on the stigma of another flower of the same plant, this condition is called
1) Genetically self-pollination
2) Genetically self-pollination & ecologically cross pollination
3) Ecologically cross-pollination
4) Genetically cross-pollination and ecologically self-pollination

50) When the body of he ovule , the embryo sac, and the micropyle lie at right angles to the funiculus , the ovule is called
1) Amphitropous 2) Anatropous
3) Campylotropous 4) Hemianatropous

51) Umbilical cord suspends embryo in amniotic cavity and is attached to the midgut region of the embryo. In eutherians, this umbilical cord is formed of the stalk of
1) Yolk sac & amnion
2) Allantois & chorion
3) Yolk sac & chorion
4) Allantois & Yolk sac

52) Find the incorrect match with respect to increase in the levels of following hormones :
1) Oxytocin- Uterine contraction during labor
2) Prolactin- Lactation after child birth
3) Progesterone- Uterine contraction
4) Luteinizing hormone- Stimulates ovulation

Key

24) 1 25) 3 26) 3 27) 4 28) 4 29) 4 30) 4 31) 3 32) 4 33) 4 34) 3 35) 4 36) 3 37) 2 38) 1 39) 1 40) 4 41) 3 42) 4 43) 4 44) 4 45) 3 46) 4 47) 1 48) 3 49) 2 50) 4 51) 2 52) 3


మున్నాకు నియామక పత్రాన్ని అందజేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

షాదీఖాన కమిటీ చైర్మన్‌గా మున్నా

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : హుజూర్‌నగర్ షాదీఖాన కమిటీ చైర్మన్‌గా ఎస్‌డీ షంషుద్దీన్(మున్నా)ను నియమిస్తూ గురువారం విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ నగరపంచాయతీలో టీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కమిటీ సభ్యులుగా ముంతాజ్, జిలానీ, సిరాజుద్దీన్, మునీరుద్దీన్‌ను ప్రకటించారు. కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, గ్రంథాలయ మాజీ చైర్మన్ అల్లం ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు పిల్లి శ్రీనివాస్, తేజావత్ రవినాయక్, జడ శ్రీనివాస్, నాయకులు వల్లపుదాసు కృష్ణ, చింతకాయల రాము పాల్గొన్నారు.

స్వచ్ఛత యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి

- నగరపంచాయతీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : పట్టణ ప్రజలు తమ మొబైల్ ఫోన్లలో స్వచ్ఛత యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని నగరపంచాయతీ


మాట్లాడుతున్న నగరపంచాయతీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్


చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పట్టణంలోని 9వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చెత్తాచెదారంను చెత్త తొట్టెలలో మాత్రమే వేసి నగరపంచాయతీని శుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నర్సింహ, కౌన్సిలర్ తేజావత్ రవినాయక్, వినోద్, కనకదుర్గ, సాయికృష్ణ, నగరపంచాయతీ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నేడు శివాలయానికి కలెక్టర్ రాక

మేళ్లచెర్వు : ఫిబ్రవరిలో జరుగనున్న మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని స్థానిక శివాలయంలో ఏర్పాట్లపై కలెక్టర్ సురేంద్రమోహన్ శుక్రవారం ఉదయం సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ మేనేజర్ సత్యనారాయణ, చైర్మన్ నర్సింహారెడ్డి గురువారం తెలిపారు. ఈ సమావేశానికి అన్నిశాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని వారు కోరారు.

భూ రికార్డుల ప్రక్షాళనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : తహసీల్దార్

మఠంపల్లి : భూ రికార్డుల ప్రక్షాళనలో అధికారులు నిర్లక్ష్యం వహించినా, నిర్దేశించిన గడువులోపు ప్రక్షాళనను పూర్తి చేయలేకపోయినా వీఆర్‌ఓలపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ యాదగిరి అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీఆర్‌ఓల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో వీఆర్‌ఓలు శ్రీనివాసరావు, నర్సింహారావు, యాదయ్య, రామారావు, రమణారావు, మహేష్, మల్సూర్, కోటిరెడ్డి, రాంబాబు, నాయబ్ తహసీల్దార్ సూరయ్య, సీనియర్ అసిస్టెంట్ భవాని, సతీష్, శ్రీలత పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్ యాదగిరి


నేరేడుచర్ల : పశువుకు గాలికుంటు వ్యాధి టీకా వేస్తున్న పశువైద్యాధికారి రవినాయక్


పాలకవీడు : బొత్తలపాలెంలో గాలికుంటు వ్యాధి టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి శ్రీకాంత్

గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల పంపిణీ

నేరేడుచర్ల : పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి బి. రవినాయక్ అన్నారు. గురువారం మండలంలోని పెంచికలదిన్నె పశువైద్యశాలలో పశువులకు గాలికుంటు టీకాలు వేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యాధిసోకిన తరువాత జాగ్రత్తలు తీసుకునే దాని కంటే ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడం ఉత్తమమన్నారు. నాలుగు నెలల వయస్సు నిండిన పశువులు, జీవాలకు గాలికుంటు వ్యాధి టీకాలను వేయించాలన్నారు. ప్రతి ఆరు నెలలకు ఓ పర్యాయం క్రమం తప్పకుండా టీకాను వేయిస్తే పశువుకి గాలికుంటు వ్యాధి సోకకుండా ఉంటుందని తెలిపారు. వ్యాధి సోకిన బర్రె పాలను దూడలకు తాగించకూడదన్నారు. 27 ఆవులకు, 489 బర్రెలకు టీకాలు వేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది మురళీకృష్ణ, గోపాల మిత్రలు లింగయ్య, సైదులు, భుజంగరావు పాల్గొన్నారు.

పాలకవీడు : మండలంలోని బొత్తలపాలెంలో పశువులకు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు మండల పశు వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం లో 336, బర్రెలకు, 37 ఆవులకు, టీకాలు అందజేశామని, వ్యాధి రాకముందే నివారణ జాగ్రత్తలు తీసుకొంటే మేలు అని పాడి రైతులకు సూచించారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది వెంకన్న, వంశీ, నాగరాజు, నవీన్, మధు, దేవి పాల్గొన్నారు.


మేళ్లచెర్వు : పశువులకు చికిత్స నిర్వహిస్తున్న సిబ్బంది

మేళ్లచెర్వు : మండల పరిధిలోని హేమ్లాతండా ఆవాసం కప్పలకుంటతండా, శివబాలాజీనగర్‌తండాలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 723 పశువులకు టీకాలు వేసి చికిత్సలు నిర్వహించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది శేషగిరి, మురళి, భగవాన్ పాల్గొన్నారు.


గరిడేపల్లి : గాలికుంటు నివారణ టీకాలు పంపిణీ చేస్తున్న నాగేంద్ర

గరిడేపల్లి : పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా కా పాడేందుకు ముందస్తుగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని కల్పల్లి సర్పంచ్ యల్లావుల చంద్రమ్మ, పశువైద్యాధికారి సీహెచ్. నాగేంద్ర అన్నారు. గ్రామంలో టీకాల పంపిణీ ని వారు ప్రారంభించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ 600 పశువులకు టీకాలు పంపిణీ చేసినట్లు తెలిపా రు. అలాగే గ్రామంలో ప్రత్యేక గొర్రెల పథకంలో భాగంగా 43మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 20గొర్రెలు, ఒక పొట్టేలు చొప్పున అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమం లో ఎంపీటీసీ పసుపులేటి శ్రీదేవి, శివలింగం, ప్రాథమిక గొర్రెల కాపరుల సంఘం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ సాగి నాగేశ్వర్‌రావు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్ : ప్రభుత్వం కల్పిస్తున్న రైతు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రాధిక దేశ్‌ముఖ్ అన్నారు. మండలంలోని బూరుగడ్డలో పశువైద్య శిబిరాన్ని నిర్వహించి పశువులకు గాలికుంట నివారణ టీకాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల మేలు కోసం పశువైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ వీరారెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించడం అభినందనీయం

- డీఈఓ వెంకటనర్సమ్మ

నేరేడుచర్ల : నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ వారి సౌజన్యంతో దాతలను సమీకరించి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అదనపు తరగతుల వేళల్లో అల్పాహారం అందించడం అభినందనీయమని జిల్లా విద్యాధికారి వెంకటనర్సమ్మ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా 60రోజుల పాటు అల్పాహారం అందించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక తరగతి నేపథ్యంలో ఇంటి వద్ద తినడానికి సమయంలేక ఇబ్బంది పడుతున్న విద్యార్థుల సమస్యను గుర్తించి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఎంఈఓ వెంకన్న అభ్యర్థన మేరకు స్పందించిన లయన్స్‌క్లబ్ వారు దాతలను సేకరించి విద్యార్థులకు అందజేశారు. మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి రూ. 25వేలు, లయన్స్ క్లబ్ నేరేడుచర్ల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీరాంరెడ్డి రూ. 15 వేలు, అంజలీ ఇంగ్లీషు మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ రూ.10వేలు, రాచకొండ శ్రీనివాసరావు రూ.7500, సీహెచ్ ఉపేందర్ రూ.5వేలు అందించగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డీఈఓ చేతుల మీదుగా విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మధు, కందిబండ శ్రీనివాస్, సీతారాంరెడ్డి, సుంకరి క్రాంతికుమార్, దొండపాటి అప్పిరెడ్డి, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, దీప్లానాయక్, వెంకటనర్సయ్య, ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ వెంకటనర్సమ్మ

ఇంటి పన్ను వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

హుజూర్‌నగర్‌టౌన్ : మండలంలోని గోపాలపురంలో ఈఓపీఆర్డీ విజయశ్రీ ఆధ్వర్యంలో గురువారం ఇంటి పన్నుల వసూళ్లకు స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పన్నులపై అవగాహనకు స్పెషల్‌డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సకాలంలో పన్నులు చెల్లించి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు విజయలక్ష్మీ, శ్రీవిద్య, ఉపేందర్, సత్యనారాయణరెడ్డి, గిరిజాకుమారి, సతీష్, సందీప్ పాల్గొన్నారు.


గోపాలపురంలో ఇంటి పన్నులు వసూలు చేస్తున్న ఈఓపీఆర్డీ విజయశ్రీ, కార్యదర్శులు

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి, గోపాలపురం ఆంజనేయస్వామి ఆలయాల్లో ధనుర్మాస పూజలను గురువారం ఘనంగా నిర్వహించారు. వేకువజామున స్వామివారికి సేవాకాలం, తిరుప్పావై పఠనం, విశేష పూజలు నిర్వహించారు. గోపాలపురం ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయాలలో స్వామివారికి, అమ్మవారికి పల్లకిసేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ లక్ష్మణ్‌రావు, పాలకవర్గ సభ్యులు యరగాని రామస్వామి, రాగం లింగయ్య, యరగాని పూర్ణ, గువ్వల అయోధ్య, నందిగామ రాములు, అర్చకులు ముడుంబ శ్రీనివాసచార్యులు, హరీషాచార్యులు పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : మండల కేంద్రంలోని వేంకటేశ్వర, రామాలయాలతో పాటు మండలంలోని వైష్ణవాలయాలలో ధనుర్మాస వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గోదాఅమ్మవారికి తిరుప్పావై పాశురపఠనం, అభిషేకాలు, అర్చనలు తదితర పూజలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా వెంకటేశ్వరస్వామికి తిరుప్పావడసేవ జరిగింది. కార్యక్రమంలో అర్చకులు సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, ప్రసాదాచార్యులు, భానుకిరణ్‌శర్మ, శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌టౌన్ : పూజల్లో పాల్గొన్న భక్తులు

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : అనుకున్న పనులు సమయానికి పూర్తి కాకపోవటం లేదా అనుకోని అడ్డంకులు రావటం వలన మానసికంగా చికాకుకు, కలతకు లోనవుతారు. మీ స్నేహితుల కారణంగా సమస్య కొంత తగ్గుతుంది. మీ పిల్లల ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. ఆర్థిక సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

వృషభం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఇతరుల విషయాలలో జోక్యం చేసుకుని అవమానం పాలవకండి.

మిథునం మీ మనసు, ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనాలోచిత నిర్ణయాల కారణంగా ఆత్మీయులతో వివాదాలు ఏర్పడటం కానీ, వారి కోపానికి గురవటం కానీ జరగవచ్చు. ఉద్యోగం , పని విషయంలో నిర్లక్ష్యం చేయకండి. మీ బంధువులలో ఒకరి నుంచి అనుకోని సాయాన్ని పొందుతారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఆర్థిక విషయాలు పెద్దగా అనుకూలించవు.

కర్కాటకం : ఇతరులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. మీ మాటతీరు కానీ, వ్యవహార శైలికానీ ఎదుటివారిని ఇబ్బంది పెట్టే అవకాశముంది. వివాదాల్లో తలదూర్చకండి, దాని కారణంగా మీ ఆత్మీయులు దూరమయ్యే అవకాశముంటుంది. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది.

సింహం : మీ స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారు. మీ జీవితభాగస్వామి మీకు అనుకోని బహుమతి అందించే అవకాశమున్నది. ఉద్యోగ విషయంలో సామాన్యదినం. ఎక్కువసేపు ఇంటిలో ఉండాలని, కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు.

కన్య : ఈ రోజు ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. ఖర్చులు పెరిగే అవకాశముంటుంది. మీ కుటుంబ సభ్యుల కొరకు లేదా విలువైన వస్తువులు కొనుగోలు చేయటం కొరకు ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తారు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. మీ మాట కారణంగా ఇబ్బందులు వచ్చే అవకాశముంటుంది.

తుల : ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. అనుకోని విధంగా డబ్బురావటం కానీ, లేదా మిత్రులు, బంధువుల ద్వారా ఆర్థిక సహాయం అందటం కానీ జరుగుతుంది. మీరు తలపెట్టిన పనులు సులువుగా పూర్తి చేయగలుగుతారు. ఉద్యోగంలో కానీ వ్యాపారంలో కానీ అనుకోని శుభపరిణామాలుంటాయి.

వృశ్చికం : మీ వ్యాపార లేదా ఉద్యోగ సంబంధ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. అలాగే విదేశీయానం గురించి కానీ, ఉద్యోగంలో మార్పు గురించి కానీ మీరు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్థి సంబంధ వ్యవహారాలకు, పై అధికారులను కలవటానికి అనుకూల దినం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

ధనుస్సు : దూరప్రదేశం నుంచి వచ్చిన మిత్రులను కానీ, చిన్ననాటి మిత్రులను కానీ కలుసుకుంటారు. అలాగే విదేశీయానానికి సంబంధించి ఒక ముఖ్యసమాచారాన్ని అందుకుంటారు. పని ఒత్తిడి కారణంగా అలసటకు గరవుతారు. అనుకోని ఖర్చులు అవుతాయి. ఆధ్యాత్మిక క్షేత్రదర్శనం చేసుకుంటారు.

మకరం : చేపట్టిన పనుల్లో అనుకోని ఆటంకాలు ఎదురవుతాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. మానసికంగా ఒత్తిడికి లోనవుతారు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. అపార్థాల కారణంగా బంధువులతో వివాదాలు ఏర్పడతాయి. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మీ పిల్లల గురించి శుభవార్త వింటారు.

కుంభం : ఈ రోజు మీ వృత్తికి సంబంధించిన ఒప్పందాలు పూర్తి చేస్తారు. కొత్త ప్రాజెక్టులు కాంటాక్టులు పూర్తి చేస్తారు. మీ వ్యాపార భాగస్వామితో వ్యవహారం చేసేటప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర అపోహలకు తావివ్వకండి. మీ జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలో అనుకూల ఫలితాలు ఏర్పడతాయి.

మీనం : ఈ రోజు మీరు చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. ఆవేశానికి, అత్యుత్సాహానికి పోకుండా పనులు పూర్తి చేయండి. మీ పై అధికారులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్త అవసరం. మీ ఆరోగ్యం మెరుగుపడుతుంది. బ్యాంకు లేదా వ్యక్తుల నుంచి రావలసిన ఆర్థిక సహాయం అందుతుంది.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

నేటి నుంచి 10 వరకు ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం

జిల్లాల స్థాయి ఫొటోగ్రాఫర్స్ క్రికెట్ పోటీలు

మరిపెడ, నమస్తే తెలంగాణ (మహబూబాబాద్) : ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల స్థాయి ఫొటో గ్రాఫర్స్ క్రికెట్ పోటీలను నేటి నుంచి ఈ నెల 10వ తేదీ వరకు మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లాలోని ఇండెన్ గ్యాస్ గోదాం ఎదురుగా ఉన్న ఔట్ ప్లేగ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్నట్లు పోటీల నిర్వాహకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటో గ్రాఫర్స్ కార్యవర్గ సభ్యులు ఎస్కే ఫకృద్దీన్, మరిపెడ మండల బాధ్యులు భద్రునాయక్ తెలిపారు. గురువారం ఫకృద్దీన్, భద్రు స్థానిక ఆర్అండ్‌బీ విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మరిపెడబంగ్లాలోని ఇండెన్ గ్యాస్ గోదాం ఎదురుగా ఉన్న ఔట్ ప్లేగ్రౌండ్స్‌లో జరిగే ఈ పోటీలను శుక్రవారం డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదె లింగమూర్తి ప్రారంభిస్తారన్నారు. ఈ పోటీల కోసం ఇప్పటికే ఈ మూడు జిల్లాల నుంచి 20కి పైగా జట్లు ఎంట్రీ నమోదు చేసుకున్నాయని తెలిపారు. గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ. 10వేల 116, ద్వితీయ బహుమతి రూ.5, 116 నగదు పారితోషికంతో పాటు మెమొంట్లను అందచేస్తున్నట్లు చెప్పారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన బ్యాట్స్‌మెన్, బౌలర్లకు వ్యక్తిగత బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ క్రికెట్ పోటీల కోసం పిచ్, ప్లేగ్రౌండ్స్‌ను నిర్వాహకులు ఇప్పటికే సిద్ధం చేశారు. ఈ సమావేశంలో స్థానిక ఫొటో గ్రాఫర్స్ జాటోతు నరేశ్, నర్సయ్య, లింగన్న, అభి, అజ్మీరా నరేశ్, చంటి, రఘు, దశరథ, ఎల్‌వీ రమణ, గుగులోతు రవి తదితరులు ఉన్నారు.

మాస్టర్స్ అథ్లెటిక్స్ అదుర్స్

తొలిరోజు ఉత్సాహంగా పోటీలు


మార్చ్ పాస్ట్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న ఢిల్లీలో అధికార ప్రతినిధి వేణుగోపాలచారి, విప్ నల్లాల ఓదెలు, తదితరులు

రామకృష్ణాపూర్ : మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌లోని ఠాగూర్ స్టేడియంలో 4వ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు గురువారం పండుగలా ప్రారంభమయ్యాయి. జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే పోటీలకు హైదరాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి, మహబూబాబాద్, మేడ్చల్, నల్లగొండ, పెద్దపల్లి, సిరిసిల్ల, మెదక్, సంగారెడ్డి, వరంగల్, వరంగల్‌రూరల్, కరీంనగర్, ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లా నుంచి సుమారు 600 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఢిల్లీలో అధికార ప్రతినిధి ఎస్. వేణుగోపాలచారి, ప్రభుత్వ, ఎమ్మెల్యే, జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ నల్లాల ఓదెలు, ఎమ్మెల్సీ పురాణం సతీష్, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. క్రీడాకారులతో స్టేడియం వేడుకలా మారింది.

మునగాల పరగణాలో సెంట్లను కుంటల్లోకి మార్చాలి


రికార్డులు పరిశీలిస్తున్న జేసీ సంజీవరెడ్డి

నడిగూడెం : జిల్లాలో మునగాల పరగణాలోని 29 గ్రామాలు సెంట్లలో ఉండగా నడిగూడెం మండలంలోని 10 గ్రామాల్లో సెంట్లుగా ఉన్న భూముల లెక్కలను కుంటల్లోకి మార్చాలని జేసీ సంజీవరెడ్డి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఆయన రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహణీ నకల్లలో ఎక్కడైనా దిద్దినట్లు ఉంటే తప్పని సరిగా అక్కడ వీఆర్ఓ సంతకం చేయాలన్నారు. కంపూటర్‌లోనే కాకుండా మ్యాన్యువల్ రికార్డులు పక్కాగా తప్పులు లేకుండా ఉండాలన్నారు. ఫారెస్టు భూములు 26 346, వక్ఫ్ బోర్డు భూములు 615 ఎకరాలు ఉన్నాయని తెలిపారు.190 సర్వే నెంబర్ గల భూములను పరిశీలించి పూర్తి చేస్తామన్నారు. టీం లీడర్లు పొద్దుపోయే దాకా అయిన పని చేసి రికార్డులు పూర్తి చేసి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆర్డీఓ బిక్షునాయక్, తహసీల్దార్ శ్రీనివాసశర్మ , సిబ్బంది పాల్గొన్నారు.

నాటక సంస్థపై పరిశోధన అభినందనీయం : కలెక్టర్


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

నీలగిరి : నల్లగొండ కోమలి కళాసమితితోపాటు జిల్లా నాటక సంస్థలపై పరిశోధన వ్యాసాన్ని పుస్తక రూపంలో తెచ్చి ఎంపిల్ పొందడం అభినందనీయమని కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ అన్నారు. కోమళి కళాసమితిపై హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయ విద్యార్థి మారయ్య రచించిన పుస్తకాన్ని గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణలో నాటక రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో డీపీఆర్వో నాగార్జున, విద్యార్థి మారయ్య, కోమళి కళా సమితి సభ్యులు పి. రఘుపతి, ఎంఎల్ నర్సింహారావు, పౌండర్ ప్రెసిడెంట్ బక్క పిచ్చయ్య, జి.ఎల్లయ్య, శ్రీకాంత్‌బాబు తదితరులున్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి: కలెక్టర్

నీలగిరి : డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ బంగ్లాలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఇళ్ల నిర్మాణానికి ఇసుక ఇబ్బంది లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. మొదటి ఫేజ్‌లో మంజూరైన గృహాలను త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. మొదటి ఫేజ్‌లో మంజూరైన గృహాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. టెండర్లు పిలవని గృహాలకు వెంటనే టెండర్లు ఫైనల్ చేయాలని, 2వ విడత మంజూరైన గృహాలకు భూసేకరణ పూర్తి చేసి టెండర్లను పిలవాలని కలెక్టర్ సూచించారు. నియోజక వర్గాల వారిగా డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం టెండర్ల ఆహ్వానం, భూసేకరణ తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, ఎస్పీ భాస్కర్‌రావు, మైనింగ్ ఏడీ సురేందర్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి ఈఈలు , విద్యుత్ శాఖ డీఈ పాల్గొన్నారు.

ఇంట్రా విలేజి పైపులైన్లను ఏర్పాటు చేయాలి

మిషన్ భగీరథ ద్వారా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు మంచినీరు అందించే విధంగా ఇంట్రావిలేజి పైపులైన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ సూచించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ, ఇంట్రావిలేజి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వశాఖలు, కార్యాలయాలు, పాఠశాలలు, వసతి గృహాలు, దవాఖానలు, పశువుల దవాఖానలకు మంచినీరు అందించే విధంగా గ్రామాల్లో, మండలాల్లో పైపులైన్లు వేయాలని సూచించారు. మిషన్ భగీరథ ఎస్ఈ మధుబాబు, ఆర్ డబ్ల్యూ.ఎస్ ఈఈ పాపారావు, హౌజింగ్ పీడీ రాజ్‌కుమార్,ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పి. నరోత్తమ్‌రెడ్డి, కె. లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

రెవెన్యూ రికార్డులు పరిశీలించిన కలెక్టర్

భూ రికార్డుల ప్రక్షాళన పూర్తయిన తర్వాత రికార్డులను కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పరిశీలించారు. వివిధ మండలాలకు చెందిన భూ రికార్డులను కలెక్టరేట్ సిబ్బంది తనిఖీ చేశారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించి ఆన్‌లైన్ పహాణి, మ్యాన్‌వల్ పహానిలు ఒకే విధంగా ఉన్నా యో లేవో భూరికార్డులన్ని సక్రమంగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో ఖీమ్యా నాయక్, కలెక్టర్ ఏవో మోతీలాల్, సూపరింటెండెంట్ చంద్రవదన, సిబ్బంది పాల్గొన్నారు.



మిషన్ భగీరథ, ఇంట్రావిలేజి పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, హాజరైన అధికారులు

గొర్రెల పంపిణీలో జిల్లా ప్రథమ స్థానం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ప్రథమ స్థానంలో ఉందని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. కలెక్టర్ గురువారం తన చాంబర్‌లో పంచాయతీ అధికారులు, పశు వర్ధక శాఖ అధికారులు, అంగడి గుత్తేదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలు మార్కెట్‌కు వస్తే వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. చెవి పోగులున్న గొర్రెలు కాని, చెవులకు రంధ్రాలు ఉన్న గొర్రెలు, చెవికి కోతలు ఉన్న గొర్రెలు వస్తే ఆ గొర్రెలు లబ్ధిదారులకు ఇచ్చినట్లు గుర్తించాలన్నారు. జిల్లాలో గొర్రెలు ఎక్కడా రీసైక్లింగ్ చేసి రీసేల్ చేసేందుకు ప్రయత్నించేవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలన్నారు. సమావేశంలోజిల్లా పంచాయతీ అధికారి అడ్డాల శ్రీకాంత్, పశు సంవర్ధకశాఖ జేడీ రమేష్, జిల్లా పంచాయతీ అధికారులు అంగడి గుత్తేదారులు, తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి ఆలయంలో శ్రీవారికి నిత్యపూజలు

యాదగిరిగుట్ట టౌన్ : యాదాద్రి శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో గురువారం శ్రీవారికి నిత్యపూజలు జరిగాయి. ఉదయం బాలాలయంలో శ్రీవారిని అభిషేకించి అర్చనలు చేశారు. మండపంలో అష్టోత్తర పూజలతో పాటు హోమం నిర్వహించారు. బాలాలయంలో కల్యాణ మూర్తులను ఊరేగించి నిత్య కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన పర్వత వర్దనీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఉపాలయంలో శివునికి అభిషేకం, అర్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాత లక్ష్మీ నరసింహస్వామివారి సన్నిధిలో భక్తుల సందడి నెలకొంది. రద్దీ కారణంగా కొండపైకి వాహనాలను అనుమతి నిరాకరించిన పోలీసులు భక్తుల సౌకర్యార్థం కొండ కింద తులసీ వనంలో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు.

ఇక ప్రతీ లెక్క పక్కాగా..

- అంగన్‌వాడీల్లో బయోమెట్రిక్
- వేలిముద్ర పడితేనే లబ్ధిదారులకు సరుకులు, పౌష్టికాహారం
- ఇక అంగన్‌వాడీ కేంద్రాలకు జియోట్యాగింగ్
- ఈ నెల నుంచి అమలుకు సన్నాహాలు



హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : అంగన్‌వాడీల కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం పక్కదారి పట్టకుండా ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఈ క్రమంలో బయోమెట్రిక్ విధానం అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు జిల్లాలోని 1209 అంగన్‌వాడీ కేంద్రాల్లో బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టనున్నారు. ప్రతీ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే లబ్ధిదారుల వేలిముద్రలు తీసుకుని సరుకులు పంపిణీ చేయనున్నారు. ప్రతీ రోజూ తీసుకోనుండటంతో హాజర్ శాతం తెలిసే అవకాశం ఉంటుంది. దీంతో పౌష్టికాహారం పక్కదారి పట్టకుండా అరికట్టే అవకాశాలున్నాయని అధికారులు తెలుపుతున్నారు. ఇదేగాక పట్టణాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను కనుక్కోవడానికి లబ్ధిదారులు, అధికారులు ఇబ్బందులు పడుతుండటంతో సమస్యను నివారించేందుకు ప్రతీ అంగన్‌వాడీ కేంద్రాన్ని జియో ట్యాగింగ్ చేయాలని అధికారులు నిర్ణయించారు.

సరుకులు పక్కదారి పట్టకుండా...

బయోమెట్రిక్ విధానంలో లబ్ధిదారుల వేలిముద్రలను రోజూ తీసుకోవడంతో పౌష్టికాహారం, సరుకులు పక్కదారి పట్టే అవకాశాలు తగ్గనున్నాయి. ఒక వేళ ఏదో విధంగా పక్కదారి పడితే వెంటనే బయటపడే అవకాశాలున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రధానంగా సన్నబియ్యం, కోడిగుడ్లు, కంది పప్పు, నూనె, బాలామృతం, కురుకురేలు అందిస్తున్నారు.

ట్యాబ్‌లో వేలి ముద్ర వేస్తేనే...

బయోమెట్రిక్ ద్వారా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ నేతృత్వంలో కాంట్రాక్టర్, అంగన్‌వాడీ సెంటర్లకు మొబైల్ యాప్ ద్వారా లింక్‌ను ఏర్పాటు చేయనున్నారు. ప్రతీరోజు కాంట్రాక్టర్లు ఏ సెంటర్‌కు ఎంత పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారో తదితర వివరాలను ట్యాబ్‌లలో పొందుపరుస్తారు. అంగన్‌వాడీ టీచర్లు పౌష్టికాహారాన్ని తీసుకోగానే వెంటనే ట్యాబ్‌లో వేలి ముద్ర వేయాలి. దీంతో కాంట్రాక్టర్ ద్వారా ఆ సెంటర్‌కు ఎంత పౌష్టిహాకారం వచ్చిందో ట్యాబ్‌లో నమోదువుతుంది. ఆ ట్యాబ్‌లోని వివరాలు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్, కార్యదర్శితోపాటు కాంట్రాక్టర్, అంగన్‌వాడీ టీచర్ వద్ద ఉన్న ట్యాబ్‌లలో చూసే అవకాశం ఉంది.

జియో ట్యాగింగ్‌తో...

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు పోషకాహారం సరిగా అందడం లేదన్న ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రతీ అంగన్‌వాడీ కేంద్రాన్ని జియో ట్యాగింగ్ చేయాలని నిర్ణయించింది. అంగన్‌వాడీ భవనంతోపాటు అంగన్‌వాడీ టీచర్, ఆయా, కేంద్రానికి వచ్చే చిన్నారుల ఫొటోలు తీసి అధికారులు జియో ట్యాగింగ్ చేయిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రం ఎక్కడుందో తెలియక గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అయోమయానికి గురవుతున్నారు. ఈ కేంద్రాల తనిఖీలకు వెళ్లే అధికారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు కేంద్రాలను జియో ట్యాగింగ్ చేస్తున్నారు.

కొత్త మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలు...

అంగన్‌వాడీ కేంద్రాల్లో అవకతవకలు జరుగుతున్నాయనే నేపథ్యంలో లబ్ధిదారులకు ఐరిస్ విధానం అమలు చేయనున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. అదే సమయంలో ప్రభుత్వం మరో కొత్త నిర్ణయం కూడా తీసుకోనున్నట్లు తెలుస్తోంది. జనవరి రెండో వారంలో జిల్లాలోని 1209 అంగన్‌వాడీ సెంటర్లలో కొన్నింటిని మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలుగా తీర్చిదిద్దనున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో మొత్తం 5 ప్రాజెక్ట్‌లుండగా, ఒక్కో ప్రాజెక్ట్‌కు ఒక్కో కేంద్రాన్ని మోడల్ కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు తెలుస్తోంది. గతంలో కొత్తగా నిర్మించిన వాటిలో వసతులు కల్పించి మోడల్ అంగన్‌వాడీగా రూపొందించనున్నారు. అంతేకాకుండా ప్రధాన రోడ్డు వెంట ఉన్న మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

అక్రమాలక్ చెక్...



అంగన్‌వాడీ కేంద్రాల్లో బయోమెట్రిక్ విధానాన్ని, జియోట్యాగింగ్‌ను అమలు చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దీని వల్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగే అక్రమాలకు చెక్ పడనుంది. అదే విధంగా అర్హులకు పారదర్శకంగా పౌష్టికాహారం అందనుంది. సరుకులు ఏ కేంద్రాల్లో ఎన్ని ఉన్నాయనే సమాచారం ఎప్పటికప్పుడు అందుతుంది. సెంటర్లను కనుక్కోవడం తనిఖీ అధికారులకు ఇబ్బందులుండవు.

– వీరమల్లు మున్నయ్య(జిల్లా సంక్షేమాధికారి)

వేరుశనగ కే9 రకంతో అధిక దిగుబడి

మోతె : వేరుశనగ కే9 రకంతో మంచి దిగుబడి పొందే అవకాశం ఉంటుందని గడ్డిపల్లి శ్రీ అరవిందో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత యాదగిరిరెడ్డి అన్నారు. గురువారం మోతె మండల పరిధిలోని నామవరంలో జాతీయ నూనెగింజల అభివృద్ధి పథకంలో భాగంగా వేరుశనగ పంట క్షేత్ర దినోత్సవం సందర్భంగా వేరుశనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నూనెగింజల అభివృద్ధి పథకంలో భాగంగా నామవరం గ్రామంలో 25మంది రైతులను ఎంపిక చేశామన్నారు. కే6 రకం వేరుశన ఆకు మచ్చకు గురికాగా, కే9 రకాని తెగులు రాలేదని తెలిపారు. అంతేకాకుండా కే9 రకానికి లద్దెపురుగు బెడదకూడా తక్కువగా ఉంటుందని, నీటి ఎద్దడిని తట్టుకొని గింజ లావుగా ఉంటుందని, రైతులు ఈ రకం వేరుశనగ పంటతో మంచి ఫలితాలు సాధించుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరసాని సుగుణమ్మ, నగేష్, అశోక్, రైతులు పాల్గొన్నారు.



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్త యాదగిరిరెడ్డి

అవకతవకలకు పాల్పడిన ఎస్‌ఓను సస్పెండ్ చేసిన కలెక్టర్

తిరుమలగిరి, నమస్తేతెలంగాణ : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎస్‌ఓగా పని చేస్తున్న నసీమా అవకతవకలకు పాల్పడినట్లు డీఈఓ పరిశీలనలో బయటపడడంతో జిల్లా కలెక్టర్ కె.సురేంద్రమోహన్ గురువారం ఆమెను సస్పెండ్ చేశారు. అలాగే పాఠశాలలో సీఆర్టీగా పని చేస్తున్న ఇందిరను కూడా సస్పెండ్ చేసినట్లు స్థానిక ఎంఈఓ ఐ.శాంతయ్య తెలిపారు.

ఆధునిక వ్యవసాయ విధానాలపై
అవగాహన పెంపొందించుకోవాలి



మొక్కల పెంపకం గురించి విద్యార్థులకు తెలియజేస్తున్న శాస్త్రవేత్త లవకుమార్

గరిడేపల్లి :ఆధునిక వ్యవసాయ విధానాలపై విద్యార్థులు అవగాహనను పెంపొందించుకోవాలని కేవీకే శాస్త్రవేత్త లవకుమార్ అన్నారు. మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గల కేవీకే క్షేత్రాలను గురువారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి పర్యావరణం, వ్యవసాయంలో అవలంబించాల్సిన విధానాలు, నూతన సాంకేతిక అంశాల గురించి ఆయన వివరించారు. ప్రస్తుతం పర్యావరణంలో అనేక మార్పులు సంభవించి జలాలు, భూమి, గాలి కలుషితమై పంటల దిగుబడులను తగ్గించడమే కాకుండా జీవరాశి ఆరోగ్యంపై సైతం తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయన్నారు. సహజ వనరులను సద్వినియోగం చేసుకునే విధానాలపై అవగాహనను పెంపొందించుకోవడం తప్పనిసరి అన్నారు. అనంతరం విద్యార్థులు కేవీకేలోని వర్మీకంపోస్ట్ తయారీ, జీవన ఎరువుల తయారీ, వాడకం, అజోల్లా సాగు, పుట్టగొడుగుల పెంపకం, పట్టు పురుగుల పెంపకం, ఔషధ మొక్కల పెంపకం, చేపల పెంపకాలను పరిశీలించి వాటికి సంబంధించిన సమాచారాన్ని శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు జి.నర్మద, ఎం.రంగారెడ్డి, సుగంధి, సురేష్, లక్ష్మీ, అధ్యాపకులు వెంకటరమణ, రోశయ్య, 48మంది విద్యార్థులు పాల్గొన్నారు.

స్కూళ్లు, హాస్టళ్లకు..
నేరుగా సన్నబియ్యం

- గోదాముల నుంచి పంపనున్న అధికారులు
- అక్రమాలకు అడ్డుకట్ట..మెరుగుపడనున్న భోజనం
- ఇప్పటికే జిల్లాలో అమలు

కోదాడ, నమస్తే తెలంగాణ : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సరఫరా అవుతున్న సన్నబియ్యం పంపిణీలో పలు అక్రమాలు చోటుచేసుకుంటున్నట్లు అధికారులు గుర్తించారు. దొడ్డుబియ్యాన్ని సన్నబియ్యంగా మార్చి సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ విధానంలో ఇక మీదట రేషన్ డీలర్ల పాత్ర ఉండదు. పాఠశాలలు, వసతి గృహాల బాధ్యులు సన్నబియ్యాన్ని నల్లబజారుకు తరలించకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

బియ్యం మార్పిడి

జిల్లాలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మొత్తం 975 ఉండగా అందులో 69,384 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వం వీరికి సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. ప్రతినెలా పాఠశాలల వసతి గృహాలకు సన్నబియ్యం సరఫరా చేస్తున్నారు. అయినా అన్నం సరిగ్గా ఉడకకపోవడంతో విద్యార్థులు తినలేకపోతున్నారు. దీనికి కారణం బియ్యం నాసిరకం ఉండడమేనని అధికారులు భావించారు. ఇక నేరుగా సన్నబియ్యం సరఫరా కానుండడంతో మధ్యాహ్న భోజనం నాణ్యత పెరగనున్నది.

గోదాముల నుంచి వసతి గృహాలకు పంపిణీ...

జిల్లాలో ఎస్టీ బాలుర హాస్టల్స్ 8 ఉండగా 1540 మంది విద్యార్థులు, ఎస్టీ బాలికల హాస్టల్స్ 5 ఉండగా 1340 మంది విద్యార్థులు, బీసీ బాలుర హాస్టల్స్ 14 ఉండగా 1407 మంది విద్యార్థులు, బీసీ బాలికల హాస్టల్స్ 11 ఉండగా 1288 మంది విద్యార్థులు, ఎస్సీ బాలుర హాస్టల్స్ 9 ఉండగా 3261 మంది విద్యార్థులు, ఎస్సీ బాలికల హాస్టల్స్ 2 ఉండగా 581 మంది విద్యార్థులు, మైనార్టీ హాస్టల్స్ 2 ఉండగా 240 మంది విద్యార్థులు, జూనియర్ కళాశాలలు 6 ఉండగా 740 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రస్తుతం వీటన్నింటికి గోదాముల నుంచి బియ్యం పంపిణీ అవుతున్నాయి. దీనితో అక్కడ అక్రమాలు చోటుచేసుకుంటున్నట్లు గుర్తించిన అధికారులు నేరుగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. అధికారులు వాహనాల ద్వారా నేరుగా పాఠశాలలు, హాస్టళ్లకు బియ్యం పంపిణీ చేస్తున్నారు.ఈ పరిణామంతో అక్రమాలకు చెక్ పడనుండడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుంది.

తగ్గనున్న రవాణా భారం ...

బియ్యాన్ని రేషన్ దుకాణాల నుంచి తెచ్చుకునేందుకు రవాణా ఖర్చులను భరించాల్సి వచ్చేది. దీంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వసతి గృహాలు, పాఠశాలలకు నేరుగా సన్నబియ్యం పంపిణీ చేయనుండడంతో రవాణా ఖర్చులు తప్పడంతో పాటు అక్రమాలకు చెక్‌పడనుంది. ఒకచోట నుంచి మరొకచోటుకు బియ్యం తరలించే సమయంలోనే అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, ఇక నుంచి వీటికి అడ్డుకట్ట పడడం ఖాయం.

పారదర్శకత కోసమే..

పారదర్శకత కోసమే మార్పులు చేపట్టాం. పాఠశాలలు, హాస్టళ్లకు నేరుగా బియ్యం సరఫరా చేస్తే ఇబ్బందులు ఉండదని ప్రభుత్వం భావించింది. గతంలో రేషన్ దుకాణాల ద్వారా సరఫరా అయ్యేవి. ఈ క్రమంలో అవకతవకలు జరిగేవి. అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టాం.

– అనురాధ, జిల్లా పౌరసరఫరాల అధికారిణి

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం- ఏ/సి, ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

11.00, 2.15, 6.00, 9.15PM

మహాలక్ష్మి కాంప్లెక్స్- కొత్తపేట 11,15AM
స్వప్న 35 ఎంఎం ఏ/సి- ఆబిడ్స్ 11,30 AM
శ్రీనివాస 70 ఎంఎం ఏ/సి- ఉప్పల్ 11.15 AM
గెలాక్సీ 70 ఎంఎం ఏ/సి- టోలిచౌకి 11.00AM
రాఘవేంద్ర కాంప్లెక్స్- మల్కాజ్‌గిరి 11.15AM

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30 AM

సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50 AM

విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 5.30 PM

పరమేశ్వర్ 70 ఎంఎం ఏ/సి- షాద్‌నగర్
తిరుమల 70 ఎంఎం ఏ/సి- నిర్మల్
వెంకటేశ్వర 70 ఎంఎం ఏ/సి- మంచిర్యాల
నర్తకి 70 ఎంఎం ఏ/సి- ఖమ్మం
కృష్ణకళ 70 ఎంఎం ఏ/సి- జనగాం
శ్రీ కృష్ణ టాకీస్ 70 ఎంఎం ఏ/సి- సత్తుపల్లి
శివశక్తి టాకీస్ 70 ఎంఎం ఏ/సి- తాండూర్

SRI VENKATESHWARA FILMS RELEASE

విజయవంతమైన 2వ వారం



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.30 PM, 9.45 PM

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శివపార్వతి 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30

జిపిఆర్-కూకట్‌పల్లి 4.20
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.35, 10.30
M CUBE - అత్తాపూర్ 1.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15
సినీప్లానెట్ - కొంపల్లి 1.30
సినీటౌన్ - మియాపూర్ 9.15
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 4.30

ఆరాధన - తార్నాక 11.00, 2.00, 6.00, 9.00
నర్తకి 70ఎంఎం- అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
రుక్మిణి - పటాన్‌చెరువు 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీనివాస 70ఎంఎం- ఉప్పల్ 2.00, 6.00, 9.00PM
విజేత - బోరబండ 11.00, 2.00, 6.00, 9.00
శారద - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
జ్యోతి - ఐడిపిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
వెంకటసాయి - కీసర 11.00, 2.00, 6.00, 9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00

మరియు మీ అభిమాన థియేటర్లలలో.... ASIAN ENTERPRISES

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

11.00, 2.15, 5.45, 9.15

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45
ASIAN రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా

రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా

వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా

తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా

విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా

తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా

వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా

సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా

సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా

పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

మత్స్యకారుల అభివృద్ధే
ప్రభుత్వ లక్ష్యం

- వారి జీవనోపాధికి వృత్తి నైపుణ్య శిక్షణ
- కలెక్టర్ సురేంద్రమోహన్
- టేకుమట్ల, పిల్లలమర్రి చెరువుల పరిశీలన

సూర్యాపేటరూరల్ : మత్స్యకారుల ఆదాయం పెంచి, వారిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కె.సురేంద్రమోహన్ అన్నారు. సూర్యాపేట మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలోని ఊర చెరువు, పిల్లలమర్రి గ్రామంలోని శివ సముద్రం చెరువును గురువారం సందర్శించి మత్సకారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెరువుల్లో పోసిన చేపల వల్ల మత్స్యకారులకు ఆదాయం రెట్టింపు అయిందన్నారు. జిల్లాలో మత్స్యకారుల పనిముట్ల కోసం రూ.4.55 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. ఈ నిధులతో మత్సకారులకు పడవలు, వలలు అందించనున్నట్లు వివరించారు. మత్సకార సొసైటీ సభ్యులకు గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్రం, కోదాడ మండలంలోని వాయిల సింగారం, పాలేరులో ప్రత్యేక శిక్షణ అందించాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. మత్సకారుల సొసైటీ సభ్యులు క్రమం తప్పకుండా రికార్డులలో వివరాలు నమోదయ్యేలా చూసుకోవాలని సూచించారు. గత సంవత్సరం టేకుమట్ల గ్రామంలోని ఊర చెరువులో 96వేల చేప పిల్లలను విడుదల చేశామని, వాటి అమ్మకంతో సొసైటీ సభ్యులకు రూ.5లక్షల అదనపు ఆదాయం వచ్చిందన్నారు. అధేవిధంగా పిల్లలమర్రి శివసముద్రం చెరువులో 1.60 లక్షల చేప పిల్లలను పోసినట్లు చెప్పారు. ఈ సంవత్సరం 1.90లక్షల చేప పిల్లలను పోసినట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మత్సకారులను దృష్టిలో ఉంచుకొని వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్సశాఖ అధికారిణి సౌజన్య, సర్పంచులు సోమగాని లింగస్వామి, కోల సైదమ్మ, మత్సకారుల సొసైటీ సంఘం అధ్యక్షులు దిండిగాల సైదులు, తూటిపెల్లి రమేష్, నాయకులు ఈదుల యాదగిరి, అనిల్, వెంకన్న, శంకర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



టేకుమట్లలో మత్స్యకారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సురేంద్రమోహన్

పకడ్బందీగా 'పది' పరీక్షలు నిర్వహిస్తాం : డీఈఓ

నేరేడుచర్ల : పదో తరగతి పరీక్షల్లో ఎలాంటి మాస్ కాఫీయింగ్‌కు తావు లేకుండా పారదర్శకంగా, పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా విద్యాధికారి వెంకటనర్సమ్మ తెలిపారు. నేరేడుచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలోని 2332 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలుండగా 13,800 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హజరవుతున్నారన్నారు. వీరి కోసం 63 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గత సంవత్సరం వచ్చిన ఉత్తీర్ణతాశాతాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం ఒక ప్రణాళిక ప్రకారం డిసెంబర్ 31 నాటికే సిలబస్‌ను పూర్తి చేసినట్లు తెలిపారు. జనవరి 9 నుంచి ప్రతి రోజూ ఒక సబ్జెక్ట్‌పై ప్రత్యేక తరగతులు నిర్వహించి రెండు విడతలుగా గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తామన్నారు. వాటి ఫలితాలను జిల్లా కలక్టర్‌కు నివేదిక అందించడంతో పాటు వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. పదో తరగతి పరీక్షలో ఎటువంటి మాస్ కాపీయింగ్ లేకుండా ఈ యేడాది 90శాతం ఉత్తీర్ణతను సాధించడమే లక్ష్యం అన్నారు. ఈ మేరకుం ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించి వారికి తగు సలహాలు, సూచనలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై ఇప్పటి వరకు ఎటువంటి ఆదేశాలు రాలేదని, పరీక్షల సమయానికి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నడుచుకుంటామని తెలిపారు. కంప్యూటర్ విద్యను బోధించేందుకు ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించడం లేదని, గతంలో ఉన్న వారికే శిక్షణ ఇచ్చామన్నారు. పాఠశాలల్లో కంప్యూటర్లు మరమ్మతులకు నోచక అందుబాటలో లేవని, వివిధ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల కొరత ఉందని విలేకరులు డీఈఓ దృష్టికి తీసుకరాగా ప్రధానోపాధ్యాయుల గ్రాంటు నుంచి మరమ్మతులు చేయించి కంప్యూటర్లు అందుబాటులోకి తీసుకరావాలన్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. సర్వీస్ రూల్స్ రూపొందడం పూర్తికాక మండల విద్యాధికారుల నియామకాలు నిలిచిపోయాయన్నారు. పాలకవీడులో త్వరలో ఎంఈఓను నియమించనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఎంఈఓ వెంకన్న, ప్రధానోపాధ్యాయుడు గోపి తదితరులు ఉన్నారు.



ప్రత్యేక అవసరాల పిల్లల సామర్థ్యాలకు
అనుగుణంగా బోధించాలి

బొడ్రాయిబజార్ : ప్రత్యేక అవసరాల పిల్లలకు వారి సామర్థ్యాలకు అనుగుణంగా బోధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి.వెంకటనర్సమ్మ అన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆమె సూర్యాపేటలో గురువారం ప్రారంభించారు. జిల్లా విద్యాశాఖ, సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాల్లోని 60మంది ఈ శిబిరంలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా డీఈఓ వెంకటనర్సమ్మ మాట్లాడుతూ ప్రత్యేక నైపుణ్యం గల వారితో శిక్షణ ఇప్పిస్తున్నామని అన్నారు. సీడబ్ల్యూఎస్ఎన్ పిల్లలకు బోధించడానికి ఇంకా ఎలాంటి వసతి, సౌకర్యాలు కావాల్సి ఉన్నదో అందుకు అనుగుణంగా టీఎల్ఎం, ఇతర సామగ్రి అందిస్తామన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు సీడబ్ల్యూఎస్ఎన్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి బోధించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కోర్సు డైరెక్టర్‌గా జిల్లా సెక్టోరియల్ అధికారి గోనె రవి వ్యవహరించగా రిసోర్సు పర్సన్లుగా నాగయ్య, వెంకటరెడ్డి, మమత, అప్పారావులు వ్యవహరించారు.

సాగర్ ఎడమకాల్వకు
7వరకు నీటి విడుదల పొడిగింపు

- కొన్ని మేజర్ల చివరి భూములకు నీరందకపోవడమే కారణం

మిర్యాలగూడ రూరల్ : నాగార్జునసాగర్ ఎడమ కాల్వ నీటి విడుదలను ఈ నెల 7వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రాజెక్టు సీఈ సునీల్ ఆదేశాలు జారీ చేశారని ఎన్ఎస్పీ ఎస్ఈ నర్సింహ, ఈఈ నాగేశ్వరరావు గురువారం గురువారం నాడొక ప్రకటనలో తెలిపారు. గత నాలుగు రోజులుగా ఆయకట్టు చివరి భూములకు నీరు చేరడం లేదని రైతులు తమ దృష్టికి తేవడంతో ఈ విషయాన్ని సీఈకి చెప్పామని పేర్కొన్నారు. ఈ మేరకు సాగునీటి విడుదల పొడగించేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మేజర్ల ముందు రైతులు నీటిని వృథా చేయడం, ఇతర చర్యలు చేపట్టవద్దని కోరారు. ఆయకట్టులోని మేజర్ల చివరి భూములకు నీరు చేరుతుందో లేదో క్షేత్రస్థాయిలో ఎన్ఎస్పీ సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశీలించాలని పేర్కొన్నారు.

మున్నూరుకాపులు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలి : కిశోర్



సమావేశంలో మాట్లాడుతున్న మున్నూరుకాపు జిల్లా అధ్యక్షుడు కిశోర్

మద్దిరాల : మున్నూరుకాపులు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట కిశోర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో జరిగిన మున్నూరుకాపుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఫిబ్రవరి 11న సూర్యాపేటలో జరిగే మున్నూరుకాపులమహాగర్జనను విజయవంతం చేయాలన్నారు. మున్నూరుకాపు కార్పొరేషన్ ముఖ్యలక్ష్యంగా జరిగే మహాగర్జనకు ముఖ్య అతిథులుగా మున్నూరుకాపు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రానున్నట్లు తెలిపారు. సమావేశంలో మూరగుండ్ల సోమయ్య, ఉప్పలయ్య, ముత్యాల వెంకన్న, మూరగుండ్ల శ్రీను, పప్పుల వెంకటేశ్వర్లు, పొన్నం సుధాకర్, రమేష్, టి.రమేష్, రాజయ్య, వెంకన్న, నరహరి, మల్లయ్య తదితరులున్నారు.

'అక్రమాలకు పాల్పడుతున్న ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి'

● ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల ఎదుట బీజేపీ, తెలంగాణ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా



గురుకుల పాఠశాల రీజినల్ కో-ఆర్డినేటర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ, తెలంగాణ విద్యార్థి సంఘాల నాయకులు

అర్వపల్లి : అర్వపల్లి మండలకేంద్రంలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో అక్రమాలకు పాల్పడుతున్న ప్రిన్సిపాల్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేడి భిక్షం డిమాండ్ చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మండలకేంద్రంలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల ఎదుట బీజేపీ, తెలంగాణ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం ఎస్సీ గురుకుల పాఠశాల ఉమ్మడి నల్లగొండ రీజినల్ కో-ఆర్డినేటర్ సక్రునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ప్రిన్సిపాల్ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అక్రమాలకు పాల్పుడుతుందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులతో వంట పనులు చేయించిన ప్రిన్సిపాల్‌పై చర్యతీసుకోవడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో బీజే పీ నాయకులు పాక వీరేష్, కూర శంకర్, కీర్తి వెంకటేశ్వర్లు, విద్యార్థి సంఘాల నాయకులు లొడంగి లింగరాజు, వేముల మధు, సురేష్‌రెడ్డి, రాహూల్, యోగి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ



గ్రామజ్యోతి కమిటీ సభ్యులకు శిక్షణ ఇస్తున్న ప్రమీల

మద్దిరాల : మండలపరిధిలోని మామిళ్లమడవ గ్రామంలో సర్పంచ్ మల్లు ఉమామహేశ్వర్ అధ్యక్షతన గ్రామజ్యోతి కమిటీలకు గ్రామజ్యోతి పథకంపై హైదరాబాద్‌లో శిక్షన పొందిన పీఓపీలు మర్రి మంజుల, మాదిరెడ్డి ప్రమీల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామజ్యోతి కమిటీ సభ్యులు గ్రామంలోని ప్రజలను చైతన్యపర్చి పరిశుభ్రత, పచ్చదనం పాటించేలా చేయాలని సూచించారు. మరుగుదొడ్లు నిర్మించుకునేలా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఎం.శ్రీనివాస్, బి.శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామజ్యోతి కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'పార్టీ బలోపేతానికి బూత్ కమిటీలు దోహదం'



సమావేశంలో మాట్లాడుతున్న భిక్షమయ్యగౌడ్

తుంగతుర్తి : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బూత్ కమిటీలు దోహదపడుతాయని ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్యాగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో దామోదర్‌రెడ్డి నివాసంలో బూత్ కమిటీల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి మండలంలో సుమారు 30మంది గాంధీభవన్‌లో శిక్షన పొంది వచ్చారన్నారు.కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు వేణుగోపాల్‌రావు, పీసీసీ నాయకులు ప్రసాదరావు, తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి చకిలం రాజేశ్వర్‌రావు, నియోజకవర్గ కన్వీనర్, రాష్ట్ర నాయకులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ చెవిటి వెంకన్న, వడ్డేపల్లి రవి, మండలాధ్యక్షుడు మడ్డి కృష్ణమూర్తి, కటకం వెంకటేశ్వర్లు, కొండ రాజు, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● రైతు సమన్వయ సమితి మండల కో-ఆర్డినేటర్ నర్సయ్య

అర్వపల్లి : రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రైతు సమన్వయ సమితి మండల కో-ఆర్డినేటర్ పి.ఎర్ర నర్సయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి 24గంటల విద్యుత్ ఇస్తున ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా రైతు తరుపన సీఎం కేసీఆర్, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 24 గంటల కరెంటు ఇస్తున్నందుకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రైతులు స్వచ్ఛందంగా తమ బోరుబావులకు పెట్టిన ఆటోమేటిక్ మోటార్ స్టాటర్లను తొలగించుకోవాలని సూచించారు. నీటితో పాటు కరెంటును కూడా పొదుపుగా వాడుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రైతు సమన్వయ సమితుల సభ్యులు కడారి యాగానందం, మామిడి సత్యనారాయణ, పున్న హరిప్రసాద్, కర్నాటి మురళి, నోముల లింగయ్య, కె.లక్ష్మీనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలానికి ఎమ్మెల్యే కిశోర్ రాక

అర్వపల్లి : మండలానికి శుక్రవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ రానున్నట్లు టీఆర్ఎస్ నాయకుడు దావుల వీరప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలపరిధిలోని రామన్నగూడెం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



తిరుమలగిరి : టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ శాంతయ్య

షాదీఖాన కమిటీ చైర్మన్‌గా మున్నా

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : హుజూర్‌నగర్ షాదీఖాన కమి టీ చైర్మన్‌గా ఎస్‌డీ షంషుద్దీన్(మున్నా)ను నియమిస్తూ గురువారం విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. కమిటీ సభ్యులుగా ముంతాజ్, జిలానీ, సిరాజుద్దీన్, మునీరుద్దీన్‌ను ప్రకటించారు. కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, గ్రంథాలయ మాజీ చైర్మన్ అల్లం ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు పిల్లి శ్రీనివాస్, తేజావత్ రవినాయక్, జడ శ్రీనివాస్, నాయకులు వల్లపుదాసు కృష్ణ, పాల్గొన్నారు.



నూతనకల్ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూటీఎస్ నాయకులు



అర్వపల్లి : క్యాలెండర్. డైరీలను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మనీష, టీపీటీఎఫ్ నాయకులు

శరవేగంగా భూ రికార్డుల కంప్యూటరీకరణ


- 10 రోజుల్లో పూర్తి కానున్న పనులు
- త్వరలో అందనున్న డిజిటల్ పాసు పుస్తకాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

సూర్యాపేటరూరల్ : ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం ముమ్మరంగా సాగుతుంది. గతంలో ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యానికి గురి చేయడంతో రైతులు అప్పుల పాలు కావడంతో ఆత్మహత్యలు చేసుకునేవారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో రైతుల సంక్షేమానికి పలు అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టారు. వ్యవసాయానికి 24గంటలు నిరంతరం విద్యుత్ అందించడం, వచ్చే ఏడాది నుంచి ఎకరానికి 4వేల రూపాయల పెట్టుబడి అందించనున్నారు. కాగా ఎన్నో ఏళ్లుగా రైతులు భూ సమస్యలు పరిష్కరించుకోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్న విషయం గమనించిన సీఎం కేసీఆర్ భూరికార్డుల ప్రక్షాళనను కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రక్షాళన కార్యక్రమాల్లో భాగంగా అధికారులు గత నెల చివరి వరకు గ్రామ పంచాయతీ సమావేశాలు ఏర్పాటు రైతుల సమస్యలను తెలుసుకున్నారు. 1 బీ పత్రాలను అందజేశారు. అనంతరం రైతుల సమస్యలు పరిష్కరించడానికి అధికారులు గ్రామాలకు నేరుగా రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నారు. ఇప్పటికే మండలంలోని ప్రతి గ్రామంలో రైతుల భూరికార్డులను 100 శాతం రికార్డులను పరిశీలించారు. కొద్ది రోజులుగా అధికారులు కార్యాలయాల్లో కంప్యూటరీకరణ చేస్తున్నారు. రికార్డుల్లో తప్పులు దొర్లకుండా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటి వరకు దాదాపు 50 శాతం కంప్యూటరీకరణ పూర్తయింది. మరో 10 రోజుల్లో మిగిలిన పనులు పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు. రెండు నెలలకు పైగా జరిగిన రికార్డుల ప్రక్షాళన


సూర్యాపేట : రాయిన్‌గూడెంలో రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు(ఫైల్)

సూర్యాపేట మండలంలో 5,280 భూ సమస్యలపై దరఖాస్తులు రాగా 4,700 సమస్యలు పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు. దాదాపుగా 562 దరఖాస్తులు పెండింగ్ ఉన్నట్లు పేర్కొన్నారు.కంప్యూటరీకరణ పనులు పూర్తి కాగానే రైతులకు నేరుగా డిజిటల్ పాసు పుస్తకాలు అందజేయనున్నారు. రెవిన్యూ అధికారులు నేరుగా రైతుల వద్దకే వెళ్లి భూ సమస్యలు పరిష్కరించడంతో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ప్రక్షాళన చేపట్టడం సంతోషంగా ఉంది



ఎన్నో ఏళ్లుగా సమస్యల్లో ఉన్న భూములు పరిష్కరించుకోవాలంటే రైతులు అనేక ఇబ్బందులు పడేవాళ్లు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన భూ రెవిన్యూ రికార్డుల ప్రక్షాళనతో నేడు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరించుకుంటున్నారు. ఈ కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉంది.

–కుంట్ల సుదర్శన్‌రెడ్డి, ఎండ్లపల్లి

పదిరోజుల్లో కంప్యూటరీకరణ పూర్తి చేస్తాం



ఇప్పటికే గ్రామాల్లోని భూ సమస్యలను పరిష్కరించాం. రికార్డుల కంప్యూటరీకరణ పనులు జనవరి 10 వరకు పూర్తి చేస్తాం. 10 నుంచి రికార్డులు, పహణీలు పూర్తి చేసి మరో పది రోజులు రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తాం.

– మహిమూద్ అలీ, తహసీల్దార్, సూర్యాపేట

యువత క్రీడల్లో ప్రతిభ కనబర్చాలి


ప్రథమ బహుమతి క్రీడాకారుడికి షీల్డ్ బహూకరిస్తున్న రౌతు నర్సింహారావు

చివ్వెంల : యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని ప్రతిభ కనబర్చాలని మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు అన్నారు. మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్‌లో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. యువత గ్రామీణ క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం ప్రథమ బహుమతి గెలుచుకున్న సూర్యాపేట పట్టణ క్రీడాకారులకు రూ.7116 నగదుతో పాటు షీల్డ్ అందజేశారు. 2వ బహుమతి వట్టిఖమ్మంపహాడ్ గ్రామ క్రీడాకారులకు చీమ వెంకన్న రూ.5,116 షీల్డు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల మండల ఫోరం అధ్యక్షుడు పబ్బు సైదులుగౌడ్, రావిచెట్టు సత్యం, ఉపేందర్, బ్రహ్మచారి, లింగస్వామి, నరేష్, ఇమామ్, మల్సూర్, రవి, మహేష్ పాల్గొన్నారు.

పిల్లలమర్రి వాసికి సావిత్రీబాయి పూలే అవార్డు


హన్మకొండలో విల్సన్‌ను సన్మానిస్తున్న నాయకులు

సూర్యాపేటరూరల్ : మండల పరిధిలోని పిల్లలమర్రి గ్రామానికి చెందిన చింత జాన్ విల్సన్ రాష్ట్ర స్థాయి సావిత్రిబాయి పూలే అవార్డు ఎంపికయ్యారు. ఈ మేరకు వరంగల్ జిల్లా హన్మకొండ అంబేద్కర్ ఆడిటోరియంలో బుధవారం అవార్డుతో ఘనంగా సన్మానించినట్లు గురువారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్ రావు, హన్మకొండ ఎమ్మెల్యే వినయ్‌కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు వివరించారు.

'ప్రతిపక్షాల పాత్ర పోషించడంలో కాంగ్రెస్ విఫలం'

సూర్యాపేటౌన్ : ప్రజా సమస్యలపై సరైన విధంగా స్పందించి వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన నిర్ణయంలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని టీడీపీ రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రాజా విమర్శించారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబునాయుడు నాయకత్వంలో టీడీపీ పోషించిన ప్రతిపక్ష పాత్రను ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తమది గొప్ప చరిత్ర ఉన్న పార్టీ అని కాంగ్రెస్ వారు చెప్పుకుంటూ తిరగడమే సరిపోతుందన్నారు. జిల్లాలో పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. ఈ నెల 7న జీవీవీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే జిల్లా ఆత్మీయ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు దారోజు జానకిరాములు, రాధాకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, మునీర్‌ఖాన్, ఉపేందర్, కుంచం అంజయ్య, ధారావత్ వెంకన్న, ఎల్గూరి సైదులు, శంకర్‌చౌదరి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి రాజా

అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న

- అయ్యప్పస్వామికి ఘనంగా పూజలు
- అన్నదాన దాతలకు సన్మానం


అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాలధారణ స్వాములు


భజన చేస్తున్న స్వాములు

బొడ్రాయిబజార్ : అన్ని దానాల్లో కన్నా అన్నదానం గొప్పదని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు పయిడిమర్రి కేశవులు, నరేంద్రుణి విద్యాసాగర్‌రావు అన్నారు. స్థానిక శబరినగర్‌లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం 54 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ముగింపు సందర్భంగా నిర్వహించిన పూజ కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్తీక మాసంలో ప్రారంభమైన నవంబర్ 14న ప్రారంభమైన శ్రీ అయ్యప్పస్వాములకు అన్నదానం నేటితో 54 రోజులైనట్లు తెలిపారు. తదుపరి కార్తీకమాసం నుంచి 108 రోజుల పాటు అన్నదాన నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షుడు సతీష్‌శర్మ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి ప్రత్యేక అభిషేకాలు, పడిపూజ నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం అన్నదాన దాతలకు సన్మానం చేశారు. కార్యక్రమంలో అన్నదాన చైర్మన్ కామ్లేకర్ శంకర్‌లాల్, మండల పూజ కన్వీనర్ గొట్టిముక్కల శ్రీనివాస్‌రెడ్డి, కమిటీ సభ్యులు ఓరుగంటి సూర్యనారాయణ, కొండ్రె రంగయ్య, మిర్యాల సంపత్, ఎల్గూరి రాంబాబు, సోమేష్, సంకురుశెట్టి పరమేష్, బ్రాహ్మండ్లపల్లి దేవిదత్తు, మనసాని రామమూర్తి, బూర్లె మధుసూదన్, రాచర్ల వెంకటేశ్వర్‌రావు, తోట శ్యాంప్రసాద్, బొల్లం సురేష్, డోగుపర్తి ప్రవీణ్, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనంతారంలో ఎస్సీ, ఎస్టీ కేసుపై డీఎస్పీ విచారణ

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనంతారం గ్రామంలో భూ తగాదాలో కులం పేరుతో దూషించిగా ఇరువురిపై గురువారం కేసు నమోదైంది.. ఈ మేరకు డీఎస్పీ నాగేశ్వర్‌రావు విచారణ చేపట్టారు. ఎస్ఐ కేటీ మల్లేష్ తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని సేద్యం చేయడానికి కౌలువ తవ్వుతున్న సమయంలో మామిడి వెంకటయ్యను ఇదే గ్రామానికి చెందిన షేక్. లతీఫ్, భార్య జానీబేగం కలిసి కాల్వ తవ్వకుండా అడ్డుపడి కులం పేరుతో దూషించారని గత నెల 29న ఫిర్యాదు చేశారు. దీంతో భార్యాభర్తలు లతీఫ్, జానీబేగంపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈమేరకు డీఎస్పీ నాగేశ్వర్‌రావు విచారణ చేపట్టి ఇరు వర్గాలతో పరిస్థితిని సమీక్షించినట్లు ఎస్ఐ మల్లేష్ తెలిపారు.


విచారిస్తున్న డీఎస్పీ నాగేశ్వర్‌రావు

మినీ వ్యవసాయ మార్కెట్‌యార్డు నిర్మాణానికి స్థల పరిశీలన

ఆత్మకూర్.ఎస్ : మండల పరిధిలోని నంద్యాలవారిగూడెంలో మినీ వ్యవసాయ మార్కెట్ యార్డు నిర్మాణానికి స్థలాన్ని వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కాకి కృపాకర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి మినీ మార్కెట్ అవసరముందని మంత్రి జగదీష్‌రెడ్డికి తీసుకెళ్లగా మంత్రి స్పందించి స్థలాన్ని గుర్తించాలని సూచించారు. మంత్రి సూచనల మేరకు నంద్యాలగూడెంలో ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు. ఆయన వెంట టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుగంటి రమేష్, కోడి రవి, పురుషోత్తం, సోమయ్య, వెంకటరెడ్డి, భిక్షం, దయాకర్ రెడ్డి, సుధాకర్, ప్రసాద్ న్నారు.


స్థలాన్ని పరిశీలిస్తున్న కృపాకర్‌రెడ్డి

అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ

- ఘనంగా బ్రెయిలీ జయంతి వేడుకలు
- నివాళులర్పించిన పలు సంఘాల నాయకులు

బొడ్రాయిబజార్ : అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్య క్షుడు గిద్దె రాజేష్ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అంధుల ప్రదాత అని, ప్రత్యేకంగా లిపిని కనుగోవడం ద్వారానే ఈ రోజు సమాజంలో అంధులకు సరైన గౌర వం దక్కిందన్నారు. ఆ లిపి ద్వారానే ఈ రోజు సమా జంలో విద్య ద్వారా సరైన న్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు చింత సతీష్, ఏసుమల్ల రాములు, కోడి సైదులు, కంకణాల శ్రీనివాస్, నల్లగొండ నాగయ్యలు పాల్గొన్నారు.


సూర్యాపేట టౌన్ :టీవీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో బ్రెయిలీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

టీవీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో..

లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంధుల కోసం లూయిస్ బ్రెయిలి లిపిని రూపొందించి అంధుల పాలిట అక్షర ప్రదాతగా నిలిచడన్నారు. అంధుల అభ్యున్నతికి స మాజంలో ప్రతి ఒక్కరూ చేయూత నందించాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్య క్షుడు షేక్ నయీ మ్, కొంగలమధు, యాదగిరి, పోతరాజు నాగరా జు, సాగర్‌నాయక్, శంకర్, కె.శేఖర్, నాగరాజు, జి. రాము పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్‌లో..

ఆత్మకూర్.ఎస్ : మండల కేంద్రంలో బ్రెయిలీ చిత్రపటానికి వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం ఖాసిం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధు లకు విద్యాభ్యాసం కోసం ప్రవేశపెట్టి సైనికభాష లిపిని మార్చి తన లాంటి వారికి విద్యను అందించారన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ మండలాధ్యక్షుడు నల్లగొండ నాగయ్య, రాజేష్, ఎం.డి.జహీర్‌బాబు, కొరివి సైదులు, కొప్పుల కళింగరెడ్డి, బాలు, కృష్ణ, సైదులు, సతీష్ తదితరులు ఉన్నారు.

6 నుంచి త్యాగరాజ ఆరాధనోత్సవాలు

- మాజీ మున్సిపల్ చైర్మన్ మీలా సత్యనారాయణ


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మీలా సత్యనారాయణ

సూర్యాపేట టౌన్ : సుధా బ్యాంకు ఆధ్వ ర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే త్యాగరాజ ఆరా ధనోత్సవాలను ఈ నెల 6, 7, 8 తేదీల్లో సాయంత్రం గాంధీపార్కులో నిర్వహిస్తున్నామని సుధాబ్యాంకు చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మీలా సత్యనారాయణ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వ హించిన విలేకరుల సమావేశంలో కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి ఏటా రాష్ట్ర వ్యాప్తంగా సంగీత సాహిత్య రంగాల్లో ప్రావీణ్యం పొందిన ఎంతో మందిని సూర్యాపేటకు తీసుకొని త్యాగరాజ ఉత్సవాలను నిర్వహించామ న్నారు.ఈ కార్యక్రమాలను ప్రజలు అధిక సంఖ్యలో హాజ రై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభి వృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, పట్టణ ప్రముఖులు హాజరవుతా రని తెలిపారు. ఈ సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్, పోరెడ్డి మధు సూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంగ్తానాయక్



సూర్యాపేటటౌన్: లంబాడ హక్కుల పోరాటస మితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చివ్వెంల మండలం రాంకోటితండాకు చెందిన ధరావత్ మంగ్తానాయక్‌ను ఎన్నుకున్నారు. ఇటీవలె హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ఎల్‌హెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు తేజావత్ బెల్లయ్యనాయక్ రాష్ట్ర అధ్యక్షుడు భూక్యా కోట్యానాయక్‌లు ఈ బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు.

'ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కలిసి కట్టుగా కృషి చేయాలి'

బొడ్రాయిబజార్ : వైద్య ఉద్యోగుల సమస్యల సాధనకు కలిసి కట్టుగా కృషి చేయాలని పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొందుగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు.స్థానిక ఐఎన్‌టీయూసీ వైద్య ఉద్యోగుల సంఘం భవనంలో గురువారం ఏర్పాటు చేసిన సంఘం 3194 జి ల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట జిల్లా వైద్య ఉ ద్యోగుల సమస్యల పరిష్కారానికి గ్రీవియన్స్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కో రారు. ఈ మేరకు డీఎంహెచ్ఓ డాక్టర్ తండు మురళీ మోహన్ స్పందిస్తూ సమావేశ తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో సముద్రాల సూరి, కొండపల్లి శ్రావణ్, మొగదాల శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.మనో జ్‌రెడ్డి, ఇందిరాల రామకృష్ణ, శోభారాణి, లచ్చిరాంనాయక్, కృష్ణమూర్తి, విజ యలక్ష్మి, భవాని, తారమ్మ, సబిత, యుగంధర్, నర్సయ్య పాల్గొన్నారు.


డీఎంహెచ్ఓకు వినతిపత్రం అందజేస్తున్న వైద్య ఉద్యోగులు

'ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి'

బొడ్రాయిబజార్ : ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయినపల్లి రాము ప్రభుత్వాన్ని కోరారు. గురు వారం స్థానిక చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన పీడీఎస్‌యూ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బకాయి ఫీజులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయాలని ప్రభుత్వం స్పందించని పక్షంలో పీడీ ఎస్‌యు ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు పి.కిరణ్, వి.లింగన్న, చందర్‌రావు, కె.శ్రీను, పవన్‌లు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్


రికార్డులను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ ఉదయ్‌కుమార్

సూర్యాపేటరూరల్ : స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని శిక్షణలో భాగంగా ట్రైనీ కలెక్టర్ పి. ఉద య్‌కుమార్ గురువారం సందర్శించారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ఏవి ధంగా అమలు చేస్తున్నారో, అదేవిధంగా స్వచ్ఛభారత్ మిషన్ కింద మరుగుదొడ్ల నిర్మాణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగిరెడ్డి, సూప రింటెండెంట్ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవతోనే ఆనందం : మున్సిపల్ చైర్‌పర్సన్


కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ ప్రవళికాప్రకాష్

సూర్యాపేటటౌన్ : మన వతా దృక్పథంలో స్వచ్ఛం దంగా చేసిన సేవలో ఎనలేని ఆనందం ఉంటుందని మున్సి పల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళి కాప్రకాష్ అన్నారు. జీషాపింగ్ ప్రొప్రైటర్, టీఆర్ఎస్ నాయ కులు గండూరి కృపాకర్ జన్మ దినం సందర్భంగా గురువారం స్థానిక మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అనం తరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా నిరుపేదలకు ఉచిత వైద్యశిబిరాలు, బట్టల పంపిణీ, అన్నదాన, దుప్పట్ల పంపిణీ, బెంచీల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొ ందుకుతు న్నారన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి ప్రకాష్, చల్లా లక్ష్మి కాంత్, చక్రహరి నాగరాజు, సందీప్ పాల్గొన్నారు.

ఆలేటి ఆటం వరల్డ్‌లో దుప్పట్లు పంపిణీ

చివ్వెంల : ప్రముఖ వస్త్ర వ్యాపారి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ జన్మదినం సందర్భంగా దురాజ్‌పల్లిలోని ఆలేటి ఆటం వరల్డ్‌లోని 80మంది మానసిక విక లాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథలు, అభాగ్యులకు సేవలంది స్తున్న ఆలేటి ఆటం వరల్డ్ నిర్వాహకులు వనజ శ్రీనివాసు లును ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో చల్లా లక్ష్మికాంత్, రాచకొండ శ్రీనివాస్, వెంకటేష్,మాదవ రెడ్డి, పరుశరామ్, జాన్‌పాల్, నర్సింహ, శేఖర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

బధిరుల పాఠశాలలో దుస్తులు పంపిణీ


సూర్యాపేట రూరల్ : బధిర పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న కృపాకర్

సూర్యాపేటరూరల్ : మండల పరిధిలోని కాసరబాద రోడ్డులోని అపూర్వ బధిరుల పాఠశాలలోని విద్యార్థులకు గండూరి కృపాకర్ తనం పుట్టిన రోజు సందర్భంగా 50వేల రుపాయల విలువ గల దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సుదర్శన్, వెంకటేష్, సుధాకర్, క్రిష్ణ, శాంతికుమార్, నరేష్, శ్రీను, ఇస్మాయిల్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌వీఎస్పీ నూతన కార్యవర్గం ఎన్నిక

బొడ్రాయిబజార్ : రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ సూర్యాపేట డివిజన్ కమిటీని గురు వారం స్థానిక ఆర్‌కేఎల్‌కే కళాశాలలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బంటు సందీప్ మా ట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేసేందుకు డివిజన్ కమి టీని ఎన్నుకున్నట్లు తెలిపారు. డివిజన్ అధ్యక్షుడిగా సుంకరబోయిన శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి అక్కినెపల్లి గోపికృష్ణ, దుగ్యాల వాసులకు నియామకపత్రాలు అంద జేశారు. కార్యక్ర మంలో నాయకులు ఎస్.కె.నజీర్, నాగరాజు, మచ్చ సాగర్, విజయ్‌కుమార్, నవీన్, రాము, ప్రేమ్‌కుమార్, వెంకత్, సంతోషి, ఉమేష్, రాజేష్, వేణు, సాయి తదితరులు పాల్గొ న్నారు.

టీపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

బొడ్రాయిబజార్ : టీపీటీఎఫ్ 2018 డైరీని జిల్లా విద్యాశాఖ అధికారి బి.వెంకటనర్సమ్మ గురువారం స్థానిక డీఈఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ డుగు, బలహీన వర్గాల పిల్లలు చదువుతున్న ప్ర భుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పుప్పాల రవికుమార్, చెవుల భిక్షం, రాష్ట్ర కౌన్సిలర్లు జె.చంద్రమౌళి, ఎం.వెంకటరెడ్డి, జాన్‌సుందర్, శ్రీనివాస్, హనుమంతరావు, ఎ.జ్ఞానసుందర్, బి.శ్రీని వాస్. ఎ.హనుమంతరావు పాల్గొన్నారు.

పీఆర్టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

సూర్యాపేటరూరల్ : పీఆర్టీయూ- టీఎస్ 2018 క్యాలెండర్, డైరీలను సూర్యాపేట ఎంపీపీ వట్టె జానయ్యయాదవ్, ఎంపీడీఓ నాగిరెడ్డిలు గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో సంఘంనా యకులు బోళ్ల రాంబాబు, జితేందర్‌రెడ్డి, కృపా కర్‌రెడ్డి, రామలింగారెడ్డి, చంద్రశేఖర్, జానకి రాములు, సృజన్‌కుమార్, శంకర్, వెంకటర మణ, లింగమూర్తి, కాశ్‌రామ్, రామస్వామి, శ్రీనివాస్‌రావు, సత్యనారాయణ, సతీష్ తదిత రులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు : ఎమ్మెల్యే

తుంగతుర్తి : సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు టీఆర్ఎస్‌లో చేరుతున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం రాత్రి తుంగతుర్తిలోని ఎమ్మెల్యే నివాసంలో మండల కేంద్రానికి చెందిన పద్మశాలీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడున్నరేళ్ల కాలంలో 365పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్ దక్కిందన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలు దేశంలోనే నిలిచిపోయి కీర్తిని పెంచాయన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుడిపాటి సైదులు, టీఆర్ఎస్ జిల్లా నాయకులు దాయం విక్రంరెడ్డి, తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్, పులుసు వెంకటనారాయణ గౌడ్, టీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు గునగంటి సంతోష్, పెండెం గణేష్, ఉపసర్పంచ్ బీరపూల నారాయణ, రమేష్, వీరయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి : టీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



నాగారం : భిక్షంకు సీఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

సీఎం సహాయ నిధి పేదలకు వరం

నాగారం : సీఎం సహా య నిధిపేదలకు వరంలాంటిదని తుంగతుర్తి ఎ మ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నా రు. గురువారం మండల పరిధిలోని శాంతి నగర్ గ్రామంలో పస్తాల గ్రా మానికి చెందిన మొలుగూరి భిక్షం ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో ఆయన సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.12వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభు త్వం కృషి చేస్తుందన్నరు. కార్యక్రమంలో జడ్పీటీసీ పేరాల పూలమ్మ, మండలాధ్యక్షుడు గుండగాని అంబయ్య, రైతు సమన్వయ కమిటీ మం డల కో-ఆర్డినేటర్ పానుగంటి నర్సింహారెడ్డి, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, కల్లెట్లపల్లి శోభన్‌బాబు, కేశగాని అంజయ్య, వడ్లకొండ వెంకన్న, సుధాకర్, మొగలగాని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

భూ రికార్డుల పనితీరు పరిశీలన

తిరుమలగిరి, నమస్తేతెలంగాణ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ రికార్డుల పరిశీలన తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగిన తీరును గురువారం ఆర్డీఓ మోహన్‌రావు అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మండలంలోని భూ రికార్డుల పనితీరు అలాగే రైతుల వివరాలను రెవెన్యూ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్లేశం, నాయబ్ తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఆర్ఐ ప్రసన్నకుమారి, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

జాగృతి బలోపేతానికి కృషి చేయాలి

- **జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజీవ్‌సాగర్**

తిరుమలగిరి, నమస్తేతెలంగాణ : గ్రామ స్థాయి నుంచి జాగృతి బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేడే రాజీవ్ సాగర్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్‌హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులు ఆయన సమక్షంలో తెలంగాణ జాగృతిలో భారీగా చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాగృతి నిర్వహిస్తున్న ప్రజాసేవా కార్యక్రమాలకు ఆకర్షితులై యువకులు జాగృతిలో చేరుతున్నారని అన్నారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో సతీష్‌రెడ్డి, గఫార్, టోని, ఉపేందర్‌రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జాగృతిలో చేరిన వారితో మేడే రాజీవ్‌సాగర్



విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేస్తున్న రాజీవ్‌సాగర్

సంక్షిప్తంగా...

- **అర్వపల్లి :** మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించనున్నట్లు అర్వపల్లి ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హాజరవుతున్నట్లు చెప్పారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సమావేశానికి సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.
- **తిరుమలగిరి, నమస్తేతెలంగాణ :** హైదరాబాద్‌లో క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో శుక్రవారం సికింద్రాబాద్ ఫరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే నేషనల్ ప్రేర్‌డేను విజయవంతం చేయాలని మండల ఫాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బాబురావు కోరారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ప్రభుకుమార్, రవి, అబ్రహం, చంద్రశేఖర్, ప్రభుదాస్ పాల్గొన్నారు.
- **నూతనకల్ :** ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు జనవరి 3నుంచే అడ్మీషన్‌లు ప్రారంభించుకోవచ్చని విద్యాశాఖ ఉత్తర్వులను రద్దు చేయాలని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాక లింగయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు సీహెచ్.కవిత, మ న్నూరి నాగన్న, యోగానందం, క్రాంతికుమార్, సాహెబ్అలి, వెంకన్న, యాదగిరి, చంద్రశేఖర్‌రెడ్డి, భిక్షం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

హరితహారం లక్ష్యాలను నెరవేర్చాలి : రజాక్

మద్దిరాల : ప్రభుత్వం నిర్ధేశించిన హ రితహారం లక్ష్యాలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సింగిల్ విండో చైర్మన్ ఎస్.ఏ. రజాక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నాలుగో విడుత హరితహారానికి నర్సరీలో మొక్కలు పెంచడానికి సిద్ధమయ్యే మట్టి పనులను ప్రారంభించి మాట్లాడారు. హరితహారంలో భాగంగానే నర్సరీల్లో మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంపాక మంజుల సైదులు, వార్డుసభ్యులు మల్యాల నర్స య్య, పాల్వాయి లింగయ్య, సీఐ విజయ్‌కుమార్, వన సంరక్షకులు వడ్డాణం మధుసూదన్, ఫీల్డ్‌అసిస్టెంట్ దండె నర్సయ్య, వడ్డాణం సత్యనారాయణ, రవీందర్, కొలగాని వెంకన్న, ఎల్లు శివారెడ్డి, రవీందర్, రాంపాక సుధాకర్, బీ.ఎస్.ముదిరాజ్, బీ.వీ.రావు, పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మూరగుండ్ల వీరయ్య, టీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు భూతం ప్రశాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



నర్సరీలో పనులు ప్రారంభిస్తున్న సింగిల్ విండో చైర్మన్ రజాక్

గాలి కుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలి



రైతులతో మాట్లాడుతున్న వైద్యాధికారి అనిల్‌కుమార్

నూతనకల్ : రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారన టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి అనిల్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో పశువులకు గాలికుంటు టీకాలు వేసి మాట్లాడారు. ప్రభుత్వం పశువులకు ఉచితంగా అందిస్తున్న గాలికుంటు నివారన టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇరుగు చిననాగయ్య, ఉప సర్పంచ్ సునీతవెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

- **వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ విజయయాదవరెడ్డి**



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న విజయయాదవరెడ్డి

నాగారం : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని తిరుమలగిర మార్కెట్ చైర్‌పర్సన్ పాశం విజయయాదవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో పీఆర్‌టీయూటీఎస్‌డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, నాగారం సర్పంచ్ కన్నెబోయిన సావిత్రి, ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌రావు, రేణుక, రామతార, పీఆర్‌టీయూ నాయకులు మురళి, శ్రీకాంత్, అంజద్, నాగయ్య, రమేష్, మండలశాఖ అధ్యక్షుడు పాలబిందెల వెంకటేశ్వర్లు, వీరేష్, సైదులు, శ్రీధర్‌రెడ్డి, భవాని, వేమారెడ్డి, సత్యనారాయణరెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు చెల్లించాలి : ఏపీఎం



సమావేశంలో మాట్లాడుతన్న ఏపీఎం కర్ణాకర్

నూతనకల్ : మహిళ సంఘాలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని ఏపీఎం కర్ణాకర్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో మహిళ సంఘాలకు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి నెల మొదటి వారంలో ఆయా గ్రామాల మహిళ సంఘాలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం అందిస్తున్న రుణాలను మహిళ సంఘాలు సద్వినియోగం చేసుకోని సకాలంలో చెల్లించి లబ్ధిపొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగార్జున రెడ్డి, ముత్తయ్య, మల్లేష్, సరస్వతి, భాగ్యలక్ష్మి, గీత తదితరులు ఉన్నారు.

బాలికల ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ : మురళి



కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

నాగారం : బాలికల ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఉపయోగపడుతుందని జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముశం మురళి అన్నారు. మండల పరిధిలోని పసునూరు గ్రామంలో గురువారం పాఠశాలలోని 9, 10 తరగతుల విద్యార్థులకు మూడు నెలల పాటు కరాటేలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థినులు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకొని మనోధైర్యంతో ముందుకెళ్లాలన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఆత్మరక్షన విద్యను ప్రవేశపెట్టిందని దీన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్షల్‌ఆర్ట్స్ శిక్షకుడు పోతరాజు మల్లేష్, ఉపాధ్యాయులు ఎం.సౌజన్య, ఆర్.సైదులు, మల్లయ్య, ముంతాజ్‌బాను, వెంకటరెడ్డి, శ్రీదేవి, విద్యార్థినులు పాల్గొన్నారు.